TELUGU

VOLUME TWENTY FOUR

# The Voice of Truth

# సత్యవాణి

## International


దేవుడు మరచిపోవును

పేజీ - 13

మనము చూడగలిగితే

పేజీ - 20

బైబిలును నీవు నమ్మవచ్చును

పేజీ - 30

వివాదాస్పద క్రీస్తు


పేజీ - 43

రొట్టె వలన మాత్రమే కాదు

పేజీ - 59

మరణపు ముద్దు

పేజీ - 88


వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001, తూ॥గో॥జిల్లా., ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL

ఒక్క మాట :

"యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను"


## STAFF :

*Editor* : Byron Nichols
*Associate Editors* : Jerry Bates
Louis Rushmore
*Layout Editors* : Betty Burton Choate
Bonnie Rushmore
*Typesetting* : Akash Printers
*Computer Consultant* : Joshua Gootam
*Promotion* : Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon
*Associate Editors for Foreign Editions* :
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand



The Voice of Truth International is published by Churches of Chirst, under the non-profit World Evangelism Foundation, U.S.A.

వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్

*Telugu Edition*

*Managing Editor : Joshua Gootam*

*P.O. Box-80, Kakinada, A.P. - 533 001, India.*


Reader'srequests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.


## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
Woodson
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam


**THE CHURCHES OF CHRIST SALUTE YOU (Romans 16:16).**

# VOICE OF TRUTH VOLUME -24

## విషయసూచిక


**1. దేవుడు : దైవత్వము:**

దేవుడు 9

దేవుడు మరచిపోవును 13

దేవుడు పాపులను ప్రేమించును 15

**2. దైవ లక్షణములు**

ఆయన మహాత్మ్యము 18

మనము చూడగలిగితే 20

క్రీస్తుతనను గూర్చి చెప్పుకొన్నది 22

**3. దేవుని వాక్యము :**

నీ వాక్యమే సత్యము 25

వాక్యము ఏలాగు ప్రబలమయ్యింది? 28

బైబిలును నీవు నమ్మవచ్చును 30

బైబిలును ఎందుకు నమ్ముచున్నానంటే...? 32

బైబిలును నమ్ముటకు కారణములు 35

దాని వేగవంతమైన అభివృద్ధి వలన క్రైస్తవ్యము.... 39

**4. క్రైస్తవ్యము - క్రీస్తు :**

సిలువను నిరర్థకము చేయుట 41

వివాదాస్పద క్రీస్తు 43

క్రైస్తవుడనగా ఎవరు? 48

సత్యమా? వెర్రితనమా? 51

శిష్యత్వపు బాధ్యతలు 53


నిజమైన స్నేహితుడెవరు? 55

5. **రక్షణ:**
బాప్తిస్మము - సిలువపైనున్న దొంగ 57
రొట్టెవలన మాత్రమేకాదు 59
వెలుగులో నడుచుట 61

6. **క్రైస్తవ జీవితము :**
నమ్మకమైన దేవుని బిడ్డలు 63
మనము చింతించుచున్నామా? 65
నీకు నీవే నిశ్చయించుకో 66
మాదినములు లెక్కించుట మాకు నేర్పుము 68
అధికారులకు లోబడియుండుడి 71
దేవుడు చూచుచున్నారు 74
దేవుని హస్తము 75
అంతరంగికముగా నడుచుట 77

7. **సంఘము - ఆరాధన**
సంఘ సంగీతము 80
యెషయా యొక్క పిలుపు - ఆరాధన 83

8. **ప్రత్యేకాంశములు :**
మరణమనగా.. 85
మరణపుముద్దు 88
అమర్త్యత 90
పవిత్ర, అపవిత్ర జంతువులు 92
యేసు అతనిని పేతురు అని రెండు మారులే పిలిచెను. 94



# Religious Strictness

**BYRON NICHOLS**

During a recent visit with a friend of mine, he referred to a religious group in our area that is considered to be rather quaint in their beliefs and practices. He then added something like this: " They are very strict, much like the 'Church of Christ." I'm confident that he didn't say this as either a criticism or a compliment - it was merely his honest personal observation and assessment.

I have since thought about my friend's comment several times. From my perspective, I certainly would not equate our beliefs and practices with those of the religious body to which he likened us. I believe that my friend lacks a sufficient understanding of the Lord's church; otherwise, his assessment would be somewhat different from what he stated.

While my feelings were not at all favorable with respect to my friend's comment, I did feel good that he at least understands that the church of Christ does exercise some degree of religious strictness. I'm glad that he does not perceive us as teaching, endorsing, or condoning just any and every doctrine or practice that comes along. He knows that we are trying to adhere to what the Bible says, rather than pulling the community or society in general prior to determining what we will sanction or approve. He sees that we are more restrictive and less moderate in our interpretation and application of the Scriptures than his own religious group.

Neither the church nor any individual Christian has authority to make any compromises relative to any commands or guidelines outlined in God's word. To be uncompromising in this regard should be viewed as commendable; however, it is not uncommon for such a stance to result in Christians (or the church as a whole) being classified as 'hard-nosed' or 'obstinate."

Just a casual reading of the New Testament would be sufficient to reveal that the apostle paul was definitely uncompromising, both before and after becoming a Christian. However, it is also evident that he was a very passionate and compassionate person. Please note an episode recorded in Acts chapter 20 Verses 17-38 record a meeting that Paul had with the elders of the church from Ephesus. Among other things, he tells them in verse 25 that they will not see him again during his or their lifetme. He then states, " Therefore I testify to you this day that I am innocent of the blood of all men. For I have not shunned to declare to you the whole counsel of God" (verses 26, 27). Observation: Paul readily admits to having been uncompromising with respect to the faithful declaration of the whole (the entire) counsel (inspired word) of God. This staunch proclaimer of the truth used some of his closing words to these church shepherds to warm that very soon various bretheren, even some of them, would depart from the truth and bring in destructive heresies and perverse teachings (verses 28-30). Notice now the tenderness and compassion of Paul that is exposed in verse 31: " Therefore watch, and remember that <u>for three years I did not cease to warn everyone night and day with tears."</u> Surely we cannot fail to be drawn to the compassion and caring of this man of god who was also so unwilling to compromise God's word. He was unrelenting in faithfully preaching the will of God, but he also grieved deeply when others could not or refused to see the divine revelation. Those elders from Ephesus knew Paul well, and their reaction to what he said to them is recorded in verses 36-38: " And when he had said these things, he knelt down and prayed with them all. Then they all wept freely, and fell on Paul's neck and kissed him, sorrowing most of all for the words which he spoke, that they would see his face no more, And they accompanied him to the ship."

This look at Paul should serve as a pattern for the church in how to keep our " strictness" equivalent to that of God. We are not at liberty to either loosen or tighten the bonds of Scriputure (Deuteronomy 4:2; 12:32; Revelation 22:18,19). Paul decalred that we are to speak the truth in love (Ephesians 4:15), making it clear that attitude and motive are critically important in practicing religious strictness. This is further borne out by his inspired admonition in Galatians 6 :1, "Brethren, if a man is overtaken in any trespass, you who are apiritual restore such a one in a spirit of gentleness, considering yourself lest you also be tempted." Paul repeatedly teaches the necessity of our avoiding and calling attention to sinful practices, yet he never even hints that doing so with a belligerent manner is acceptable to the Lord.

May God help us to do our best to be strict to the same degree and in the same manner as commanded by the Bible and exemplified by Paul.



# *Trembling at the Word of God*

***JERRY BATES***

In our modern world we normally think of trembling only when we are terrified, and certainly it is not good to be frightened to that extent. One would never think that we should tremble at God or His Word. After all, some would say, "God loves all of us, and we are His children." Should a child tremble in the presence of his father? No!

If we think of trembling in the sense of fear, then I would agree with the above sentiment. But there is another sense of trembling that is good. Notice the words of Isaiah in chapter 66, verse 2: " But on this one will I look: on him who is poor and of a contrite spirit, and who trembles at My word." Here we find some characteristics of that man with whom God has a special relationship. God is a God of the universe, but He will condescend to the depths of man if we are of a certain character. God does not dwell in temples made with hands but in certain human hearts.

First of all, we are to be of a poor and contrite spirit, that is, a humble spirit. God does not look with favor upon a man simply because he is poor, but He looks upon those with a humble spirit, He also wants us to have a contrite spirit. This is a spirit that is deeply affected by sin. It is the opposite of pride and self-righteousness. God wants us to wholly lean upon Him, realizing that without Him we are nothing.

Secondly, notice that God through Isaiah tells us that He wants us to "tremble" at His word. Of course, God is not saying that we should literally tremble as we pick up the Bible to read it. He is referring to the sense of awe, respect and reverence we should have toward God and His word. We do not add to or take away from what God has said (Revelation 22 : 18, 19), and we should seeks to obey it with all our hearts. That type of respect is sadly lacking among most people,

even among those who say they believe the Bible is God's word. Many read and then go on to live their lives pretty much as they please. Most will try to hide their actions, and then if discovered, attempt to justify themselves in a number of ways. Excuses are offered in an effort to defend their behaviour or at least to lessen the supposed severity of their offences. it seems that to most people, not something about which we should be overly concerned.

The word of God is our Authority and our Laws to which we are amenable. God tells us that He expects us to obey it at all costs. Some would say they agree with that statement, but then they add a disclaimer saying that Christ died for us, hence we can have a right relationship without perfect obedience. They might also add that God Knows we are weak, human creatures; therefore, God will excuse our failures and shortcomings. However, just because we can have our sins forgiven through Christ should not cause us to somehow forget the terrible nature of sin, to overlook the high price of sin that Christ paid, or to think that God is no longer interested in absolute obedience. It is a sad commentary upon our society when survey upon survey shows little difference in how a Christian and a non-Christian live their lives.

The humble and contrite heart is always going to deeply feel the pain of failing to live up to the standard that God desires of His children. When the apostle Peter denied Christ, doing the very thing that Jesus had just a few hours earlier predicted he would do, Peter did not try to justify it or thing that it wasn't really his fault. Matthew 26:75 records simply that " he went out and wept bitterly, " indicating his genuine repentance. In Acts 8 we read about the conversion of a man, Simon the Sorcerer. Soon after his conversion, he sinned by trying to buy the power to pass the gift of the Holy Spirit on to other people, just like Peter had the power to do. In verse 22 Peter told him to "repent therefore of this your wickedness, and pray God if perhaps the throught of your heart may be forgiven you." I suggested that there were several excuses Simon could have offered to lessen his guilt, the chief of which might be that he had been a Christian only a very short time. However, Simon presents no defense. He simply pleads, "Pray to the Lord for me, that none of the things which you have spoken may come upon me" (Acts 8:24). I can imagine the "trembling" as he spoke those words. The church needs more people who " tremble" at God's Word, servants who conform their lives as closely as possible to what God wants them to be. In addition, the church needs more members who genuinely repent when mired in sin, offering no excuse of defense, but simply asking forgiveness from God and others. Those are the ones God will bless.



# *Christianity, Merely a Museum Piece?*

***LOUIS RUSHMORE***

Either a real account or something that could have happened, a young lady touring England and Europe was shown a magnificent, very old cathedral, The tour guide probably expecting the tourists to whom he was speaking to be awed by the grandeur of the antique architecture was taken back when the young lady asked, "yes, but when was the last time somebody was saved here?" Now there's a young lady who was thinking, and more attuned in her thinking than customarily we are under similar circumstances. A Church building where the saved do not assemble and where the unsaved are not saved is no more useful than a lighthouse that no longer shines its light upon the cragged shoreline to warn away ships from certain destruction. Such light houses and cathedrals are little more than museums, keepking alive the faint memory of yesteryear.

A few years ago when I preached a Gospel meeting in Wisconsin, Bonnie and I drove by a quaint, old, white wood - framed church building, It was in good repair, freshly painted and surrounded by immaculately groomed grounds. In its own right, this meetinghouse built in bygone days was worthy of memorializing by making a photograph of it. However, what caught my attention most was the signage it bore; rather than identifying a religious group meeting there from time to time, the sign simply read, " Museum." Yes, I know that from a biblical perspective there is a difference between a meetinghouse and a church (an assembly), and a building as such could be used for about anything; it is not holy, Yet, a beautiful old church building bearing the bare-lettered, one-word sign, "Museum," seemed to make a much larger statement about the state of Christianity in America.

If the United States of America was ever Christian nation, it is no longer a Christian nation now. In the sense

that legal encroachments throughtout our country against Christianity and Bible belivers are ever occurring of late, the powers that be in high places and low places are doing their best to stamp out Christianity from American life, in the sense that so-called Christians have so badly diluted their religious faiths that they often esteem anti-Bible doctrine (e.g., approval of homosexuality, etc.). Christianity in America is becoming a useless antique and merely a museum piece. To the extent that Christianity becomes merely a memory refreshed infrequently by visiting it in a museum will this or any country that does like-wise become weak, and despised by God. " The wicked shall be turned into hell, and all the nations that forget God" (Psalm 9:17).

Principles of Christianity made this nation great once. The Bible was the foundation of the legal system in our country. Common morality in days gone by was based squarely on the Bible. Unaware of biblical instruction and unimpressed with the very Word of God, citizens throughout our nation no longer feel ashamed irrespective of how repulsive by Bible standards their behaviour may be.


"Were they ashamed when they had committed abomination? No! They were not at all ashamed; Nor did they know how to blush. Therefore they shall fall among those who fall; At the time I punish them, They shall be cast down, says the LORD" (Jeremiah 6:15).

Empty, echoing chambers in grandiose cathedrals, shuttered meeting houses and frivolous, anti-biblical denominationalism relegate Christianity to being merely a museum piece. **Is Christianity for you just an old, useless antique, or are you simply and proudly a true Christian (Acts 11:26; 26:28; 1 Peter 4:16)?**



# దేవుడు
## (The Godhead)

- Jean Jiles Barker



దైవత్వము (దేవుడు)లో ముగ్గురు మూర్తులున్నారని దిగువ లేఖన ములు సూచించుచున్నవి.

యోహాను 1:1-2లో వాక్య మునకు దేవునికి మధ్యయున్న సంబంధమును వర్ణించుటలో రెండు వేర్వేరు వ్యక్తులున్నట్లు తెలియ జేయబడినది.


'ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్దవుండెను, వాక్యము దేవుడైయుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను" (యోహాను 1:1-2).

1. "దేవుని యొద్ద' అను మాటలు, దేవుని ప్రక్కను, ఆయన దగ్గర అను దానిని సూచించు చున్నది.

2. గనుక వాక్యము, తండ్రి యైన దేవుడు వేర్వేరు వ్యక్తులై యున్నారు.

**సృష్టిజరిగించబడినప్పుడు బహు వచనము వినియోగించబడినది.**

అనగా ఒకరికంటె ఎక్కువ మంది అందులో పాల్గొనిరి. "ఆదియందు దేవుడు భూమ్యా కాశములను సృజించెను" (ఆది.కా 1:1). దేవుడు అను పదముకు హెబ్రీభాషలో ఎలోహిమ్




అను పదము వినియోగించబడెను. ఎలోహిమ్ ఒక బహువచన నామ వాచకము. అనగా ఆ మాటలో ఒకరికంటె ఎక్కువ వ్యక్తులున్నట్లు సూచించబడుచున్నది.

**దిగువ లేఖనాలలో వాడబడిన నామవాచకము దేవునిలో ఒకరి కంటె ఎక్కువ మూర్తులున్నట్లు గ్రాహ్యమగు చున్నది.**

"దేవుడు – మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము" (ఆది కా 1:26).

"అప్పుడు దేవుడైన యెహోవా – ఇదిగో మంచి చెడ్డలను ఎరుగు నట్లు ఆదాము మనలో ఒకని వంటి వాడాయెను" అనెను (ఆది.కా 3:22).

"గనుక మనము దిగిపోయి వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండ అక్కడ వారి భాషను తారుమారు చేయుదము రండని అనుకొనెను" (ఆది. కా 11:7).

"అప్పుడు నేను ఎవని పంపె దను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని" (యెషయా 6:8).

**తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు వేర్వేరు వ్యక్తులుగా యేసు బాప్తిస్మము పొందినప్పుడు ప్రత్యక్ష పరచబడిరి :**

"యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలోనుండి ఒడ్డునకు వచ్చెను, ఇదిగో ఆకాశము తెరువ బడెను, దేవుని ఆత్మ పావురము వలెదిగి తనమీదికి వచ్చుట చూచెను, మరియు ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించు చున్నాను అను యొక శబ్ధము ఆకాశము నుండి వచ్చెను" (మత్తయి 3:16-17).

**ఇక్కడ ఒక్క సందర్భములో దైవత్వములోని వ్యక్తులు వేర్వేరుగా ప్రత్యక్షమగుట చూడగలము.**

1. యేసు బాప్తిస్మము పొందుట (కుమారుడు)

2. పరిశుద్ధాత్ముడు దిగుట

3. తండ్రి ఆకాశము నుండి పలుకుట

**గొప్ప ఆజ్ఞలో తండ్రి, కుమా రుడు, పరిశుద్ధాత్ముడు వేర్వేరు వ్యక్తులుగా కనబడుదురు:**

"కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగాచేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మియ్యుడి" (మత్తయి 28:19).

ఈ లేఖన భాగములో తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు వేర్వేరు వ్యక్తులుగా ఉదహరించబడిరి. వారు ముగ్గురు ఒకే వ్యక్తిగాక, వేర్వేరు ప్రత్యేక మూర్తులుగా యున్నారు. ఈ ముగ్గురు వ్యక్తులను సంబోధించుచు వారి యొక్కయు అను పదము వాడబడెను, అంటే ఒకరితో కలసి మరియొకరు, ఒకరితరువాత మరి యొకరు అను భావము అందులో మిళితమై యున్నది.

**యేసు మోషే ధర్మశాస్త్రమును వినియోగిస్తు ఆయనకు ఇద్దరు వేర్వేరు సాక్షులు (తానును, తండ్రియు) వున్నట్లు, తన బోధ యధార్థమనుటకు చెప్పెను :**

"ఏ అపరాధమును గూర్చియే గాని, ఏ పాపమును గూర్చియేగాని, ఏ పాపమును గూర్చియేగాని ఒక సాక్షి యొక్క సాక్ష్యము అంగీకరింప కూడదు, ఇద్దరు సాక్షుల మాటమీద నైనను ప్రతి సంగతి స్థిరపరచ బడును'' (ద్వితీ 19:15).

''మరియు ఇద్దరు మనుష్యుల సాక్ష్యము సత్యమని మీ ధర్మ శాస్త్రములో వ్రాయబడి యున్నది గదా. నన్నుగూర్చి నేను సాక్ష్యము చెప్పుకొనువాడను; నన్ను పంపిన తండ్రియు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చు చున్నారని" యేసు చెప్పెను (యోహాను 8:17-18).

యేసే తండ్రియైయున్నాడని చెబితే, ఆయన ఇక్కడ ఇచ్చిన వివరణ నిష్ప్రయోజనము.

**ఐక్యత కొరకు యేసు చేసిన ప్రార్థనలో తండ్రియు, యేసును వేర్వేరు వ్యక్తు లన్నట్లు ఆయన ప్రార్థించెను**

యోహాను 17:20-21లో 'తండ్రీ, నాయందు నీవును, నీ యందు నేనును ఉన్నలాగున ... నాయందు విశ్వాసముంచు వారందరు ఏకమై యుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాననెను.

మనందరం వేర్వేరు వ్యక్తులమని మనమెరుగుదుము. తండ్రియు, యేసును ఏకమై యున్నట్లు మనము కూడ ఏకమై యుండవలెనని ఆయన కోరుచున్నారు.

గనుక తండ్రికి, యేసుకు మధ్య యున్నట్టి ఏకత్వము వారి తలంపుల లోను, కార్యములలోను, సంకల్పము లోను మరియు అన్ని విషయముల లోను వారు ఐక్యత కలిగి యుండిరి.

**I తిమోతి 2 :5 దేవుడును, యేసును**


**వేర్వేరు వ్యక్తులని చెప్పుచున్నది.** దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసను నరుడు".

ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యవహరించువాడు మధ్య వర్తియగును, ఇక్కడ దేవుడు, నరులు వేర్వేరు వ్యక్తులు, గనుక వీరిద్దరికి మధ్యవర్తి గయున్న ప్రత్యేక వ్యక్తియేసుక్రీస్తు.

1. యేసు తండ్రికి ప్రార్థించుచున్నారంటేనే తండ్రియు, యేసును వేర్వేరు వ్యక్తులని సూచించుచున్నది.

2. యేసు వేరొక ఆదరణకర్తను పంపుమని తండ్రిని వేడుకొన్నారు. వేరొక అనగా ఇంకొక వ్యక్తి అని యర్థము.

3. గనుక యేసుచేసిన ప్రార్థనలో ముగ్గురు వేర్వేరు వ్యక్తులు మనకు కనబడుచున్నారు.



1. దేవుడు
2. మధ్యవర్తి (యేసుక్రీస్తు)
3. మానవుడు

**యేసు తండ్రికి చేసిన ప్రార్థనలో ముగ్గురు వేర్వేరు వ్యక్తులు సూచించబడ్డారు :** "నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను అనగా సత్యస్వరూపి యైన ఆత్మను మీకను గ్రహించును" (యోహాను 14:16,17),

**కుమారుడు ప్రార్థించుచున్నాడు.**

**తండ్రి వేరొక ఆదరణకర్తను అనుగ్రహించుచున్నారు.**

**వేరొక ఆదరణకర్త సత్యస్వరూపి యైన పరిశుద్ధాత్మ్మడే.**


"ప్రభువైన యేసుక్రీస్తు కృపయు, దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసము మీ కందరికిని తోడై యుండునుగాక!" (2 కొరింథీ 13:14).

**– జీన్ బార్కర్**

# దేవుడు మరచిపోవును

# (God Forgets)

- Danny Boggs



"ఆ దినములైన తరువాత నేను వారితో చేయబోవు నిబంధన యిదే - నా ధర్మ విధులను వారి హృద యము నందుంచి వారి మనస్సు మీద వాటిని వ్రాయుదును. వారి పాపములను వారి అక్రమములను ఇకను ఎన్నటికి జ్ఞాపకము చేసి కొనను అని ప్రభువు చెప్పుచున్నాడు" (హెబ్రీ 10 : 16–17).

దేవుడు సమస్తమును ఎరుగును. "మన ప్రభువు గొప్పవాడు. ఆయన అధిక శక్తిగలవాడు. ఆయన జ్ఞానమునకు మితిలేదు" (కీర్తన 147:5), "ఆహా దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు, ఆయన మార్గములెంతో అగమ్య ములు" (రోమా 11:33).

దేవుడు అంతము నుండి ఆదివరకు ఎరిగినవాడు (యెషయా 46 : 9, 10). ఆయన నక్షత్రము లన్నిటిని ఎరుగును, ప్రతి పక్షి యొక్క జాడను ఎరుగును (కీర్తన 147:4 ; మత్తయి 10:29). ఏ

మానవుడు ఆయన పర్యవేక్షణ నుండి తప్పించుకొనజాలడు (కీర్తన 33:13,14; సామె 15:3). ఆయన మన తల వెంట్రుకల సంఖ్యను ఎరుగును (మత్తయి 10:33). మనకంటే మనసంగతిని ఆయన బాగుగా ఎరుగును. "దేవుడు మన హృదయము కంటె అధికుడై సమస్తమును ఎరిగియున్నాడు'' (I యోహాను 3:20).


మనముచేయు ఏ చిన్న మంచి పనియైనను దేవుడు మరచిపోరు. "మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారముచేసి యింకను ఉపచారము చేయు చుండుట చేతను తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు దేవుడు అన్యాయస్థుడు కాడు" (హెబ్రీ 6 :10).

క్రైస్తవులను గూర్చి ఆయన చెప్పుచున్న ఈ మాటలను వినుట ఎంత ఆశ్చర్యమో! "వారి పాపమును వారి అక్రమములను ఇకను ఎన్నడు జ్ఞాపకము చేసికొనను!". ఈ సత్యము ఎంత సింపుల్ అంటే పరిశుద్ధాత్ముడు ఈ మాటలను పరిశుద్ధ గ్రంథములో రెండు మార్లు లిఖించి యిచ్చారు (హెబ్రీ 8:12). కరుణా చిత్తుడైన దేవుడు మాత్రమే మన అపరాధములను తన మనస్సు నందుంచుకొనకుండ తీసివేయగలదు.

దేవుడు సర్వజ్ఞాని గనుక మరచి పోవుట యనునది జ్ఞాన సంబంధమైనది. మనం యేమి చేసామో ఆయన ఎరుగును. గాని మనం మారుమనస్సు నొందినప్పుడా పని జరిగినట్లే ఆయన ఎంచడు, ఎంత ఆదరణయో!

ఆయన ఆదరణ నంగీకరిస్తే. ఆయన సవాలును కూడ అంగీక రించాలి. "ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి" (ఎఫెసీ 4:32).


-డేనీ బాగ్స్



# దేవుడు పాపులను ప్రేమించును

## (God Loves Sinners)

- Owen Olbricht



దేవుడు పాపులందరినీ ప్రేమించునా? ఆయన ప్రేమించని ఏ పాపినైనను దేవుడు ఎరుగ కుందునా? దేవుడు పాపిని ప్రేమించి పాపమును ద్వేషించును, లేదా పాపమును ద్వేషించును గాని పాపినికాదు అను మాటలు తరుచు మనం వింటాము. అది సత్యమని బైబిలు బోధయని అంగీకరింతుము. నరకములోనికి పంపే పాపులను కూడ దేవుడు ప్రేమించునని ఒకాయన చెప్పారు.

**ఒక హెచ్చరికమాట**

బైబిలు బోధ యేమిటో తెలిసికొనక ముందు ఒక హెచ్చరిక మాట చెప్పుకో వలసియున్నది. పాపులందరు ఒకే కోవకు చెందినవారు కారు. కొందరు పాపులు కరడుకట్టినవారై మారు మనస్సు పొందలేనంత రీతిగా దేవునిపై తిరుగుబాటు చేయుదురు (హెబ్రీ 6:2-6); మరి కొందరు తమ పాపముల

విషయమై ఒప్పింప చేయబడి వాటినుండి తొలగిపో దలచుదురు.

## బైబిలు బోధ

దిగువ కొన్ని లేఖన భాగము లున్నవి. కరడుగట్టిన పాపుల విషయమై అవి వాటికవే బోధించును :

"నేను మీ ఉన్నత స్థలమును పాడుచేసెదను; మీ విగ్రహములను పడగొట్టెదను ; మీ బొమ్మలపీనుగుల మీద మీ పీనుగులను పడవేయిం చెదను, నా మనస్సు మీ యందు అసహ్యపడును, నేను మీ పట్టణములను పాడుచేసెదను" (లేవీ 26:30-31).

"డాంబికులు నీ సన్నిధి నిలువలేరు, పాపము చేయు వారందరు అసహ్యులు" (కీర్తన 5:5).

"యెహోవా నీతిమంతులను పరిశీలించును, దుష్టులును బలాత్కా రాసక్తులును ఆయనకు అసహ్యులు" (కీర్తన 11:5).

"యెహోవాకు అసహ్యము లైనవి ఆరుగలవు, ఏడును ఆయునకు అసహ్యములు, అవిఏవనగా అహంకార దృష్టియును కల్లలాడు నాలుకయు నిరపరాధులను చంపు చేతులును దురాలోచనలు యోచించు హృదయ మును, కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును, లేనివాటిని పలుకు అబద్ధ సాక్షియు అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును" (సామె 6 : 16 -19).

సత్యము నంగీకరించని వారి యెడల దేవుని కోపము రగులు కొనును. అది ఎంత తీవ్రమైన దంటే, "దుర్నీతిని పుట్టించు సమస్తమోసముతోను నశించు చున్న వారిలో సాతాను కనుపరచు బలమును అనుసరించి యుండును. ఇందుచేత సత్యమును నమ్మక దుర్నీతి యందు అభిలాష గలవారందరును శిక్షావిధి పొందుటకై అబద్ధమును నమ్మునట్లు మోసము చేయుశక్తిని దేవుడు వారికి పంపు చున్నాడు" (2 థెస్స 2:10-12). సత్యమును నమ్మక అసత్యమునందు అభిలాషగలవారిని దేవుడు ప్రేమించుచున్న యెడల, శిక్షావిధి పొందునట్లు వారిని ఎందుకు అప్పగించును?

## ద్వేషము ప్రేమ యికలేదు

ఇశ్రాయేలీయులు ఎంత దుర్మార్గులయ్యారంటే దేవుడు వారిని ద్వేషించుటకారంభించారు (హోషేయ 5 : 11-9:15). "వారి చెడుతనమంతయు గిల్గాలులో కనబడుచున్నది; అచ్చటనే నేనువారికి విరోధినైతిని, వారి దుష్ట క్రియలను బట్టి వారినికను ప్రేమింపక నా మందిరములో నుండి వారిని వెలివేతును; వారి యధిపతులందరు తిరుగుబాటు చేయువారు అని ఆయన చెప్పెను (హోషేయ 9:15). అవును

పాపు లైన ఇశ్రాయేలీయులను దేవుడు ప్రేమించారు, వారు మారు మనస్సుపొందవలెనని ఆయన కోరారు. గాని వారు తమ పాపముల లోనే కొనసాగితే దేవుడు వారిని అసహ్యించు కొంటారు, ఎన్నటికీ వారిని ప్రేమింపరు.

మనమేమిచేసినా తిరుగుబాటు చేయు పాపులందరినీ ఆయన ప్రేమిస్తా రని ఆలోచించే బదులు, మనం ఆయనకు లోబడనియెడల ఆయన ఎన్నడు ప్రేమింపరు సరిగదా మనలను అసహ్యించు కొంటారు. మనం దుర్నీతిలో జీవిస్తుయుంటే ఆయన ఉగ్రత మనపై కుమ్మరింపబడును (ప్రకటన 14:10-11).

## ప్రేమ షరతులతో కూడినది

దేవుని ప్రేమ షరతులతో కూడినది, "దేవునిప్రేమలో నిలుచు నట్లు కాచుకొని యుండుడియని" యూదా వ్రాసాడు (యూదా : 21), అంటే మనం దేవుని ప్రేమలో నిలిచియుండేటట్టు చూచుకొనాలి. దేవుని ప్రేమషరతులతో కూడినట్టి దని యేసు చూపించారు.


"నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనిన యెడల నా ప్రేమయందు నిలిచి యుందురు" అని ఆయన చెప్పారు (యోహాను 15:10).

ఇంకో మాటలో మనం యేసు ఆజ్ఞలను గైకొంటే ఆయన ప్రేమలో నిలిచియుందుము. ఆయన ఆజ్ఞలను గైకొనకపోతే మనం ఆయన ప్రేమలో యుండము.

## మారు మనస్సుపొందు లేదా నశించు

దేవుని వాక్యాన్ని బోధించు వాడెవడైనా ప్రజలు మారుమనస్సు పొందునట్లు హెచ్చరించాలి. తద్వారా వారు ఆయన ఉగ్రతను తప్పించుకొందురు (మత్తయి 3:7-10; హెబ్రీ 10:25-28; 2 పేతురు 3:9). బోధకుడు ప్రజలను దేవుడు ప్రేమించు చున్నారని, వారు మారుమనస్సు పొందకపోతే ఆయన వారిని అసహ్యించుకొంటారని తప్పక హెచ్చరించాలి. వారు తమ తిరుగుబాటు తనమును విసర్జించి, యేసునందు విశ్వాసముంచి ఆయనకు విధేయత చూపితే దేవుడు వారిని ప్రేమిస్తారు. ఆయన ఉగ్రతనుండి వారు తప్పించు కొంటారు (యోహాను 3:36). దేవుడు మనలను ప్రేమించు రీతిగా జీవించగలము!

– ఆవెన్ ఆల్‌బ్రిక్ట్



# ఆయన మహోత్త్యము

## (His Majesty)

**- Jimmy Clark**

"చమత్కారముగా కల్పించిన కథలను అనుసరించి మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క శక్తిని ఆయన రాకడను మేము మీకు తెలుప లేదుగాని ఆయన మహోత్త్యమును మేము కన్నులారా చూచినవారమై తెలిపితిమి" యని పేతురు వ్రాసాడు (2 పేతురు 1:16 -17). మహోత్త్యము అనుమాట గొప్పతనమును, గంభీర తను సూచించు చున్నది. యిదే మాట లూకా 9:43 లోను. అపో.కా. 19:27 లోను వాడబడినది. గొప్పతనము, ఘనత యనునది దీని మూలపదము. అది లూకా 1:49 లోను, అపో.కా. 2:11లోను వాడబడినది. దేవుని గొప్ప కార్యములను గూర్చి అక్కడ చెప్పబడినది. లూకా వాడిన పదమునే పేతురు వాడినప్పుడు, యేసు కొండమీద పేతురు యాకోబు, యోహానుల యెదుట రూపాంతరము పొందిన దృశ్య మును గూర్చి ఉద్దేశించి యన్నాడు (2 పేతురు 1:17, 18). యేసు యొక్క మహోత్త్యమును గూర్చి మనం ఆలోచించవలసినది కొంత యున్నది. దిగువ తలంపులను గమనించుము.



**దేవుని యొక్క స్వభావము :** యేసు యొక్క దైవత్వాన్ని ప్రకటించు అనేక వాక్యములతో క్రొత్త నిబంధన నిండి యున్నది. "ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్ట కూడని భాగ్యమని యెంచుకొనలేదు" అని ఫిలిప్పీ 2:6లో పౌలు వ్రాసాడు. మరల "పూర్వకాల మందు నానా సమయములలోను, నానావిధములు గాను ప్రవక్తల ద్వారా మన పితరు లతో మాటలాడిన దేవుడు ఈ దినములు అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను" (హెబ్రీ 1:1,2). "ఆదియందు వాక్య ముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను". "ఆ వాక్యము శరీర ధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను"

అని యోహాను వ్రాసెను (యోహాను 1:1, 14). ఈ వాస్తవాన్ని గ్రహించుకోలేని మతములు, మానవతలంపులు రక్షణ యొక్క ప్రాముఖ్య సూత్రాన్ని ఈ జీవితంలో గ్రహించుకోలేవు, గనుక "మీరు మీ పాపములలోనే యుండి మరణింతురు; నేనాయన నని మీరు విశ్వసింపని యెడల మీరు మీ పాపములలోనే మరణింతు రని" యేసు చెప్పెను (యోహాను 8:24).

**ఆయన అధికారము యొక్క ఔన్నత్యము :** పేతురు యాకోబు యోహానులు చూచుచుండగా యేసు రూపాంతరము పొందిన దినమున ఆ కొండపై యేసుతోకూడ మరి యిద్దరు మనుష్యులుండిరి. "మరియు ఇద్దరు పురుషులు ఆయనతో మాటలాడు చుండిరి. వారు మోషే, ఏలియా అనువారు. వారు మహిమతో అగపడి ఆయన యెరూషలేములో నెరవేర్చబోవు నిర్గమమును గూర్చిమాటలాడు చుండిరి" (లూకా 9:30-31). ఈ ముగ్గురు వ్యక్తులకు మూడు పర్ణశాలలు కడుదు మని పేతురు సలహాలు యిచ్చుచున్నప్పుడు ఆకాశము నుండి యొక శబ్దము, "ఈయన నేనేర్పచుకొనిన నాకుమారుడు, ఈయన మాట వినుడని" చెప్పెను (లూకా 9:35). మోషే, ఏలియాల యొక్క అధికారమును తండ్రి ఇక్కడ కాదనలేదుగాని, వారి కంటే యేసు ఘనుడని వారికి తెలియజేసెను. అందువలనే "మరి ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణపొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరియే నామమున రక్షణ పొందలేమని " పేతురు తెలియజేసెను (అపో.కా. 4:12). అంత్య దినమునందు యేసు యొక్క అధికారమే మనుష్యులకు తీర్పు తీర్చును (యోహాను 12:48).

**మానవునిపై దాని ప్రభావము :** తానును మిగతా అపొస్తలులును చమత్కారముగా కల్పించిన కథలను అనుసరించుటలేదని పేతురు వివరించాడు (2 పేతురు 1:16). అనేక మతములు మానవ కల్పితములపై ఆధారపడి యున్నవి (రోమా 1:21-25; 2 కొరింథీ 10 :5). అయితే "ఇంతకంటే స్థిరమైన ప్రవచనవాక్యము మనకున్నది. తెల్లవారి వేకువచుక్క మీ హృదయములలో ఉదయించు వరకు ఆ వాక్యము చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైనట్లున్నది; దాని యందు మీరు లక్ష్యముంచిన మీకు మేలు" అని పేతురు విశదీకరించాడు (2 పేతురు 1:19). ఈ సాక్ష్యములు పరిశుద్ధాత్మ సహాయము వలన భద్రపరచ బడియున్నవి (2 పేతురు 1:20,21). యేసు యొక్క గొప్పమహాత్మ్యముతో మన విశ్వాస నిరీక్షణ ముడిపడి యున్నది.

**- జిమ్మీక్లార్క్**

# మనము చూడగలిగితే...

## (If we could see)

- Mike Ireland



"ఆయనను సిలువ వేసిన ప్పుడు పగలు తొమ్మిది గంట లాయెను" (మార్కు 15:25).

శుక్రవారం ఉదయం 9 గంటలకు యేసును సిలువవేసిరి. ఆ తతంగమంతా జరిగించుటకు పెద్ద సమయం పట్టదు. ఆ పని జరిగించినవారు అందులో నిపుణులు. ఆ కార్యక్రమం అంతా వారెరిగిన వారే. ఇంతకు ముందు అనేకులను వారు సిలువ వేసి యుండిరి.

వారి పనిఅంతా అయిపోయి నప్పుడు సైనికులు కుట్లులేని ఒక అంగీకొరకు చీటీలు వేసికొనుచు కాలము గడుపుచుండిరి. అంతకు మించి సిలువ వేయబడిన వ్యక్తి చనిపోయేవరకు అక్కడ కూర్చొని కనిపెట్టుటయే వారి పని.

అదే సమయంలో ఒక గొప్ప సంగతి జరుగుచున్నది. గాని గొల్గొతాలో యున్నవారికి మాత్రము ఏమీ తెలియదు.

రోమీయుల విషయంలో యిది సత్యము. ప్రపంచాన్ని మార్చే ఈ సంఘటనలో వారు పోషించుచున్న పాత్ర విషయమై వారికి యేమి ఎరుకలేదు. దేవుడే మానవుడవడం వారు ఊహించు

కోలేరం, ఆయన నిస్వార్థంగా ప్రవర్తించడం వారి కన్సులు తెలియదు. మెస్సీయను గూర్చి వారికొక అభిప్రాయ మున్నది. వారికి రక్షకుడవసరమని వారికి తెలుసు. గాని వారు చేసింది తెలియక చేసారు. గనుక యేసువారి కొరకు ప్రార్థించారు.

యూదులు గజిబిజి కాకూడదు గాని వారు కూడా రోమీయులవలె సందిగ్ధంలో పడ్డారు. లేఖనములు వారి యొద్ద ఉన్నా, అనేక ప్రవచనములను వారెరిగి యున్నా, మెస్సీయను గూర్చి వారికున్న అభిప్రాయములు చిందర వందర మయ్యాయి. దేవుడే మానవుడవు తాడని వారు ఊహించుకో లేకపోయారు. ఆయన బాధనొందు సేవకుడని తలంచ లేకపోయారు. వారు మెస్సీయను కను గొనినను ఆయన యేసువలె యుండడు. గనుక వారు చేసినది తెలియక చేసారు. యేసువారి కొరకు ప్రార్థించారు.

ఆశ్చర్యం! ఆయనను సిలు వేయు చున్నవారిని గూర్చి యేసు ప్రార్థించారు. ఆయన చనిపోతే వారికేమి? వారిపని వారు చేసు కొంటుపోయారు. యేసు ప్రార్థించారు, వారు చీట్లు వేసుకొన్నారు.

సిగ్గుచేటు! అది అచ్చం మనలాగే యున్నది. అత్యంత విలువైన వాటిని చూచుటకు సృష్టింపబడియుండగా, పనికి మాలిన సంగతులను మనం తరచు దృష్టించుచుయుంటాము. దేవుని యొక్క నిత్య ఆశీర్వాదములను స్వతంత్రించు కొనుటకు చేయబడగా, ఈలోక తాత్కాలిక సంగతులను వెంటాడుచు యుంటాము. దేవుని వలెయుండుటకు ఆయనచే సృష్టింపబడగా, పనికిమాలిన వ్యాపారములలో కాలాన్ని వెళ్ల బుచ్చుచు యుంటాము. అత్యంత స్వల్ప పనులలో మిళతమైపోయి, మన చుట్టూ జరుగుచున్న దేవుని క్రియలను గుర్తించకున్నాము.

ఈ లోకంలో మున్నెన్నడు జీవించని గొప్ప మనుష్యునికి కొన్ని అడుగుల దూరములోనే ఈ సైనికు లున్నారు. గాని వారి ధ్యాస అంతా ఆయన అంగీపైననే యున్నది. ఈ లోకం రక్షింపబడుచు యుండగా వారు తమ నాణెములతో జూద మాడుచున్నారు.

వారాయనను చంపినంత మాత్రాన సరిపోలేదు, నిజానికి వారు ఆయనను చూడనేలేదు.

వారికంటే మనకు బాగా తెలిసినా, అదేపొరబాటు మనం చేయడం చాలా సులువే. పనుల తొందర, లక్ష్యము లేకపోవడం, ఒడిదుడుకులు, స్వార్థ కాంక్షలు మొదలగునవి ఆయననుండి మనలను దూరం చేస్తాయి. మనం ఆయనను చూచునట్లు యేసు ఈ లోకానికి వచ్చారు. మనం ఆయ నను చూడగలిగితే....!

– మైక్ ఐర్లాండ్

# క్రీస్తు తనను గూర్చి చెప్పుకొనేది ఆలోచింతము
## (Considering Christ's Claims)

- Larry A. West



యేసు ఎవరో నేనెందుకు గమనించాలి? దీన్ని గూర్చి ఎన్నడైనా నీవాలోచించావా? నీవు ఆయనను గూర్చి రేడియోలోగాని, టి.వీ.లోగాని విని యుండవచ్చును. ఆయనను గూర్చి పలుచోట్ల చదివి యుండవచ్చును. చివరకు, యేసును గూర్చి నేనెందుకు ఆలోచించాలి? ఆయనతో నాకేంటి సంబంధము? అని బహుశా నీవనుకొను చుండవచ్చును.

నిజానికి, యేసు తన్ను గూర్చి కొన్ని గొప్ప సంగతులు చెప్పారు. ఆయన చెప్పినవన్నీ ఎంత అసాధారణమైనవంటే వాటిని విన్నవాడు ఆయనను అయితే అంగీకరిస్తాడు లేదా నిరాకరిస్తాడు. నిజానికి ఆయన తన్నుగూర్చి చెప్పుకొన్న వాటిని గూర్చి మన మెందుకు ఆలోచించాలి? ఎందుకు? ఎందుకు?

యేసు తన్ను గూర్చి యేమి చెప్పుకొన్నారో వినుము. బైబిలులో ఒక చోట యేసును ఎరుగుట దేవుని ఎరుగుటయే యని ఆయన చెప్పారు.

(యోహాను 8 :19). తదుపరి యేసును చూచిన వాడు దేవుని చూచినట్లేయని ఆయన చెప్పారు (యోహాను 12:44). వేరొకచోట యేసును అంగీకరిస్తే దేవుని అంగీకరించినట్లేయన్నారు (మార్కు 9:37). మరియు ఇంకొకచోట యేసును ద్వేషిస్తే దేవుని ద్వేషించి నట్టేయని అన్నారు (యోహాను 15:33). చివరిగా యేసును ఘనపరిస్తే దేవుని ఘన పరిచినట్టే యన్నారు (యోహాను 5:23). ఇంకొక మాటలో యేసుకేమైనా చేస్తే అది దేవునికి చేసినట్లేయని ఆయన వక్కాణించారు. తండ్రియైన దేవునితో ఆయనకున్న ఏకైక సంబంధమును బట్టి ఆయన తన్ను గూర్చి చెప్పుకొనిన ఆరోపణలున్నవి.

మీరు నేనుకూడ అపనమ్మక యుగంలో జీవించుచున్నాము. కంటికి కనబడు ఈ ప్రపంచము, మన ఆలోచనలను జీవన సరళిని కంట్రోలు చేస్తూ, దేవుని యొక్క విలువలను గాక స్వార్థపరమైన, ఘర్షణ పూరితమైన వాతావరణమును మనయందు ఉంచుచున్నది. విశ్వాసము యొక్క విలువలను మనము గ్రహించలేక యున్నాము. నిజమే మనలో కొంతమంది దేవుని యందు ఒక రకమైన విశ్వాసము కలిగిన వారున్నారు. అయినను నజరేతువాడైన యేసును దేవునిగా అంగీకరించుటకు సంశయిస్తున్నారు.



గనుక భూమిపై యేసును దేవుడని విశ్వసించుటకు నిరాకరించు వారనేకు లున్నారు.

బైబిలులో తోమా అను ఒక మనుష్యుడున్నాడు. అతనికి సంశయించు తోమా యనే పేరుకలదు. యేసు చనిపోయి తిరిగిలేచారని అతనికి తెలియజెప్పగానే అతడు "నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితే గాని నమ్మనేనమ్మనని వారితో చెప్పెను" (యోహాను 20:25). గనుక మన అవిశ్వాస ప్రపంచములో తోమాతో కలిసి యేసు జన్మించినట్లు నాకు నిరూపించుము, ఆయన సిలువ వేయబడి తిరిగిలేచినట్లు నాకు నిరూపించుము అని చెప్పుచు న్నాము.

ఈయన నిజానికి ఎన్నడైనా జీవించారా? చెప్పాలంటే ఆయన జీవించినట్లు చెప్పడానికి అనేక రుజువులున్నాయి. ఉదాహరణకు బైబిలు చెప్పు చరిత్రాత్మక సంగతు లన్నియు ఎంతో యదార్థము. వాటిని ఎవరు కాదనలేదు. యేసు కాలమునాటి రాజకీయ వ్యక్తులు, సమకాలీన సంఘటనలు బైబిలులో యున్నట్లు నూటికి నూరుపాళ్లు యధార్థము. రోమా చక్రవర్తియైన కైసరు ఔగుస్తు ప్రజాసంఖ్య వ్రాయవలెనని అజ్ఞాపించెను. ఇది కురేనియ సిరియాదేశమునకు అధిపతియై యున్నప్పుడు జరిగినమొదటి ప్రజాసంఖ్య. యోసేపు బేత్లెహేముకు తప్పకవెళ్లవలెను. అది దావీదు పట్టణము. తన కుటుంబ ములను ఆ ప్రజాసంఖ్యలో వ్రాయిం చుటకు అతడక్కడకు తప్పక వెళ్లవలెను. తాను, మరియు అక్కడ ఉండగా యేసు జన్మించెను.


మరల యేసు కంటెముందుగా వచ్చిన వారి ఉదంతము కూడా యున్నది. ఆయన యొక్క దూత, మార్గ సరాళ మార్గదర్శియైన బాప్తిస్మమిచ్చు యోహాను కూడా ఈ చారిత్రాత్మక సంఘటనలలో యునానీజిడు. తదుపరి యేసుయొక్క బోధలను గూర్చియు, పనులను గూర్చియు బోలెడంత సాక్ష్య మున్నది. ఆయన జీవిత చరిత్రను, నాలుగు గ్రంధకర్తలు, ఆయన ఎక్కడకు వెళ్లారో, యేమిచేసారో, యేమి బోధిం చారో అన్నీ వ్రాసారు. వారి వ్రాతలు ఏకీభవిస్తున్నాయి. ఆయన మరణమును గూర్చి, అదిపస్కానాడు జరిగిన సంఘట నను గూర్చి, అప్పుడున్న ప్రధాన యాజకుని గూర్చిన చారిత్రాత్మక వాస్తవము లెన్నో యున్నాయి.

అట్లే ఆయన పునరుత్థానమును గూర్చి కూడా అనేక రుజువులున్నాయి. వాటిని ఎవరు కాదనలేరు. నిజానికి యేసును దేవుడు కాదని చెప్పే వారెవడు ఈనాడు ఉండకూడదు.

–లేరీ వెస్ట్

# నీ వాక్యమే సత్యము
## (Thy word is Truth)

**- Hugo McCord**




యోహాను 14:6లో యేసు తానే సత్యమని చెప్పారు గాని యోహాను 17:17లో యేసు లేఖనములు సర్వసత్యమని, "నీవాక్యమే సత్యమని" పలికారు. పాత క్రొత్త నిబంధనలు రెండు కలిసి "సత్యవాక్యమై" యున్నవి (కీర్తన 119:43; 2 కొరింథీ 6:7, ఎఫెసీ 1:13; కొలస్స 1:5; 2 తిమో 2:15; యాకోబు 1:18).

"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గలయెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించు చున్నది" (హెబ్రీ 4:12). దేవుని వాక్యము దిగువ ప్రశస్త సంగతులను సాధించును;

1. మన హృదయాలలో విశ్వాసము కలిగించును. "కాగావినుట వలన విశ్వాసము కలుగును" (రోమా 10:17).

2. ప్రతిష్టచేయును, "సత్యమునందు వారిని ప్రతిష్టచేయుము; నీ వాక్యమే సత్యము" (యెహోను 17:17).

3. ప్రాణమును తెప్పరిల్లజేయును :- "యెహోవానియమించిన ధర్మశాస్త్రము యదార్థమైనది, అది ప్రాణమును తెప్పరిల్లజేయును" (కీర్తన 19:7).

4. మన ఆత్మలను రక్షించును; "లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి" (యాకోబు 1:21).

5. నూతన జన్మనిచ్చును; (ఆయన "సత్యవాక్యమువలన మనలను తన సంకల్పప్రకారము కనెను" (యాకోబు 1:18).

6. శిశువులు ఎదుగునట్లు చేయును: "మీరు క్రొత్తగా జన్మించిన శివులను పోలినవారై నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగునట్లు ఆపాలను అపేక్షించుడి" ( I పేతురు 2:2).

7. మనలో నివసించును: "చిన్న పిల్లలారా మీరు బలవంతులు. దేవుని వాక్యము మీయందు నివసించుచున్నది" ( I యోహాను 2:14).

8. కార్యసిద్ధి కలుగజేయును; "మీరు దేవుని గూర్చిన వర్తమాన వాక్యము మా వలన అంగీకరించినప్పుడు.... మేమును మానక కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాము. ఆ వాక్యవే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగజేయుచున్నది" ( I థెస్స 2:13).


9. మనలను నడిపించును: "నీ ఆలోచన చేత నన్ను నడిపించెదవు" (కీర్తన 73 :24).

10. "నీ వెలుగును సత్యమును బయలుదేరజేయుము; అవినాకు త్రోవ చూపును" (కీర్త 43:3).

11. పాపముచేయకుండ కాపాడును "నీ యెదుట నేను పాపము చేయకుండు నట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను" (కీర్తన 119:11).

12. "యౌవనస్థులు దేనిచేత తమ నడతను శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా? (కీర్తన 119 : 9).

13. జ్ఞానము పుట్టించును: "యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది. అదిప్రాణమును తెప్పరిల్ల జేయును. యెహోవా శాసనము నమ్మదగినది అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును" (కీర్తన 19:7).



14. "నీ ఉపదేశము వలన నాకు వివేకముకలిగెను, తప్పు మార్గము లన్నియు నాకసహ్యము లాయెను" (కీర్తన 119:104).

15. "నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. నా బాధలో ఇదేనాకు నెమ్మది కలిగించుచున్నది" (కీర్తన 119:50).

16. "మనుష్యుడు రొట్టెవలన మాత్రము జీవించడుగాని, దేవుని నోట నుండివచ్చు ప్రతి మాటవలన జీవించును" (మత్త 4:4).

17. "నీ విచ్చిన వాక్యము మనుష్యులలో నీ భయమును పుట్టించుచున్నది. నీ సేవకునికి దాని స్థిరపరచుము" (కీర్తన 119:38).

18. " నీ శాసనములు నాకు సంతోషకరములు. అవినాకు ఆలోచన కర్తలై యున్నవి" (కీర్తన 119: 24).

19. "నీ శాసనములను నేను ధ్యానించుచున్నాను. కావున నా బోధకులందరి కంటె నాకు విశేష జ్ఞానము కలదు" (కీర్తన 119:99).

20."లేఖనములను అతిక్రమింప కూడదు" ( I కొరింధీ 4:6).

21. "ఆయనదైవశక్తి జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయ చేయుచున్నది" (2 పేతురు 1:3).


22. "దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును ఖండించుటకును తప్పుదిద్దుటకును నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమో 3:16-17).

– హ్యూగో మెకార్డ్

# వాక్యము ఏలాగు ప్రబలమయ్యింది?

## (How did it increase?)

- Bruce Buckley



“దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బహుగా విస్తరించెను” (అపో.కా. 6:4). దేవుని వాక్యము ఏలాగు విస్తరించెనో అనేకులు గ్రహింపకున్నారు.

దేవుడు వాక్యమును మరికొంత బయలు పరచెనని కొందరు చెబుతు యుంటారు. వాక్యము సైజులో ఎక్కువగా బయలుపరచబడెనని వారి యుద్దేశ్యము. అంటే విశ్వాసులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధకు ఏమైనా కలుప బడినదని వారి ఉద్దేశ్యముకాదు (యూదా :3) సువార్తను బోధించుటకు అవసరమైన బయల్పాటు కలుగుచుయుండెను.

మోర్మన్ మతశాఖలవారి పుస్తకము, మరికొన్ని అట్టి పుస్తకములు వాక్య విస్తరణలోనికి రావు; అవి మనుష్యుల మాటలుగాని దేవుని మాటలుకావు. వాక్యమును బయలు పరచుట ఎప్పుడు ఆపవలెనో పరిశుద్ధాత్మునికి తెలియును. మతశాఖలవారు దేవుడేదో తమకు బయలు పరచుచున్నారని చెబుతు ద్రోహముచేయుచున్నారు.

నిజానికి వాక్యమును ప్రకటించుటలో విస్తరణ జరిగెను. అపొస్తలులు విధవాండ్రకు, మరికొందరికి ఆహారము పంచిపెట్టే పనిని యితరులకు అప్పగించి నందున వారు మరింత ఎక్కువ వాక్యమును ప్రకటించగలిగిరి. ఆ పనిని వారు కొందరికి అప్పగించి, వాక్య పరిచర్యయందును ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి. ఆహారము పంచిపెట్టేపని ఇతరులకు అప్పగింపగా అపొస్తలులకు వాక్య పరిచర్య చేయుటకు మరింత ఎక్కువ సమయము లభించెను.

దేవుని వాక్యమును అంగీకరించుటలో కూడ విస్తరణ జరిగెను. వాక్యమే విత్తనము గనుక అది రహస్యమేమీకాదు. విత్తనములు విత్తబడగా అక్కడ విస్తరణ జరుగును. విత్తిన దాని నిష్పత్తిలో పంట కూడ యుండును. విత్తకపోతే పంట లేనేలేదు. దీనిలో మినహాయింపు యేమీలేదు.

యితరులకు పరిచర్య చేయుటలో పవిత్రమును నిష్కళంక మైన భక్తి ప్రదర్శింప బడవలెను. నణుగులు, గొణుగులు, విసుగులు, చాడీలు మొదలగునవి వున్నచోట దేవుని వాక్యము ప్రబలమై విస్తరించదు.


ఒకప్పుడు సువార్తికుని సందేశము వినుటకు ప్రజలు సునాయాసముగా వచ్చేవారు. ఇప్పుడు ప్రజలలో అంత ఆసక్తిలేదు. అయితే ఎవరైనా రావాలంటే మనవే ముందు వెళ్లాలి. అప్పుడు మాత్రమే దేవుని వాక్యము ప్రబలమై విస్తరించెనని చెప్పగలము.

–బ్రూస్ బక్లీ



# బైబిలును నీవు నమ్మవచ్చు
## (You Can Trust The Bible)

**- Salvador Cariaga**



మనకు నేడు లభ్యమగుచున్న బైబిలును నమ్మవచ్చునో లేదో యని కొందరు శంకించుదురు. "గత కాలములలో బైబిలును మార్చలేదని మనం ఎట్లెరుగుదుము"? అని వారంటారు. బహుశా నీవు కూడ అట్లే తలంచి

యుండవచ్చుగాని బైబిలును మనం నమ్మవచ్చును.


మొదటిగా, బైబిలు దైవావేశము వలన కలిగినదని తనకుతానే చెప్పుకొనుచున్నది. భక్తిగల జనులు దానిని తయారు చేయలేదు. ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగెనని అపో. పౌలు చెప్పాడు: "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజన కరమై యున్నది" (2 తిమోతి 3: 16-17). యేసు తన శిష్యులతో "మీ తండ్రి ఆత్మ మీలో ఉండి మాటలాడు చున్నాడే గాని మాటలాడువారు మీరు కారు" అని చెప్పెను (మత్తయి 10:20). "ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగ పలికిరి" యని అపో. పేతురు నుడివెను (2 పేతురు 1:21).

రెండవదిగా, మూడవ శతాబ్ద ములో వ్రాయబడిన పురాతన ప్రతులు శతాబ్దములు గడిచినను మార్పులేనివై యున్నవి. కొన్ని స్వల్ప మార్పులు వాటిలో యున్నాయి, నిజమే, అవి అక్షర దోషములు, కొన్ని పదములే కనబడకపోవుట యనునవి. అయినను అవి అతి స్వల్పమైనవే, సరిగదా ఆ వచనములలోని భావార్థమును అవి ఏ మాత్రము మార్చలేదు. యిది ఆశ్చర్యం.

మూడవదిగా, బైబిలు పుటలలో జీవితాన్ని మార్చే వర్తమానమున్నది గనుక దానిని నమ్మవచ్చును. అది విశ్వాసము, నిరీక్షణ. సంతోషము, శాంతి, రక్షణ మన కనుగ్రహించుచున్నది. తుఫానులలో అది మనకు ఆశ్రయమిచ్చును, అలసిన వారి కది శక్తినిచ్చును. అంధకారములో యున్నవారికి వెలుగునిచ్చును.

శతాబ్దాల తరబడి బైబిలు కోట్లాది ప్రజలకు సహాయము చేసినది. వారు హింసలను, శ్రమలను, బాధలను సహించి జయించునట్లు సహాయ పడింది. జయజీవితమునకు వారిని నడిపించినది. నీవుకూడ బైబిలు నుండి శక్తిని జ్ఞానమును, వివేకమును సంపాదించ వచ్చును. దాన్ని చదువుము, ధ్యానించుము, దానికి లోబడుము.


**- సాల్వడోర్ కరియాగ**



# బైబిలును ఎందుకు నమ్ముచున్నానంటే...?

## (Why I believe The Bible)

- **Tony Lalli**



కొందరు బైబిలును నమ్మరు. బహుశ బైబిలుకు భిన్నమైన వేదాంతాన్ని వారు అనుసరించు చున్నారు. కొందరు దానిని గూర్చి ఎరుగకయున్నారు. మరి కొందరు దానిని గూర్చి భిన్నమైన భావాలను విన్నారు.

అరువది ఆరు పుస్తకాల సంపుటియైు బైబిలు సాటిలేని ఒక గ్రంథమైయున్నది. అది దేవుడు చేసిన సృష్టి కథతో ఆరంభమై మానవ చరిత్ర కథ అంతముతో ముగియుచున్నది. బైబిలును నేను నమ్ముటకు కారణములు అనేకములున్నాయి.

1. బైబిలు ఇంకాయున్నది. **(The Bible Exists).** యితర పురాతన గ్రంథాలు కూడా నేడున్నాయి. నిజమే గాని బైబిలు దగ్గర అవి కొరగానివి.

2. బైబిలు చెప్పిన సంఘటనలు, ప్రజలు ప్రదేశాలు వాస్తవమని మనం ఎరుగుదుము. అది పురాణము వలె కట్టు కథలు చెప్పదు.

3. బైబిలులో అద్భుతమైన సమైక్యత యున్నది. దానిని అనేకులు

1600 సంవత్సరముల కాలములో వ్రాసినను గొప్ప ఏకత్వము అందులోయున్నది.

4. బైబిలు భవిష్యత్ సంఘటనలను ఖచ్చితంగా చెప్పుచున్నది. పరిశుద్ధాత్మ పర్యవేక్షణ లేకుండా అవి అట్లు లిఖింప బడి యుండలేదు. మెస్సీయ యొక్క శ్రమలను యెషయా విపులంగా చిత్రీక రించాడు. అందుకు కారణాలను వివరించాడు (యెషయా 53). "ఆ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు" ఒక రాజ్యమును స్థాపించును. దాని కెన్నటికి నాశనము కలుగదు అని దానియేలు లిఖించాడు (దానియేలు 2:44).

5. యేసును ఎరిగినవారు ఆయనే మానవజాతి రక్షకుడని విశ్వసించారు. పరిశుద్ధాత్మావేశము వలన వారు క్రొత్తనిబంధన గ్రంధాన్ని లిఖించారు. సమాధి చేయబడిన తరువాత యేసు మరణం జయించి తిరిగి లేచారని వారు విశ్వసించారు. ఆయన కొరకు, ఆయన వర్తమానము కొరకు వారు తమ జీవితాలను ఇష్టపూర్వకంగా సమర్పిం చారు. సత్యం, అసత్యముల మధ్యనున్న భేదాన్ని ఎరిగి యుండిన వివేకులువారు.

"కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో – మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు; అపుడు సత్యము మిమ్మును స్వతంత్రు లుగా చేయునని చెప్పెను" (యోహాను 8:31-32).

నేటి లోకము యదార్ధము, మోసములపై తిరుగులాడుచున్నది. ఏది నిజము యేది అబద్ధము? అని ప్రజలు ఆలోచించుచున్నారు. నేనొక టీ.వి. ప్రకటనను చూచాను. అందులో ఒక మనుష్యునికి తాను కొనే ప్రతి వస్తువు ఏదో ఒకదాని నకిలీదిగా కనబడేది. అంటే ఆ వస్తువు యదార్ధమైనది. అసలైనది కాదు. అయితే కొన్ని వస్తువులు అవి కనబడుచున్న రీతిగా మంచివే. వాటిని కొన్నవాడు మోసగింప బడడు. దేవుని వాక్యమునకు ఆ ఉదాహరణ సరియైనది. అనేకులు తమ జీవితాన్ని గూర్చి సందిగ్ధంలో యున్నారు. వారనుకొన్న రీతిలో వారి జీవితం సాగడం లేదు. చాలా సందర్భములలో తాము పాఠమును నేర్చుకొనక ముందే వారి జీవితాలు నాశనమయ్యాయి.

పిలాతు అట్టి పరిస్థితిలో యుండిన వారికి గొప్ప ఉదాహరణ. "నీవు రాజువా"? అని అతడు యేసునడిగాడు. "యేసు నీవన్నట్టే నేను రాజునే; సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని; ఇందు నిమిత్తమే ఈ లోకమునకు వచ్చితిని; సత్యసంబంధి యైన ప్రతివాడును నా మాట విను ననెను, అందుకు పిలాతు సత్యమనగా

యేమిటి"? అని ఆయనతో చెప్పెను (యోహాను 18:37-38).


సత్యమనగా యేమిటో గ్రహించుకోలేని పరిస్థితిలో పిలాతు ఇక్కడ మనకు కనబడుచున్నాడు. తన జీవితమంతా అతడు ఒకే విధంగా జీవించాడు. యూదుల మధ్య అతడు ఎక్కువ కాలం గడిపాడు గనుక వారి మతమును గూర్చి అతడు విన్నాడు. అందుకే "సత్యమనగా యేమిటి"? అనే ప్రశ్న వేసాడు.

అతని గూర్చిన విచారం యేమంటే, అతడు చేతులు కడిగివేసుకొని తన బాధ్యతను వదిలించు కొనదలచాడు. అతడింతవరకు ఎట్లు జీవించాడో అట్లే యుండగోరాడు. దాని పర్యవసానం విషయంలో నిర్లక్ష్యం చూపించాడు. యిట్టి పరిస్థితిలో అనేకమంది జీవిచడం విచారం. వారు సత్యమును వెదకాలి, కనుగొనాలి.

"నీ వాక్యసారాంశము సత్యము, నీవు నియమించిన న్యాయవిధులన్నియు నిత్యము నిలుచునని" కీర్తనకారుడు వ్రాసాడు (కీర్తన 119:160). యోహాను 17:17లో యేసు "సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము" అని చెప్పారు. గనుక దేవునిలో ప్రతిష్ఠంపబడి యుండాలంటే మనం సత్యము నెరుగాలి, సత్యములో యుండాలి, ఆ సత్యమే ఆయన వాక్యము.

సత్యమును వెదకువారికి యేసుక్రీస్తు వాక్యమే యదార్ధమయిన రక్షణ మార్గము. మనం ఆయన చిత్తాన్ని జరిగించాలని యేసు బోధించుచున్నారు. "ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" అని ఆయన చెప్పెను (మత్తయి 7:21).

**- టోని లల్లి**



# బైబిలును నమ్ముటకు కారణములు
## (Reasons to Believe the Bible)

**- Gary C. Hampton**



బైబిలు దైవావేశము వలన కలిగినదని చెప్పుకొనుచున్నది. "దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును ఖండించుటకును తప్పు దిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది'' (2 తిమో 3:16-17). దైవావేశము అనుమాటకు 'థియోనుస్టాస్' అను గ్రీకు పదమును పౌలు వినియోగించాడు. అనగా దేవుని ఊపిరి వలన కలిగిన మాటలని యర్థము.

### దైవావేశము

దైవావేశాన్ని పేతురు ఇట్లు వివరించాడు: " ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడిన వారై దేవుని మూలముగ పలికిరి" (2 పేతురు 1:21). దేవుడేమైనా

చెప్పగా, మానవుడు దానిని లిఖించాడు. ప్రవక్తలకాలములో దైవావేశము ఇట్లు పనిచేసినది (హెబ్రీ 1:5,8; 5:5-6).

పాతనిబంధన లేఖకులు, క్రొత్త నిబంధన లేఖకులు కూడా దైవావేశము వలన వ్రాసినట్లు చెప్పుకొన్నారు. యెషయా 1:1,2,10,24; యిర్మీయా 1:1,2;2:1 ; యెహెజ్కేలు 1:1-3; I థెస్స 2 :13 ; 2 పేతురు 3:2). పాత నిబంధన లేఖనములు దైవావేశములని యేసు గమనించారు, అవి అధికార పూరితమైనవని ఆయన గుర్తించారు (మత్తయి 4:4,7,10). పాత నిబంధన ప్రవచనములను నెరవేరుస్తు దేవుని చిత్తమును జరిగించుటకే ఆయన ఈ లోకమునకు వచ్చెను (మత్తయి 5:7-18; యోహాను 15:25). పాతనిబంధన లేఖకులు దైవావేశము కలిగినవారని క్రొత్తనిబంధన లేఖకులు గుర్తించారు (అపో. కా 1:15, 16 ; 4:25; 28 : 25-27; గలతీ 3:16-19).

క్రొత్త నిబంధన లేఖకులు కూడా తాము దైవావేశముచే వ్రాయుచున్నట్లు చెప్పుకొన్నారు. అపొస్తలులు పరిశుద్ధాత్మ వలన నడిపించబడుదురని యేసు చెప్పారు (యోహాను 14:25,26; 16:12-13; హెబ్రీ 2:1-47) పౌలు యొక్క వ్రాతలను గూర్చి పేతురు సవిస్తరముగా ఇట్లు చెప్పాడు : "మరియు మన ప్రభువు యొక్క దీర్ఘశాంతము రక్షణార్థమైనదని యెంచుకొనుడి, ఆలాగు మన ప్రియ సహోదరుడైన పౌలుకూడ తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు, వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను బోధించు చున్నాడు; అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుకొనుటకు కష్ట మైనవి. వీటిని విద్యావిహీనులును, అస్థిరులైన వారును తక్కిన లేఖనములను అపార్థము చేసినట్లు తమ స్వకీయ నాశనమునకు అపార్ధము చేయుదురు" (2 పేతురు 3:15-16).

## వైజ్ఞానికంగా యధార్ధము

అయితే ఇట్టి అంతరంగ ఆరోపణలు రుజువుకాకపోతే అవి నిష్ప్రయోజనము. గనుక వాటి యదార్థతను మనం పరీక్షించాలి. బైబిలు దేవుని నుండి కలిగినదని మనము తెలిసికొనగలము ఏలయనగా మానవుని కెరుక లేని అనేక వైజ్ఞానిక సంగతులు దానిలో వ్రాయబడియున్నాయి. ఆదికాండము 1:11, 12, 21,24,25 వచనములలో వాటి వాటి జాతి ప్రకారము అనేమాటలు మనకు కనబడ్డాయి. యివి గడ్డి, చెట్లు, చేపలు, పక్షులు, జంతువులు మొదలగువాటిని గూర్చి చెప్పబడిన మాటలు. ఇవన్నీ వాటికవే కలిగినవని గాక వాటివాటి జాతి ప్రకారము వ్యాప్తి చెందునట్లు సృజింపబడెను.

ఎనిమిది దినముల వయస్సుగల శిశువు రక్తములో గాయములను మాన్పు కణములుద్భ వించునని ఆధునిక వైద్యులు కనుగొన్నారు. గాని కొన్నివేల సంవత్సరముల క్రితమే మగశిశువు లు ఎనిమిదవ దినమున సున్నతిచేయబడ వలెనని మోషే బైబిలునందు వ్రాసాడు (లేవీ 12:3). అంటు వ్యాధులు కలవారిని ఎడముగా యుంచాలని ఆధునిక వైద్యులు తెలిసికొనకముందు నుండే, బైబిలు లేవీ 13:46లో కుష్ఠరోగులు ఎడముగాయుండాలని హెచ్చరించింది; "ఆ పొడ వానికి కలిగిన దినములన్నియు వాడు అపవిత్రుడై యుండును; వాడు అపవిత్రుడు గనుక ప్రత్యేకముగా నివసింపవలెను, వాని నివాసము పాళెమునకు వెలుపల యుండవలెను". "మరియు ఆ పొడగల కుష్ఠరోగి వస్త్రములను చింపివేయవలెను; వాడుతల విరియబోసుకొనవలెను, వాడు తనపై పెదవి కప్పుకొని – అపవిత్రుడను, అపవిత్రుడను అని బిగ్గరగా పలుకవలెను" (లేవీ 13:45).

పూర్వమందు అమెరికా అధ్యక్షు డగు జార్జి వాషింగ్టన్ కాలములో రక్తము కారిపోతే రోగం పోయేదని తలంచారు, గాని ఇప్పుడైతే రక్తము ప్రాణమని వైద్యులు అంగీకరిస్తారు. దీనిని మోషే బైబిలులో ఎప్పుడో వ్రాసాడు (ఆది కా. 9:4; లేవీ 17:11,14).

నదులన్నియు తమనీటిని సముద్రములో పడవేయుచున్నట్లగు పడుచున్నను, ఈ భూమి ఎందుకు నిండిపోవుటలేదు? అని మనం అడుగవచ్చును, సొలొమోను ద్వారా దేవుడు దానికి జవాబిచ్చారు; "నదు లన్నియు సముద్రములో పడును; అయితే సముద్రం నిండుటలేదు; నదులు ఎక్కడ నుండి పారివచ్చునో అక్కడికే అవి ఎప్పుడు మరలిపోవును. ఎడతెరిపి లేకుండ సమస్తము జరుగుచున్నది. మనుష్యులు దానిని వివరింపజాలరు" (ప్రసంగి 1:7-8) "మేఘములు వర్షముతో నిండియుండగా అవి భూమి మీదదాని పోయును" (ప్రసంగి 11:3). "సముద్రములను పిలిచి వాటిని భూమిమీద ప్రవహింపజేయు వాడు ఆయనే" యని ఆమోసుకూడా సొలొమోనుతో ఏకీభవించుచున్నాడు (ఆమోసు 9:6).

బైబిలులో అద్భుతములు చేసినవారు, దేవుని తరపున చేయు చున్నామని చెప్పుకొనిరి. మోషేదేవుని శక్తివలన చేయుచున్నట్లు ఇశ్రాయేలీ యులు గ్రహించుకొనునట్లు ఆయన మోషేకు సూచకక్రియలు చేసే శక్తిననుగ్రహించెను (నిర్గమ 4:1-5). ఐగుప్తుదేశము మీద ఆయన మోషే ద్వారా కలుగజేసిన పది తెగుళ్లను. పరమందొక దేవుడున్నాడని, మోషే ఆయన సేవకుడని గుర్తింపుపొందునట్లు వాటిని కలుగజేసెను (నిర్గమ 7:5, 17:

8:10, 22; 9:14, 29; 10:2 ; 11:7; 13:3; 14:14). యేసు దేవుని కుమారుడని నిరూపించుట కొరకు ఆయన మృతులలో నుండి లేపబడెను (రోమా 1:4). అపొస్తలులు చేసిన అద్భుత కార్యముల ద్వారా వారు చెప్పేది దేవుని వాక్యమేయని నిర్ధారించ బడెను (మార్కు 16:14-20; హెబ్రీ 2:3,4).

### భౌగోళికంగా బైబిలు యదార్థము

బైబిలు భౌగోళికంగా యదార్థము. బైబిలు చెప్పు ప్రదేశములు, స్థలములు, పట్టణములు యదార్థము. యేసు ఒక ఉపమానము చెప్పెను, "ఒక మనుష్యుడు యెరూషలేము నుండి యెరికో పట్టణము నకు దిగివెళ్ళుచు దొంగల చేతిలో చిక్కెను; వారు అతని బట్టలు దోచుకొని అతని కొట్టికొరప్రాణముతో విడిచిపో యిరి" (లూకా 10:30). యెరూషలేము కొండ ప్రాంతము. అక్కడ ఒలీవ కొండ 2680 అడుగుల ఎత్తుగలది. యెరికో అయితే మృతసముద్రము ముఖ ద్వారమున యుండెను. అది సముద్ర తీరానికి 500 అడుగుల లోతులో యుండెను. గనుక ఒకడు యెరూషలేము నుండి యెరికో పోవాలంటే దిగి వెళ్లవలసినదే.

బైబిలు యదార్థతను నిరూపించుట కొరకు మిగతా కొన్ని సంగతులు కూడా చెప్పుకొన వచ్చును. అది చారిత్రాత్మ కంగా వాస్తవము. దానిలోని 66 పుస్తకములు 1600 సంవత్సరముల కాలములో వ్రాయబడెను, 40 మంది లేఖకులు అందుకొరకు వినియోగింప బడినను, దానిలో గొప్ప ఐక్యతయున్నది. దాని వర్తమానము గొప్పది. గనుక బైబిలు యదార్థము. నిజంగా అది దేవుని ఊపిరివలన కలిగిన గ్రంథము!

– గేరీహేంప్టన్

*"యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది. అది ప్రాణమును తెప్పరిల్లజేయును. యెహోవా శాసనము నమ్మదగినది. అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును. యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి. అవి హృదయమును సంతోషపరచును. యెహోవా ఏర్పరచిన ధర్మము నిర్మలమైనది. అది కన్నులకు వెలుగిచ్చును. యెహోవా యందైన భయము పవిత్రమైనది. అది నిత్యము నిలుచును. యెహోవా న్యాయవిధులు సత్యమైనవి. అవి కేవలము న్యాయమైనవి"*

(కీర్తన 18:7-9).


# దాని వేగవంతమైన యభివృద్ధి వలన క్రైస్తవ్యము యదార్థము

# (Christianity is Proven True by its Rapid Growth)

**- Roger Dickson**

అపొస్తలుల కార్యముల గ్రంథములో క్రైస్తవ్యము యదార్థమని వ్రాయుచు గ్రంథ కర్తయైన లూకా దాని యొక్క వేగవంతమైన యభివృద్ధిని గూర్చి వ్రాసాడు. మానవ కల్పిత మతములు అంత త్వరితగతిని వ్యాపించవు అని అతడు వాదించాడు. రోమా ప్రభుత్వపు ఎరుకలో ఉన్న మానవకల్పిత మతములు చాల మందకొడిగ వ్యాపించాయి. గాని క్రైస్తవ్యముయితే యెరూషలేములో అగ్నిపర్వతమువలె బ్రద్ధలై వ్యాపించినది. దైవానుగ్రహము లేనిదే దాని వేగవంతమైన యభివృద్ధిని గూర్చియేమని చెప్పుకొందుము? దాని యభివృద్ధి దైవికవే అయితే దానియందున్న విశ్వాసులు మోసపోయారని మనం నిందించలేము.

అపొస్తులుల కార్యముల గ్రంథ ములో ఆరంభములోనే క్రైస్తవ్యము వ్యాప్తి చెందడాన్ని గూర్చి లూకా వ్రాసాడు. పెంతెకొస్తు దినమున "అతని వాక్యము నంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి, ఆ దినమందు యించుమించు మూడువేల మంది చేర్చ బడిరి'' (అపొ.కా. 2:41).



"మరియు రక్షణ పొందుచున్న వారిని అనుదినము ప్రభువు వారితో చేర్చుచుండెను" (2:47). ఈ ఉద్యమము ఇట్లు వ్యాప్తిజెందెను. "వాక్యము వినిన వారిలో అనేకులు నమ్మిరి. వారిలో పురుషుల సంఖ్య యించుమించు అయిదు వేలు ఆయెను" (4:4). "దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బహుగా విస్తరించెను; మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి" (6:7).

తరువాత క్రైస్తవులు హింసవలన చెదరిపోయిరి. "చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి" (8:4) సమరయలో వారు విస్తరించిరి (9:31). యొప్పేలో అనేకులు ప్రభువునందు విశ్వాసముంచిరి (12:24). పిసిదియంలోని అంతియొకయలో "ప్రభువు వాక్యము ఆ ప్రదేశమందంతట వ్యాపించెను" (13:49). పౌలు బర్నబాలు సువార్త దండయాత్ర జరిపి వచ్చిన తరువాత అంతియొకయలో నిలిచియింక అనేకులతో కూడా ప్రభువు వాక్యము బోధించుచు ప్రకటించుచు నుండిరి (15:35).

థెస్సలోనికయలో "భక్తి పరులగు గ్రీసు దేశస్థులలో చాల మందియు ఘనతగల స్త్రీలలో అనేకులును ఒప్పుకొని పౌలుతోను సీలతోను కలిసికొనిరి" (17:4). "కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి" (18:8). ఎఫెసులో "ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాపించెను" (19:20).

లూకా యొక్క వివరణ, వాదన స్పష్టము. సందేహ శీలులు క్రైస్తవ్యము యొక్క వేగవంతమైన వ్యాప్తిని ఎట్లు కాదన గలరు? మానవకల్పిత మతములు అట్లు విశ్వవ్యాప్తము కాలేదు గదా? మానవ కల్పిత మతముల కొలబద్దనే మనం క్రైస్తవ్యమునకు వర్తింపజేయలేము. క్రైస్తవ్యము, దాని యభివృద్ధి కేవలం దైవికమే గాని వేరొకటి కాదు. అది మనుష్యుల వలన కలిగినది కాదు.

– రోజర్ డిక్సన్



# సిలువను నిరర్థకము చేయుట
## (Nullifying the Cross)

**- Bobby Dockery**

మానవ జాతి కంతటికి క్రీస్తు యొక్క సిలువ కేంద్ర బిందువై యున్నది. పాపమునకు బానిసత్వము చేయుచున్న మానవుని చరిత్రను సిలువ యొద్ద దేవుడు మార్చియున్నారు. "ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను" (రోమా 5:6).

రక్షణను సాధ్యపరచునది క్రీస్తు సిలువయే (ఎఫెసీ 1:7). పాపము వలన వచ్చు శత్రుత్వమును విచ్ఛిన్నముచేసి మనలను దేవునితో సమాధానపరచునది సిలువయే (ఎఫెసీ 2:16). ఇంకా అపరాధ భావముతోను, పాపభారము తోను కృంగిపోవుచున్న ఈ లోకంలో నిజమైన శాంతినొసగునది క్రీస్తు సిలువయే (కొలస్స 1:20).

సిలువ యొక్క ప్రాముఖ్యతను పౌలు ఇట్లు వివరించుచున్నాడు: "సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెర్రితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తియై యున్నది" (I కొరింథీ 1:18). అయితే సిలువయొక్క శక్తికూడ నిరర్థకము చేయబడవచ్చునని అతడు చెప్పాడు: "బాప్తిస్మమిచ్చుటకు క్రీస్తు నన్ను పంపలేదుగాని క్రీస్తు యొక్క సిలువ వ్యర్థము కాకుండునట్లు వాక్చాతుర్యము లేకుండ సువార్త ప్రకటించుటకే ఆయన నన్ను పంపెను" అని అతడు తెలియజేసాడు (I కొరింథీ 1:17). సిలువ యొక్క ఆశ్చర్యకరమైన శక్తి మానవుని యొక్క అసామర్థ్యత వలనను అవిశ్వాసము వలనను వ్యర్థమై పోవునని పౌలు చెప్పుచున్నాడు. అదెట్లు జరుగునో దిగువ సంగతులు గమనించుము.

**నిర్లక్ష్యము వలన :** సిలువను ఎదుర్కొనని వారిని అది ఎన్నడు రక్షించదు. రోమా 10:14లో, "వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వానిని ఎట్లు విశ్వసించుదురు?" అని పౌలు అడుగు తాడు. సిలువను గూర్చి చెప్పకుండా మనం నిశ్శబ్దముగా యుంటే దాని శక్తిని నిరర్థకము చేయు వారమగుదుము. కొన్ని సంఘములు ఈ లోకానికి సిలువను గూర్చి చెప్పనే చెప్పరు. అది ఆశ్చర్యము. వారికి క్రీస్తు సిలువ వ్యర్థము చేయబడి యున్నది.

**2. దానిని కలిపిచెరుపుట వలన:** సిలువ యొక్క శక్తిని తారుమారు చేసి చెప్పుట వలన కొందరు దానిని నిరర్థకము చేతురు. తమ సిద్ధాంతముల కనుగుణంగా సిలువ యొక్క వర్తమానమును కలిపి చెరుపుదురు. సిలువ యొక్క రక్షించేశక్తి కొందరికే పరిమితము చేయబడినదని వారు చెబుతారు. అయితే. "సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమైనట్లు" తీతు 2:11 చెప్పుచున్నది. మరల "దేవుని కృపవలన ఆయన ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించెనని" హెబ్రీ 2:9 చెప్పుచున్నది. కలిపి చెరిపి చెప్పే సువార్త ఎవరినీ రక్షించదు. మానవుల యందును, మానవ కల్పిత బోధల యందును తమ విశ్వాసముంచువారు, క్రీస్తు యొక్కయు ఆయన సిలువ యొక్కయు శక్తిని నిరర్థకము చేయుచున్నారు.

**3. దానిని నిరాకరించుటవలన :** యేసు ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించితే, విమోచించే ఆయన శక్తిని అందరు పొందలేదు. అనేకులు సిలువ వర్తమానమునకు విధేయత చూపనందున నశింతురు. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?" యని రోమా 6:3లో పౌలు అడిగాడు. బాప్తిస్మము పొందినప్పుడు మనము క్రీస్తు మరణములో పాలు పొందుదుము. మరియు మన మాయన ప్రజలమవుదుము. సిలువను గూర్చిన వార్తను మనం నిరాకించినప్పుడు, క్రీస్తు చనిపోకపోతే ఎక్కడవుందుమో అక్కడే యుంటాము. సువార్తను నిరాకరిస్తే సిలువ యొక్క శక్తిని మన జీవితంలో నిరాకరించినట్లే యగును.


సిలువ యొక్క శక్తిని కాదనలేము. గాని దాని శక్తి వ్యర్థముగా వచ్చును. సిలువ నీ పాపములను తుడిచి వేయగలదు. లేదా నీ పాపములు సిలువను తుడిచివేయగలవు. సిలువ నీకేమిటి?

– బాబీ డోకరీ



# వివాదస్పద క్రీస్తు
## (The Controversial Christ)

**- Johnny Ramsay**



యేసు ప్రభువు యొక్క తిరుగులేని అధికారము వలన కొన్ని కుటుంబము లలో ఖడ్గము సంభవించెను (మత్తయి 10:32). కుటుంబములో క్రీస్తు ప్రవేశించిన తరువాత, మానవులు ఆయనను గూర్చి ఎక్కువగ పరిగణించ వలయును. నజరేతు వాడైన ఈయనను గూర్చి ఎవడును తటస్తముగా యుండ లేదు. "నా పక్షమున నుండని వాడు నాకు విరోధి; నాతో కలిసి సమకూర్చని వాడు చెదరగొట్టువాడని" ఆయన చెప్పెను (మత్తయి 12:30).

మన రక్షకుడైన యేసు ఎందువలన అంత వివాదాస్పతు డయ్యారు? రోమా సామ్రాజ్యములో అనేకులకు ఆయన అడ్డురాయిగాను, అడ్డు బండగాను అగుపడెను (రోమా 9:33). ఎందు వలన? ఆయన "మనుష్యుల వలన విసర్జింపబడినవాడును, వ్యసనా క్రాంతుడుగాను" ఉండెను (యెషయా 53:3). గదరేనీయులు తమ ఆత్మల కంటె పందులను గూర్చి ఎక్కువ లక్ష్య పెట్టారు గనుక వారు ఆయనను విసర్జించారు (మార్కు 5). పరిసయ్యుల

యొక్క పారంపర్యాచారములనాయన ఖండించారు గనుక వారాయనను ద్వేషించారు (మార్కు 15 : 7-12). అయనను గూర్చి "ప్రజలలో కూడ భేదములు పుట్టెను" (యోహాను 7:43).

**ఆయన పరిపూర్ణత యితరులను ఇబ్బంది పెట్టెను**

దేవుని కుమారుని సమక్షమున ఇంకొకని ప్రఖ్యాతి వెలవెలబోయేది. ఆయన సంభాషణ క్రియలు, స్వభావము మొదలగునవి మనోహరంగా సాటిలేనివి. యేసు లేఖనములను వివరించు నప్పుడు శాస్త్రులు ఎందుకు పనికిరాని వార య్యారు. మెస్సీయ యొక్క పవిత్రతలో పరిసయ్యుల యొక్క నటన అంతా పటాపంచ లైయ్యింది. సద్దూకయ్యుల అహం భావ ఆరోపణలన్నియును రక్షకుని ఒక్కమాటలో తునాతునకలయ్యేవి (మత్తయి 22: 23-33). అందు వలన యేసు ద్వేషింపబడ్డారు. రోమా గవర్నర యిన పొంతి పిలాతుకూడా, "యూదులు అసూయచేత యేసును అప్పగించారని" తెలుసుకొన్నాడు (మార్కు 15:10).

**ఆయన రక్షణ ఆత్మీయము**

యేసు పాలస్తీన భూభాగము మీద అడుగు పెట్టేసరికి యూదుల మధ్య హోసన్నయనే విమోచన పదము ప్రఖ్యాతి గాంచియుండెను. మక్కబీయుల కాలము నుండి అది భౌతిక విడుదలను గూర్చిన పదమై యుండెను. హోసన్నయనగా 'మమ్ములను రక్షించుమని ప్రార్థించు చున్నామని" యర్థము. యేసు విజయో త్సాహముతో యెరూషలేములో ప్రవేశించి నప్పుడు ప్రజలు "జయము (హోసన్న), ప్రభువు పేరటవచ్చువాడు స్తుతింప బడును గాక" యని కేకలు వేయుచుండిరి (మార్కు 11:9-10). ఆ రోజు దారి పొడవునా ప్రజలు ఆకులు కొమ్మలు బట్టలు పరచి ఎంత అందముగా అలంకరించినను, రోమా సామ్రాజ్యము నుండి యూదామతమును రక్షించుటకు గాక సాతా నుండి పాపులను రక్షించుటకు ఆయన వచ్చెను. ఏలయనగా ఆయన రాజ్యము ఈలోక సంబంధమైనది కాదు (యోహాను 18:36). ఆహారము కొరకు ఆకలి తీర్చుకొనుటకు ఆయనయొద్దకు వచ్చేవారు నిరుత్సాహముతో తిరిగి పోవలసి వచ్చెను.

**ఆయన సంపన్నులను సిగ్గు పరచెను**

యేసు ప్రభువు పాపులతోను, సుంకరులతోను కలిసి భోజనము చేయుట వలన సంపన్నులు తిరుగుబాటు చేసిరి (మార్కు 2; లూకా19). "నశించిన దానిని వెదకి రక్షించుటకు"' యేసు వచ్చెను - (లూకా 19:10). దానిని ఆయన అక్షరాల అనుసరించుట వలన ధర్మశాస్త్రోపదేశకులు అభ్యంతర పడిరి. ఆయన వారి విద్యాలయాల్లో దేనిలోను చదువకపోయినను ఆయన బోధలను వినుటకు ప్రజలు అసంఖ్యాకులుగా వచ్చుట వలన వారు ఆందోళనకు

గురియయ్యిరి (యోహాను7) అతిసున్నిత పదజాలముతో, చాతుర్యముతో వారి వేషధారణను యేసు బహిర్గతము చేయు చుండినందున వారు తరుచు సిగ్గుపడ వలసివచ్చెను (మార్కు 12:24, 34; యోహాను 8:39-40).

తన తమ్ముని గూర్చి కించెత్తు చింతించని పెద్ద కుమారుని గూర్చి చెబుతూ ఆయన వారి హృదయములోని స్వార్థమును బట్టబయలు చేసారు (లూకా 15). మరియు మంచి సమరయుని గూర్చి చెబుతు యూదుల యొక్క సంస్కార సంబంధమైన పైపై భక్తిని ఎత్తి చూపించారు.

గాయపరచబడిన వానిని చూస్తూనే లేవీయుడు, యాజకుడు ప్రక్క నుండి వెళ్ళిపోయారు (లూకా 10). వారు ఆయన వలన అభ్యంతరపడి ఆయనను చంపజూచారంటే, ఆశ్చర్యం లేదు; వారు మారు మనస్సు పొందవచ్చును గాని వారికం ధైర్యము లేకపోయింది. "ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను, ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదను" మాటలు విచారకర మైనవి (యోహాను 1:11).

**పరిపూర్ణ రక్షకునికి మెండుగా శత్రువులు**

యేసు ప్రభువులాంటి మంచి వ్యక్తికి అంతమంది శత్రువు లుండడం ఊహకందనిది. ఆయన జీవించిన మనోహర జీవితం, నెలకొల్పిన మంచి మాదిరిని చూస్తే, ఆయన కాలమందలి ప్రజలు ఆయనను నిరాకరించుట చాల ఆశ్చర్యం! అట్టి నిస్వార్థ ప్రేమను ఎవరైన ఎట్లు నిరాకరిస్తారు? అయినను నాటి వేలకొలది ప్రజలు ఆయన మాటలు గైకొనినవారు కారు.

యేసు ఈ భూమిపై నడచి నప్పుడు పరిసయ్యుల యొక్క ద్వేషము వివిధ రీతులలో బయల్పడేది, వారు రోమా సామ్రాజ్య పాలకులతో కలిసి క్రీస్తును సిలువవేయించుటలో వారి విషద్వేషము పరాకాష్టకు చేరింది. యేసు జననము స్వాగతింప బడలేదు. జీవితమంతా వ్యతిరేకులే, ఆయన మరణం అనేకుల ఆశలకు అంకురార్పణ మయ్యింది. ఆయనకు అంతమది శత్రువు లెందుకు? ఆయనను ఎందుకు నిరాకరిం చారు? (గలతీ 5:11; రోమా 9:33; యోహాను 1:11).

**యేసు యొక్క లక్ష్యము ఈలోకం కాదు, పరలోకము.**

యేసు ప్రభువు భౌతిక సంగతులను గాక పరసంబంధ విషయములపై ఆసక్తి కలిగి బోధించారు గనుక ప్రజలాయనను నిరాకరించారు. ఆయన కాలము నాటి యూదులు ఒక భౌతిక సంబంధ రాజ్యము కొరకు ఎదురు చూచుచుండిరి. దావీదు సింహాసనంపై కూర్చుండు రాజును గూర్చిన పాత నిబంధన ప్రవచనములను వారు ఎరిగి యుండిరి.

ఆ మెస్సీయ రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యుండును (I తిమోతి 6:15). గాని భౌతిక విలువలపైనే వారి ఆసక్తి యున్నందున క్రీస్తు రాజ్యము ఎన్నడు భూ సంబంధ మైనది కాదని గుర్తించలేకపోయారు.

యేసు యొక్క జీవితాన్ని బోధలను మనం లేఖనములలో పరీక్షించిన యెడల నాటి మత గురువుల యొక్క అపోహలను సులభముగా గ్రహించుకొన వచ్చును. యూదులు ఒకానొక సందర్భములో ఆయనను బలవంతముగా రాజును చేయ ప్రయత్నించగా ఆయన వారి నుండి తప్పించుకొని పోయారు (యోహాను 6). యేసు యొక్క సన్నిహిత శిష్యులు కూడా ఆయనను అపార్ధము చేసికొన్నారు. అయినను ఆయన కైసరుకు పోటీదారు కాదని, ఆయన రాజ్యము ఇహ సంబంధ మైనది కాదని యేసు వక్కాణించారు (యోహాను 18:36). ఆయన శిష్యులలో అనేకులు ఈమాట విని, యిదివవడు వినగలడని చెప్పుకొ నిరి... అప్పటి నుండి అనేకులు వెనుక తీసి మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు" (యోహాను 6:60,66). కాబట్టి యేసు - మీరు కూడ వెళ్లి పోవలెనని యున్నారా? అని తన శిష్యుల నడిగారు (6:67). ఈ ప్రజల మనస్సు ఎందువలన మార్చబడినది? ఒకప్పుడు వారు యేసు నామమును కొనియాడారు. గాని ఇప్పుడు వారు వెనుక దీసి మరెన్నడును ఆయనను వెంబడించలేదు.

## యేసు అసత్యాన్ని, వేషధారణను ఖండించారు

యేసు భౌతిక రాజుగా యుండ గోరలేదు గనుక ఆయన నిరాకరింపబడ్డారు. ఆయన ఇహలోకముకంటే, పరలోక సంగతులను హెచ్చించారు. అపవాదితో పోరాడుచు ఆత్మీయ సంగతులను వక్కాణించారు. నాడున్న ప్రఖ్యాత యూదుల తెగల యొక్క మతపరమైన పారంప ర్యాచారములను యేసు ఖండిం చారు గనుక వారాయనను నిరాకరించారు. వారు తమ హృదయ ములతో గాక పెదవుల తోనే దేవుని సేవించుచున్నారని, వారి హృదయములు దేవునికి దూరముగా యున్నవని ఆయన చెప్పారు. అట్టివారి ఆరాధన వ్యర్థమని ఖండించారు (మార్కు 7:6-7; మత్త 15: 8-9). పరిసయ్యులను ఆయన వేషధారు లన్నారు (మత్తయి 23). యేసు సత్యాన్నే బోధించారు కనుక అసత్యం బయల్పడుట వలన ప్రజలు ఆయనను నిరాకరించారు.

మతములో యున్న మానవకల్పిత ఆడంబరమును, పద్ధతులను, పెకిలించ డానికి యేసు ప్రయత్నించారు. వారి మత సంబంధ ఆచారములను ఆయన ఖండించారు గనుక యూదులు యేసును అంగీకరించుటకు నిరాకరించారు. వారి దోషములను ఖండించినప్పుడు నేడు

కూడ అభ్యంతర పడేవారు ముందుగా యున్నారు. ఒకడు క్రీస్తు యొక్క మనస్సు కలిగి యుండవచ్చునని వారు తలంచరు (ఫిలిప్పీ 2:5). యేసు దేనికీ రాజీ పడలేదు. ఆయన సత్యమును స్థిరపరచి, అసత్యమును కూలద్రోయుటకు ప్రయత్నించారు.

## క్రీస్తును ఆయన వాక్యమును ప్రకటించుట

సహోదరులు మానవ జ్ఞానమును బట్టి గాక దేవుని శక్తి యందు నిలకడగాయుండాలని చెబుతూ పౌలు సిలువవేయబడిన క్రీస్తును ప్రకటించాడు ( I కొరింథీ 2). ఈలోకములో యేసు వంటి ప్రభావము కలిగిన మానవు డెవడును లేడు. ఆయనను బంధించు టకు వెళ్ళిన సైనికులు "ఆయన మాట్లాడినట్లు ఏ మానవుడు ఎన్నడు మాటాడలేదని" చెబుతు వట్టి చేతులతో తిరిగివెళ్ళారు (యోహాను 7:46). ఏ రాజు, సైన్యాధిపతి, సిపాయి, పద్యకారుడు, విద్యావేత్త, ప్రధానమంత్రి ఆయనతో పోల్చుటకు సరిపోడు. రక్షకుడైన యేసు ప్రభువును, ఆయన వాక్యమును ఘనపరచుటయే దేవుని బిడ్డయైన ప్రతి వాని లక్ష్యమై యుండాలి.

ఇవ్విధమైన ప్రతిష్టతను లేఖనములు నిర్ధారించుచున్నవి. "నేను చెప్పుమాటలే ఆత్మయు జీవమునై యున్నవి'. "ప్రభువా మేము ఎవని యొద్దకు వెళ్ళుదుము? నీవే నిత్యజీవపు మాటలు గలవాడవు. నీవే దేవుని కుమారుడవు". "నేను చెప్పుమాటలే అంత్యదినమందు వానికి తీర్పుతీర్చును" (యోహాను 6:63, 68; 12:48).

మన సమర్పణలో క్రీస్తుకును, ఆయన వాక్యమునకును వ్యత్యాస మున్నదని కొందరు చెప్పజూస్తారు. గాని ఆయన, ఆయన వాక్యము నిత్యము కలసి బంధింపబడి యున్నవి: "నేను చెప్పినట్లు చేయక, ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు?" "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొనుడి". "నేను మీకాజ్ఞాపించినవి చేసిన యెడల మీరు నాకు స్నేహితులై యుందురు" "ఆయన మీతో చెప్పునది చేయుడి" (లూకా 6:46; యోహాను 14:15; 15:14;2:5).

యేసు నామమును ఒప్పుకొనుచు ఆయన చెప్పినట్లు చేయకపోతే అదిఘోరమైన వేషధారణ యగును. మనం యదార్థమైన ప్రేమను విధేయతను కలిగి యుండాలి. దేవుని కృపయు క్రీస్తు యొక్క సువార్తయు చేతిలో చేయివేసి నడువాలి. పౌలు "దేవుని కృపా సువార్తను" బోధిస్తునే యుండేవాడు (అపొకా. 20:24). మనము కూడ అట్లే చేయాలి. మనం యేసును ఘనపరచా లంటే ఆయన వాక్యాన్ని ఘనపరచాలి.

– జానీ రామ్సే

# క్రైస్తవుడనగా ఎవరు?
## (Who is a Christian?)

**- Claude Gardner**



ఎవడును తన స్వజ్ఞానమును బట్టి క్రైస్తవుడనగా ఎవరో చెప్ప జాలరు. గాని బైబిలు క్రైస్తవుడనగా ఎవరో నిర్వచించు చున్నది.

ఎవరైనా క్రీస్తును వెంబడించు చున్న యెడల అతడు క్రైస్తవుడనే భావం సహజంగా యున్నది. గాని బైబిలును బట్టి క్రైస్తవుడనగా ఎవరో తెలిసికొనుట ముఖ్యము. క్రీస్తును వెంబడించుచున్నా మని చెప్పుకొనే వారందరు దేవునికి అంగీకారముగా యుంటే వారి పరిస్థితిని గూర్చి మనం పట్టించుకోనవసరం లేదు. వారికి సత్యాన్ని బోధించనవసరం లేదు. వారికి మనం అందజేసే సువార్త వర్తమానం ఏమీ ఉండక పోవచ్చును.

అందరు క్రైస్తవులే అయితే వారితో సహవాసము కలిగి యుండాలి. క్రొత్త నిబంధన ప్రకారం వారు క్రైస్తవులయితే ఆరాధనలోను, సంఘకృషిలోను, సువార్త కూటములలోను వారితో కలసి మనం

పనిచేయవచ్చును. సత్యవాక్య వెలుగులో నడుచు వారందరు ఒకరితో ఒకరు సహవాసము కలిగియుండాలని బైబిలు బోధించు చున్నది. (1 యోహాను 1:7).

బైబిలులో క్రీస్తు అనుచరులందరు ఐక్యత కలిగి యుండడానికి సూత్రము లున్నవి. అవిదైవిక సూత్రములు - (ఎఫెసీ 4:1-4). ఈ ప్రాథమిక అంశములను ఆదమరచి, వాటిని విసర్జింపజూచేవారనేకులున్నారు. అవేవనగా : శరీరమొక్కటే (అనగా సంఘము ఒక్కటే), ఆత్మయు ఒక్కటే, నిరీక్షణ ఒక్కటే, ప్రభువు ఒక్కడే, విశ్వాసము ఒక్కటే, బాప్తిస్మము ఒక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఈ ఏడింటిలో ఏ ఒక్కదానిని అంగీకరించినా అన్నిటిని అంగీకరించాలి.

మానవ జ్ఞానమును బట్టి క్రైస్తవుడనగా ఎవరో మనం చెప్ప జాలము. దేవుడే దానికి జవాబిచ్చును. ఒకడు క్రైస్తవుడయ్యే రక్షణ సంకల్పాన్ని ఆయన బయలుపర్చారు. క్రీస్తుకు విధేయుడగుట వలన ఒకడు రక్షింప బడును. క్రీస్తును, పరిశుద్ధాత్ముడును అపొస్తలులద్వారా యిచ్చిన రక్షణ షరతులకు ఎవరు విధేయులవుతారో వారు క్రైస్తవులవుతారు.

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడును" అని యేసు చెప్పారు (మార్కు 16:16). "మీరు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందు దురు" అని పేతురు ఆజ్ఞాపించాడు (అపొ.కా. 2:38). లేఖన భాగములు చెప్పుచున్న మారుమనస్సు, బాప్తిస్మము రెండు అవుసరమే.

యేసునందు విశ్వాసముంచితే చాలు అని అనేకులు బోధిస్తారు. లేదా యేసు నీ రక్షకుడని అంగీకరించు అని వారు చెబుతారు. లేదా పాపక్షమాపణ కొరకు ప్రార్థించు అని చెబుతారు. అయినను, యేసు మాటలు మార్చబడవు.

విధేయత చూపుచు యేసునొద్దకు వచ్చినవాడు క్రైస్తవుడు (అపొ.కా. 2:38-41). యేసు ఆజ్ఞలకు లోబడి బాప్తిస్మము పొందగా ప్రభువతనిని ఆయన సంఘముతో చేర్చుకొనును (అపొ.కా. 2:41). క్రొత్త నిబంధన కాలములోను నేడు కూడ రక్షింపబడిన వారెవరు క్రీస్తు సంఘమునకు వెలుపల లేరు. రక్షింపబడిన వారెవరు డినామినేషన్లలో వుండరు. శిశువు ఒక్క కుటుంబ సభ్యుడెట్లవుతాడో, అట్లే ఒకడు తిరిగి జన్మిస్తే అతడు దేవుని కుటుంబమయిన క్రీస్తు సంఘం సభ్యుడవుతాడు.

క్రీస్తు నామమును ధరించువాడు



క్రైస్తవుడు. అతడు క్రైస్తవుడు అనగా క్రీస్తువంటి వాడు, క్రీస్తు యొక్క అనుసరుడై క్రీస్తు రక్షకునిగా, సంఘ స్థాపకునిగా, దాని శిరస్సుగా ఘనపరుస్తాడు. అతడు మానవ కల్పిత నామములను బిరుదులను నిరాకరిస్తాడు. అవి లేఖన విరుద్ధములు. క్రైస్తవుడని పిలువబడుట యుక్తమే (1పేతురు 4:16).

క్రైస్తవుడు క్రీస్తు బోధల కనుగుణంగా జీవిస్తాడు. అతడు పరిపూర్ణుడు కాకపోయినను, అన్ని విషయములలోను అతడు క్రీస్తును అనుకరించుటకు ప్రయత్నిస్తాడు. అతడు ఆరాధనలోను, ప్రార్థనలోను, బైబిలు పఠనములోను ఎడతెగక యుంటాడు. అతడు సంఘములోను, కుటుంబము లోను, తన ఊరిలోను, దేశములోను మంచి పౌరుడుగా యుంటాడు (తీతు 2:11, 12, మత్త 7:12).


క్రైస్తవుడు నమ్మకముగా జీవిస్తాడు. ఒకానొక దినమందు తన యజమాని యైన యేసుక్రీస్తు "భళా, నమ్మకమైన మంచిదాసుడా... నీ యజమానుని సంతోషములో పాలు పొందుమని" తనతో చెప్పు దినము కొరకు నిరీక్షిస్తాడు (మత్త 25:23). "పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియు" అని యేసు చెప్పెను (మత్త 12:50). తండ్రి చిత్తము చొప్పున జరిగించువారందరితో నేడు మనం సహవాసము కలిగియున్నాము (మత్త 7:21).

**-క్లాడ్ గార్డనర్**

# సత్యమా, వెఱ్ఱితనమా?

## (Truth or Madness?)

**- Maxie Boren**



రోమా గవర్నరయిన ఫేస్తు పౌలును వెఱ్ఱివాడని నిందించి నప్పుడు, "పౌలు ఇట్లనెను - మహాఘనత వహించిన ఫేస్తు, నేను వెఱ్ఱివాడను కానుగాని సత్యమును స్వస్థబుద్ధియు గలమాటలనే చెప్పుచున్నాను" (అపొ.కా. 26:25). నిజానికి పౌలు వెఱ్ఱివాడు కాదు, పిచ్చివాడు కాదు గాని అతడు

చెప్పుచున్న సత్యమును నిరాకరించు వారే వెర్రివారు!

నేడు కూడా అట్లేయున్నది, దేవుని యందు విశ్వాసముంచు వారు, బైబిలు దేవుని వాక్యమని నమ్మువారు ఆదికాండములోని దేవుని సృష్టిక్రమ మును నమ్మువారు, విశ్వాసుల ఐక్యతను నమ్మువారు, క్రొత్త నిబంధన రక్షణ మార్గమును నమ్మువారు (రోమా 1:16; మార్కు 16:16; అపో.కా. 2:38), క్రొత్త నిబంధన ప్రకారము నైతిక సద్వర్తనము కలిగి జీవించువారు వెర్రివారని ఈలోకస్థులు తలస్తారు. నిజానికి సత్యాన్ని గ్రహించకయున్న ఈ లోకమే వెర్రిదైయున్నది.

అసత్యాన్ని ఎక్కువమంది అంత తొందరగా ఎందుకు అంగీకరిస్తారో నాకు తెలియదు. అది అట్లు ఎందుకున్నదో నేను గ్రహింపలేకయున్నాను, ప్రతివాడు తన ఆత్మరక్షణార్థమైన సత్యమును తెలిసికొనుటకు ఆసక్తికలిగి యుంటారని నేననుకొంటాను. మరణానంతరము తమ ఆత్మల నిత్య స్థావరమును గూర్చి వారు ఆసక్తి కలిగియుంటారని నేను తలుస్తాను. గాని విచారం యేమంటే అసత్యాన్నే నమ్ముటకు ఈలోకం అంత ఆసక్తి కలిగియున్నది (2 థెస్స 2:1-12 చదువుము).

కావాలంటే ఈ లోకం మనలను వెర్రివారని పిలువనీ యండి, అబద్ధికులు అబద్ధ బోధకులు వారి కిష్టమొచ్చినట్లు వాగ వచ్చును. అయితే సత్యము సత్యమే, యోగ్యమైన మంచి మనస్సు గల వారందరు సత్యాన్ని గ్రహించగలరు. అంగీకరించగలరు. అట్టివారు నీతి కొరకు ఆకలి దప్పికలు గలవారు (మత్తయి 5:6). సంఘము సత్యముకు స్థంభమును దాని ఆధారమును గనుక (I తిమో 3:15), ప్రభువు యొక్క నిజ సంఘము ఎల్లవేళలా సత్యమునే ప్రకటించును. అసత్యముతో అదెన్నడు రాజీపడదు! సత్యము ప్రత్యేకమైనది, ఎల్లవేళలా ప్రత్యేకమైనది.

మానవ కల్పిత జ్ఞానములో యున్న వెర్రితనమును మనము నిరాకరించి దేవుని సత్యవాక్య మునకు ఎల్లవేళలా హత్తుకొని యుండాలి. సత్యవాక్యాన్ని ధైర్యముగా ప్రకటించాలి, ప్రేమతో ప్రకటించాలి!

– మేక్సీ బోరెన్



# శిష్యత్వపు బాధ్యతలు
# (Demands of Discipleship)

**- John Stacy**



గొప్ప బాధ్యతలను కోరుచున్న యుగంలో మనము జీవించు చున్నాము. ఉద్యోగంలోను, స్కూలులోను, గృహం లోను మనము అనేక బాధ్యతలు ఎదుర్కొను చున్నాము. శిష్యత్వపు బాధ్యతలు కూడ యున్నవని క్రైస్తవులు గ్రహించాలి. మనము శిష్యుల మయ్యే హక్కులేక పోయినప్పుడు మన పాపము లకు పరిపూర్ణ బలి అర్పించే బాధ్యతను దేవుడు నెరవేర్చవలసి యుండెను. ఈ బలి I పేతురు 1:19లో వర్ణించబడెను: "అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును నిష్కళంకము నగు గొర్రెపిల్లవంటి క్రీస్తు రక్తము చేత మీరు విమోచింపబడితిరని మీరెరుగుదు గదా".

శిష్యుడు అనగా వెంబడించు వాడు, నేర్చుకొనువాడు. మనం క్రీస్తు యొక్క శిష్యులుగా యుండాలంటే కొన్ని షరతులు నెరవేర్చాలి. వాటిని గూర్చి బైబిలు యేమి చెప్పుచున్నదో చూద్దాం.

మొదటిగా మనం మనుష్యులను పట్టు జాలరులుగా యుండాలి. యేసు పేతురును, అంద్రెయను శిష్యులుగా పిలిచినప్పుడు, "నన్ను వెంబడించుడి, నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులుగా చేతునని" చెప్పెను. నీవు మనుష్యులను పట్టుజాలరిగాయుండ గోరితే నీవు ఉద్యోగస్థుడవే.

రెండవదిగా, శిష్యులుగా యుండ గోరితే మనం క్రీస్తువలె యుండాలి. మత్తయి 10:25లో "శిష్యుడు తన బోధకుని వలెను దాసుడు తన యజమానివలెను ఉండినచాలును" అని యేసు చెప్పారు. నీవు క్రీస్తు వలె యుండుటకు యేమి చేయుచున్నావు?

మూడవదిగా, నీవు శిష్యునిగా యుండగోరితే కొంత ఘర్షణ యుండును. లూకా 14:26లో యేసు, "ఎవడైను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను, అక్కచెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు" అని చెప్పెను. మన కుటుంబ సభ్యుల కంటే క్రీస్తును మనం ఎక్కువ ప్రేమిం చాలి. దీని వలన కొంత ఉద్రిక్తత తప్పక ఉద్భవిస్తాది.

నాల్గవదిగా శిష్యుడు తన సిలువనెత్తుకొనాలి. మత్తయి 10:38లో యేసు, "తన సిలువ నెత్తుకొని నన్ను వెంబడింపని వాడు నాకు పాత్రుడు కాడు. తన ప్రాణము దక్కించుకొనువాడు దాని పోగొట్టు కొనును, గాని నా నిమిత్తము తన ప్రాణము పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనునని" చెప్పెను. మొదటి శతాబ్దములో ఎవడైనను సిలువను మోయుచున్నట్లు అగపడితే వాడు సిలువ వేయబడుటకు కొనిపోబడుచున్నాడని యర్థము! నీవు నీ సిలువను మోస్తే పౌలువలె, "క్రీస్తు యేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువ వేసియున్నారని" చెప్పగలరు (గలతీ 5:24).

ఐదవదిగా శిష్యుడు నేర్చుకొను వాడైయుండాలి. లూకా 11:1లో శిష్యు డొకడు యేసునొద్దకువచ్చి, "ప్రభువా, మాకు ప్రార్థన చేయ నేర్పుమని" అడిగెను. వారు నేర్చుకొనగోరువారు. నాటికి నేటికి ఎంత వ్యత్యాసమో! మరల "మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే, నిజముగా నాకు శిష్యులై యుందురని" యేసుచెప్పెను (యోహాను 8:31).

ఆరవదిగా, శిష్యుడు ఫలించువాడై యుండాలి. యోహాను 15:8 లో యేసు, "మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమ పరచబడును. ఇందు వలన మీరు నా శిష్యులగుదురని" తన శిష్యులకుచెప్పెను.

ఏడవదిగా, శిష్యుడు తన సహోదరులను ప్రేమించును. యోహాను 13:35లో. "మీరు ఒకని యెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దానిని బట్టి మీరు నా శిష్యులని అందరు తెలిసికొందు రని" యేసు చెప్పెను.

అవును శిష్యత్వము యొక్క బాధ్యతలు గొప్పవి. ఈ బాధ్యతలన్నియు తప్పక నెరవేర్చబడాలి. మనం వాటిని నెరవేర్చకపోతే నరక ద్వారములు మనలను ఎన్నటికీ మ్రింగి వేస్తాయి.

– జాన్ స్టేసీ

# నిజమైన స్నేహితుడెవడు ?

## (What is a True Friend?)

**- Mike Benson**



నిజమైన స్నేహితుడెవరు? బైబిలు చెప్పు దిగువ సంగతులను గమనించుము

**అతడు ఎల్లవేళలా నిన్ను ప్రేమించును** : "నిజమైన స్నేహితుడు విడువక ప్రేమించును (సామె 17:17). నిజస్నేహితుడు నిన్ను గూర్చి సమస్తము ఎరుగును, నిన్ను విడువక ప్రేమించును.

**అతడు నిన్ను హత్తుకొని యుండును** : "సహోదరుని కంటెను ఎక్కువగా హత్తి యుండు స్నేహితుడు కలడు" (సామె 18:24). "ఒకని భారము లను ఒకడు భరించి యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి" (గలతీ 6:2).

**నీవు వినవలసిన మాటలు అతడు చెప్పును** : "మేలుకోరి స్నేహితుడు గాయము చేయును. పగవాడు లెక్క లేనన్ని ముద్దులు పెట్టును" (సామె 27:6). సామె 28:20 ; ఎఫెసీ 12:26; I సమూ 23:16 చదువుము.

**తన హృదయాలోచనలను బట్టి నీకు సహాయము చేయును** : "తైలమును అత్తరును హృదయమును సంతోష పరచునట్టు చెలికాని హృదయములో నుండి వచ్చు మధురమైన మాటలు హృదయమును సంతోష పరచును" (సామె 27:9).

నీలోనున్న మంచిని అతడు బయటకు తెచ్చును. "ఇనుముచేత ఇనుము పదును పెట్టబడును. అట్లు ఒకడు తన చెలికానికి వివేకము పుట్టించును" (సామె 27:17). సామె 12:26; I సమూ 23 : 16 చదువుము.

**ఆపదలలో నీతో అతడుండును** : "నీ స్నేహితునైనను, నీ తండ్రి స్నేహితునైనను విడిచి పెట్టకుము. నీకు ఆపద కలిగిన దినమందు నీ సహోదరుని యింటికి వెళ్ళకుము, దూరములో నున్న

సహోదరుని కంటె దగ్గర నున్న పొరుగువాడు వాసి" (సామె 27:10). ఈలోకమంతా విడిచిపెట్టినా, నిజ స్నేహితుడు నిన్ను విడిచిపెట్టడు.

**అతడు ఎల్లప్పుడు నిన్ను ప్రేమించును** : తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టు వానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు, నేను మీ కాజ్ఞాపించు వాటిని చేసిన యెడల మీరు నా స్నేహితులైయుందురు" (యోహాను 15:13-14; రోమా 5:6-10).

**అతడు నిన్ను అంటుకొనియే యుండును** : "నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనయే చెప్పెనుగదా" (హెబ్రీ 13:5; లూకా 7:34).

**నీవేమి వినవలెనో అతడు చెప్పును:** "దాసుడు తన యజమానుడు చేయు దానిని ఎరుగడు గనుక ఇక మిమ్మును దాసులని పిలువక స్నేహితులని పిలుచుచున్నాను, ఎందుకనగా నేను నా తండ్రి వలన వినిన సంగతులన్నిటిని మీకు తెలియజేసితిని" (యోహాను 15:15; యోహాను 8:32; 2 పేతురు 1:3; 2 తిమో 3:16-17; నిర్గ 33:11).

**అతడు తన ఆలోచనను నీకు తెలియజేయును** : "మీలో ఎవనికైనను జ్ఞానము కొదువుగా ఉన్నయెడల అతడు దేవుని నడుగవలెను. అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికి ధారాళముగా దయజేయువాడు" (యాకోబు 1:5).

**అతడు నీలోనున్న మంచిని బయటికి తెచ్చును** : "నన్ను బలపరచు వాని యందే నేను సమస్తము చేయగలను" (ఫిలిప్పీ 4:13; యోహాను 15:5).

**అవుసరం వచ్చినప్పుడల్లా అతడు నీ యొద్దనుండును** : "ప్రయాసపడి భారముమోసి కొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును, నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నాకాడియెత్తు కొని నా యొద్ద నేర్చుకొనుడి, అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి" (మత్త 11:28-30; లూకా 15:4).


ఒక మంచి మిత్రుడు వచ్చినీ తలపుతట్టిన యెడల నీవేమిచేతువు? నీ హృదయమనే తలుపు దగ్గర యేసు తట్టుచున్నారు (ప్రక 3:20). వెంటనే తలుపు తెరచి ఆయనను నీహృదయములోనికి ఆహ్వానించవా? ఆయన స్నేహితునిగా నీవు కాగలవా?

– మైక్ బెన్సన్

# బాప్తిస్మము - సిలువపై నున్న దొంగ

## (Baptism and the Thief on the Cross)

- A.L. Franks



"యేసు సిలువపై నున్న దొంగను రక్షించారు గనుక బాప్తిస్మము ప్రాముఖ్యము కాదు" అని కొందరు వాదిస్తారు. సిలువపై చనిపోవు చున్న దొంగ యొకడు ప్రక్కనే యుండి చనిపోవుచున్న దేవుని కుమారుని చూచి, "యేసూ, నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసి కొనుమని" వేడుకొనెను. అందుకాయన వానితో – నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను" (లూకా 23:42-43).

ఆ దొంగకు యేసు బాప్తిస్మమును గూర్చియేమీ ఇక్కడ చెప్పలేదు. గాని ఆరోజే అతడు యేసుతో కూడ పరదైసులో యుండునని చెప్పెను. బాప్తిస్మము యొక్క అవుసరతను నిరాకరించు అనేకులు. "యేసు బాప్తిస్మము పొందని ఆ దొంగను రక్షించారు గనుక, బాప్తిస్మము పొందకుండా మనము రక్షించబడగల మని" వాదించుదురు.

**దానికి జవాబు :** బాప్తిస్మము పొందకుండా రక్షింపబడిన ఆ దొంగ యొక్క సంఘటన నేటి పాపులకు ఏవిధముగను వర్తించదు. ఆ దొంగ మోషే యుగములో జీవించి, మరణించాడు. అయితే మొదటి శతాబ్దము నుండి జీవించి మరణించిన వారందరు క్రీస్తుయొక్క నిబంధనకు బద్ధులై యున్నారు. ఆ క్రొత్తనిబంధన పాప క్షమాపణ కొరకు, రక్షింపబడుట కొరకు బాప్తిస్మము పొందవలెనని చెప్పుచున్నది. (అపో.కా. 2:38: మార్కు 16:16).

**ఈ క్రొత్త ఆజ్ఞ యేసు మరణించిన తర్వాత అమలులోనికి వచ్చెను :** "మరణ శాసనమెక్కడ వుండునో అక్కడ మరణ శాసనము వ్రాసిన వాని మరణము అవశ్యము" (హెబ్రీ 9:15-17). యిది నేటికిని వాస్తవమై యున్నది.

మొదటి శతాబ్దము తరువాత జీవించిన వారందరు క్రొత్త నిబంధన కాలములో యున్నారు. యేసు భూమి మీద యుండగా ఆయన జీవించి యుండగా పాపములు క్షమించే అధికారము కలిగియున్నారు. బేషరతుగా ఆయన కొందరిపాపములు క్షమించారు. ఏలయనగా అప్పటికింకా ఆయన జీవించే యున్నారు (మత్తయి 9:6). ఆయన జీవించియుండగా ఆయన క్రొత్త నిబంధన అమలులోనికి రాలేదు. అందువలన ఆయన ఆ దొంగ యొక్క పాపములు క్షమించెను.

గాని యిప్పుడది మారి పోయినది. క్రీస్తు యొక్క క్రొత్త నిబంధన ప్రకారము పాపియైన వాడు యేసు క్రీస్తునందు విశ్వాసముంచి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది ఆయన ఆజ్ఞలకు లోబడితేనే గాని పాపక్షమాపణ, రక్షణ పొంద లేదు, (అపో.కా. 22:16; I పేతురు 3:21; అపో.కా. 2:38, మార్కు 16:16).


- ఎ.యల్. ఫ్రాంక్స్



# రొట్టెవలన మాత్రమే కాదు!

## (Not by Bread Alone!)

- Perry N. Hall



అపవాది యేసును శోధించినప్పుడు, "మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాట వలనను జీవించునని' వ్రాయబడి యున్నదని వానికి జవాబిచ్చెను. (మత్తయి 4:4). యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నలుబది దినములు ఉపవాసముండెను. తదుపరి ఆయన మిక్కిలి ఆకలిగొనగా అపవాది వచ్చి "నీవు దేవుని కుమారుడవైతే ఈ రాళ్ళను రొట్టెలగునట్లు ఆజ్ఞాపించుమని శోధించెను. ఆ శోధనకు బదులుగా యేసుపై రీతిగా జవాబిచ్చెను.

యేసు యొక్క మనస్సులో అపవాది అనుమానము నాటుటకు ప్రయత్నించెను. ఆయన శరీర రీతిగా బలహీనుడై యుండెను. ఆ తరుణమును అపవాది తన కొరకు వినియోగించుకొన


ప్రయత్నించాడు. ఏదెను వనము నుండియు కూడా అపవాది సంశయము అనే ఈ అస్త్రమును వినియోగించుచునే యున్నాడు. "దేవుడు అట్లు చెప్పెనా?" యని సంశయము రేకెత్తించ ప్రయత్నిస్తునేయున్నాడు. దేవుని సత్యములను గూర్చి మన మనస్సులో అనుమానము రేకెత్తించుటకే వాడు ఎల్లప్పుడు ప్రయత్నిస్తుయుంటాడు. గనుక మనము వానిని ఎదిరించాలి. అప్పుడు వాడు మన యొద్ద నుండి పారిపోవును (యాకోబు 4:7).

మానవుని కున్న తీవ్రమైన కోరికలలో ఆకలి ఒకటి. అతడు జీవించాలంటే రొట్టె అవసరము. అపవాదికి జవాబిచ్చుచు యేసు దీనిని గుర్తించారు. అయితే రొట్టెకంటె ముఖ్యమైనవి యున్నాయని కూడా ఆయన ఎరుగును. దేవునితో మన సంబంధముకు అపవాదిపై విజయముకు "అని వ్రాయబడి యున్న దనునదియే" జవాబు. యేసు అపవాదిని ఆత్మ యొక్క ఖడ్గముతో నేరుగా ఎదుర్కొన్నారు. మనము కూడా అట్లే చేయాలి. మన హృదయాలు తలంపులు దేవుని వాక్యముతో నింపబడాలి. "యెహోవా యిట్లు పలుకుచున్నారు" అనే మాటలు మనం ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి.

మన హృదయములలో దాచబడిన వాక్యము పాపము చేయకుండా మనలను కాపాడును. అపవాదిని మనుష్యుడు రొట్టె వలన మాత్రమే జీవించదు అని చెబుతు ఎదిరించాలి. దేవుని నోట నుండి వచ్చు ప్రతిమాట ప్రకారము మనము జీవిస్తుయుంటే సాతానును సులభముగా ఓడించగలము.

అందువలననే మన పెద్దలు, బోధకులు, సువార్తికులు మనం అనుదినము వాక్యమును చదువాలి అని మనకు గుర్తుచేస్తుయుంటారు. దేవుని వాక్యమే మనకు ఆత్మయు జీవమునై యున్నది. మనం కేవలం ఈ లోక సంబంధ ఆహారమునే కాంక్షించితే, మన ప్రాణమును పోగొట్టుకొంటాము. మనం ఆయన యిచ్చు జీవాహారమును భుజించితే ఎన్నడు ఆకలి గొనము, నిత్యము జీవించగలము (యోహాను 6:35, 50–51)

– పెర్రీ హోల్



# వెలుగులో నడుచుట
## ( Walking in the Light)

**- Dean Fugett**

" అయితే ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము, అప్పుడు ఆయన కుమారుడైన యేసురక్తము ప్రతిపాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును" (I యోహాను 1:7).

**వెలుగులో నడుచుట ప్రాముఖ్యము:** మనము వెలుగులో నడువని యెడల దేవునితో సహవాసము కలిగియుండ లేము. దేవునితో సహవాసము కలిగిన వారమని చెబుతు మనం చీకటిలో నడచిన యెడల మనము అబద్ధికులకుని యోహాను దాని ముందు వచనములో చెప్పి యున్నాడు, తదుపరి అపొస్తలులు దేవునితోను యేసు క్రీస్తుతోను సహవాసము కలిగియున్నారని అతడు చెప్పాడు. సహోదరులు అపోస్తలుల తోను, ప్రభువుతోను సహవాసము కలిగియుండ గల్గునట్లు అతడీ సంగతు లను వ్రాయుచున్నానని తెలియజేసాడు. అయితే ఆ సహవాసము "వెలుగులో నడిస్తేనే" సాధ్యమగును.

**వెలుగులోనడుచుట సాధ్యమే:** యోహాను నా చిన్న పిల్లలారా, అపొస్తలులు వెలుగులో నడుచు చున్నారు, వారు అపొస్తలుల మాదిరి ననుసరించాలని యోహాను చెప్పు చున్నాడు. నిజానికి వారు వెలుగులో నడుచుకొనకపోతే వారికున్న సహవాసమును కొనసాగించు కొనలేరు, వారు వెలుగులో నడుచు చుండిన యెడల, మనము కూడ వెలుగులో నడుచుకొనగలము, వారితో సహవాసము కలిగి యుండగలము, యిది యోహాను యొక్కకోరిక.


**వెలుగులో నడుచుట అంటే, పాపము లేకుండ జీవించుటయని అర్థము కాదు:** "మనము పాపము లేని వారమని చెప్పుకొనిన యెడల మనలను మనమే మోసపుచ్చు కొందుము, మరియు మనలో సత్యముండదు" అని యోహాను చెప్పాడు (I యోహాను 1:8). మనము పాపముచేయలేదని చెప్పుకొనిన యెడల దేవుని అబద్ధికునిగా చేయుదుమని తదుపరి అతడు చెప్పాడు, మరియు ఆయన వాక్యము మనలో ఉండదు.

ఆలేఖన భాగమును మనం జాగ్రత్తగా గమనించితే మనము వెలుగులో నడుచుచుండగా మనము అన్యోన్య సహవాసము కలిగి యుందుము, మరియు దేవునితోను ఆయన కుమారుడైన క్రీస్తుతోను సహవాసము కలిగి యుందుము. మరియు వెలుగులో నడుచునంత కాలము యేసు రక్తము మనలను ప్రతిపాపము నుండి పవిత్రులనుగా చేయును.

**వెలుగులో నడుచుటయనగా పాపములో కొనసాగుటయని అర్థము కాదు :** యోహాను క్రైస్తవులకు వ్రాయుచు, "మనము మన పాపములను ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయునని" చెప్పాడు (I యోహాను 1:9). ఎంత గొప్ప నిర్ధారణయో! తరువాతి వచనములలో మనము పాపము చేసిన యెడల నీతి మంతుడైన యేసుక్రీస్తుఅను ఉత్తరవాది మనకున్నాడు అని యోహాను చెప్పుచున్నాడు (I యోహాను 2:1). దేవుని నోటినుండి వచ్చిన ప్రతి మాటను మనము అనుసరించు చున్నట్లయితే, "కృప విస్తరించునట్లు మనము పాపములో నిలిచి యుందుమా?" అను పౌలు యొక్క ప్రశ్నను మనం జ్ఞాపకము చేసికొందుము. మనము పాపములో నిలిచియుండము.

**వెలుగులో నడచుటయనగా నేమి? :** వెలుగులో నడుచుటయనగా క్రీస్తు జీవితమును జీవించుట. పవిత్ర హృదయము కలిగి దేవుని కొరకు జీవించుట. ఈ జీవితానంతరం ఆయనతో కూడ నిత్య సహవాసములో జీవించుట ప్రభువు అనుగ్రహించు తరుణములను సద్వినియోగము చేసికొనుచు నిత్య జీవితముకొర్కై జీవించుట, ఆయన ఉపదేశములను పాటించుచు ఆయన మార్గములో నడుచుట!

**-డీన్ ఫ్లూజెట్**




# నమ్మకమైన దేవుని బిడ్డలు
## (God's Faithful Children)

- Dale Grissom



"యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువ గలది" (కీర్తన 116:15). కీర్తనల గ్రంథములోని ఈ వచనము మరణించిన అనేకమంది క్రైస్తవుల గూర్చి మనలను ఆలోచింప జేయుచున్నది. వైద్యరంగములో మానవులు ఎంతో పురోభివృద్ధిని సాధించినా, మరణం అందరికీ సంభవిస్తాదని మనం ఎరుగుదుము. మనం ఎంత ఖచ్చితముగా జన్మించామో, అంతే ఖచ్చితముగా మరణిస్తాము. ప్రభువు మరల వచ్చేసరికి మనలో ఎవరైనా బ్రతికి యుంటేతప్ప, అందరం మరణించుట తథ్యము. ఏలయనగా "మనుష్యులు ఒక్కసారే మృతి బొందవలెనని నిర్ణయింపబడెను. ఆ తరువాత తీర్పు సంభవించును" (హెబ్రీ 9:27). నమ్మకమైన దేవుని బిడ్డలు దేవునితో యుండుటకు నిత్యగృహమునకు అప్పుడు పోవుదురు.



సృష్టి ఆరంభములోనే మానవునికి రక్షకుడు అవసరం అని దేవుడు గుర్తించారు. గనుక ఆయన సంకల్పము చొప్పున సమయం ఆసన్నమైనప్పుడు దేవుడు తన ఏకైక కుమారుని ఈ లోక రక్షకునిగా పంపించెను. పాపములేని వాడు గనుక యేసు పరిపూర్ణ బలియాగ మయ్యారు.

రక్షణ సువార్తకు లోబడు వారందరి పాపములను ఆయన రక్తము నిర్మూలించును. మరియు ఆయనకు నమ్మకముగా యున్నవారిని ఆయన రక్తము పాపములనుండి కడుగుచు యుండును గనుక క్రీస్తు సంఘ సభ్యులుగా యున్నందున మనం ఆయనకు ఎంతో కృతజ్ఞత కలిగి యుండాలి. ఆయన వాగ్దానము చేసిన నిత్య జీవము కొరకు కూడ కృతజ్ఞత కలిగి యుండాలి (ప్రకటన 2:10).

నమ్మకమైన దేవుని బిడ్డలు పరలోకంలో అనుభవించే నిత్య శాంతిని ప్రకటన 21:4 ఇట్లు వర్ణించుచున్నది: "ఆయనవారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచి వేయును. మరణము ఇక ఉండదు. దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు. మొదటిసంగతులు గతించి పోయెను". పరలోకము చాలా ఆశ్చర్యకరమైనది. మనం సంతోషముతోను, శాంతితోను నిత్యము నింపబడియుందుము. నమ్మకమైన దేవుని బిడ్డలకు ఈ వాగ్దానం ఎంత ఆశ్చర్యకరమైనదో!!

– డేల్‌గ్రిసమ్

# మనము చింతించుచున్నామా?
## (Do We Care?)

**- Bill Dillon**

ఒక వీధిమూలలో కొంత మంది పిల్లలు ఏడుస్తు యున్నారు. ఒక మనుష్యుడు వచ్చి వారెందుకు ఏడుస్తున్నారో తెలిసికొన గోరాడు. అందులో చిన్న పిల్ల వాడొకడు "బిల్లీ కడుపులో నొప్పి వచ్చుచున్నదని" చెప్పాడు. చిన్న పిల్లల యొక్క జాలి గల మనస్సుకు యిది ఎంత గొప్ప ఉదాహరణో! ఈ లోకంలో ఎక్కడ దుఃఖము బాధయున్నదో, ఎక్కడ ఆత్మీయ అంధకారము, నిస్పృహ యున్నవో దేవుని ప్రజలు అక్కడ తమ చేతులుచాపి దయచూపించాలి.


ప్రయాసపడి భారము మోసికొను చున్న సమస్తమైన వారలారా, నా యొద్దకురండి, నేను మీకు విశ్రాంతి నిత్తునని" చెప్పినవాడు జాలిగల యేసే. మరల, " నా యొద్దకు వచ్చువానిని నేనెంత మాత్రము త్రోసివేయనని ఆయనే చెప్పెను (యోహాను 6:37).

క్రీస్తు సంఘములోని ఒక సభ్యుడు బాధపడుచుయుంటే, అందరు బాధపడాలి. క్రీస్తు శరీరము లోని అవయవముల వలె ఒకదాని నొకటి పరామర్శించవలెను (I కొరింథీ 12:25). ఒకరి యెడల ఒకరు ఉదాసీనత కలిగి నులివెచ్చగా యుంటే, ప్రభువు యెడల కూడ ఉదాసీనత కలిగి నులివెచ్చగా యున్నట్లేయగును (మత్తయి 25:40).

నీ చింతించే వలయము ఎంత విస్తీర్ణము గలది? నీకు, నీ కుటుంబ మునకేనా! ఇంకా కొద్దిమందికా? అయితే క్రీస్తు ఎవరి కొరకు చనిపో యెనో వారందరినీ నీ చింత వలయ ములో చేర్చుకొన వచ్చునుగదా?.

ఈ లోకస్థులకు యేసు యొక్క కరుణ, దయార్ధలక్షణములు ఆకర్ష ణగా కనబడ్తాయి. ఆయన యందు విశ్వాసముంచని వారు సయితము ఆయనలో ఈ లక్షణము చూతురు. దేవుని ప్రజలలో అదే లక్షణము అనేక వేలమందిని ఆయనవైపు ఆకర్షించును. అనేకులు సత్యమును గూర్చి తమ హృదయములను విప్పుదురు. మనము చింతించు చున్నామా?


**- బిల్ డిల్లాన్**



# నీకు నీవే నిశ్చయించుకో

## (Choose for Yourself)

**- Loy Mitchell**



"యెహోవాను సేవించుట మీ దృష్టికి కీడని తోచిన యెడల మీరు ఎవనిసేవించెదరో, నది అద్దరిని మీ పితరులు సేవించిన దేవతలను సేవింతురో అమోరీయుల దేశమున మీరు నివసించుచున్నారే వారి దేవతలను సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి; మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము" (యెహోషువ 24:15).

**మానవునికి ఎంచుకొనే శక్తి యున్నది :** మానవుని దేవుడు అట్లు

సృష్టించారు. అతడొక మర యంత్రము కాదు గాని మంచినిగాని చెడుగనుగాని చేయుటకు నిశ్చయించుకొన గలడు. తానెట్లు జీవించగోరునో దానిని మానవుడు ఎంచుకొనవచ్చును. యెహోషువ తన దినముల అంతమందు, ప్రజల కున్న ఎంపిక శక్తిని గూర్చి జ్ఞాపకము చేసాడు. మానవుడు చేయు ప్రతి నిర్ణయమునకు కొన్ని పర్యవసానములు లేక దీవెన లుంటాయని అతడు తెలిసికొన వలెను. పాపము చేయుటకు మానవుడు ఎంచుకొంటే, పాపము వలన వచ్చు జీతము మరణము. గాని మానవుడు యేసును ఎంచుకొంటే, దానికి నిత్యజీవము కలదు.

**ఆ ఎంపిక ఈనాడే చేయవలెను :** "ఏదో ఒక రోజున నేను క్రైస్తవుడ నవుతానని" కొందరు చెబుతారు. "ఏదో ఒక రోజున నేను మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందుతాను'' అని మరికొందరు చెబుతారు. యేసును నీవు ఈరోజు ఎంచుకొనకపోతే, వేరే ఒక దేవునికి సేవచేయుటకు నీవు ఎంచు కున్నావు. యేసును వెంబడించని వారందరు వేరే ఇంకొకని వెంబడించు చున్నారు. మనము లేచు ప్రతిదినము, ఒక నిర్ణయం తీసికొంటాము. ఈ రోజు నీ వెవరిని వెంబడిస్తావు? మారు మానస్సు పొందువారందరికీ ఈ నాడే రక్షణ దినము!

**యెహోషువ మంచి నిర్ణయాన్ని గైకొన్నాడు :** తానును తన యింటి వారును యెహోవాను సేవింతురని చెప్పాడు. అతడు ధైర్యము గలవాడు. విశ్వాసముగలవాడు. యెహోవాయే సజీవుడైన ఏకైక దేవుడని యెహోషువా ఎరుగును. ఈ దేవుడు వారిని ఐగుప్తు బానిసత్వము నుండి విమోచించారు. తాను ఎంచుకొన్న దేవుడు వారిని అరణ్యములో నలుబది సంవత్సరములు పోషించాడు. ఈ దేవుడే వారిని పాలు తేనెలు ప్రవహించు దేశమునకు నడిపించినవాడు. దేవుడు వారిని పోషించి సంరక్షించాడు.

**నీవు ఈ రోజు ఒక నిర్ణయమునకు రావాలి :** నీవు ధనాన్ని, సుఖాన్ని, విలాసాన్ని సేవిస్తావా? నీవు ఈలోక సృష్టికర్త యైన నిజదేవుని సేవిస్తావా? ఈరోజే యేసుక్రీస్తును నీవు ఎంచుకో వాలని హెచ్చరించుచున్నాను. ఆయన యందు విశ్వాసముంచుము. పాపముల విషయమై మారుమనస్సు పొంది, బాప్తిస్మము పొందుము (అపొ. కా. 2:38; 3:19). నీవాయన విశ్వాసములో నుండి తొలగిపోయిన యెడల ఈరోజే మారుమనస్సు పొంది క్షమాపణ కొరకు ప్రార్థించుము. (అపొ.కా. 8:22). ఆయన యొద్దకు తిరిగివచ్చి ఆయనను సేవించుము నీవు దీవించబడ్తావు!!

**– లోయ్ మిచెల్**

# మా దినములు లెక్కించుట మాకు నేర్పుము

## ( Teach us to Number our Days)

- W. A. Holley



"మాకు జ్ఞాన హృదయము కలుగునట్లుగా చేయుము. మా దినములు లెక్కించుట మాకు నేర్పుము" (కీర్తన 90 :12). దేవుని వాక్యపు వెలుగులో మాత్రమే ఈ జీవితము యొక్క పరమార్థము గ్రహించుకో గలము (యుదా : 3; 2 పేతురు 1:3; 2 తిమో 3:15-17).

"యెహోవా, నా అంతము ఎట్లుండునది, నా దినముల ప్రమాణము ఎంతైనది నాకు తెలుపుము. నా ఆయువు ఎంత అల్పమైనదో నేను తెలిసి కొనగోరుచున్నాను" అని కీర్తన 39:4లో చెప్పబడినది. మానవుడు తన జీవితము ఎంత అల్పమైనది, స్వల్పమైనది త్వరలో తెలిసికొనును (హెబ్రీ 9:27). మానవుని జీవితము గడ్డి పువ్వువలె యున్నది. అప్పుడే వికసించును, అంతలోనే వాడిపో వును ( 1 పేతురు 1:24-25).

ఈ భూమిమీద నీవు ఎంతకాలము నుండి యున్నావు? 20 సంవత్సరములా, 30 సంవత్సర ములా? 40 లేదా 50? 60, 70, 80 సంవత్సరములా? నీకు ఇంకెన్ని సంవత్సరములు మిగిలి యున్నవి? వాటిని జ్ఞానముతో వాడుకొ నుము.

ఆదాముహవ్వలు అందమైన ఏదెనులో యుంచబడిరి. వారెన్నడు అబద్ధాన్ని వింటామని, దానిని నమ్ముతామని, దానికి లోబడుదుమని తలంచలేదు. తత్ఫలితముగా వారు ఏదెను నుండి బయటకు త్రోలివేయ బడుదుమని ఎన్నడు తలంచలేదు (ఆది. కా 3). ఒకడు మరల జీవవృక్ష ఫలమును తిని నిత్యము జీవించాలనుకొంటే అతడు దేవుని సత్యమును వినవలెను, దానిని విశ్వసించవలెను, దానికి లోబడవలెను.

(రోమా 10 : 16-17; హెబ్రీ 5:8-9; I పేతురు 1:22-25). జీవవృక్షము ఇప్పుడు పరలోక మందున్నది (ఆది. కా 2:9; ప్రక 2:7; 22:1-14). సువార్తకు విధేయులై పరలోకములో ప్రవేశించిన వారే ఆ జీవవృక్ష ఫలమును భుజించుట కర్హులు.

జలప్రళయమునకు ముందున్న ప్రజల హృదయ తలంపు లన్నియు కేవలము చెడ్డవి గనుక వారు ఆ జలప్రళయములో నశించిపోయిరి (ఆది.కా. 6,7 అధ్యా). తమ దినములు లెక్కించుట వారు నేర్చుకోలేదు. నోవహు, అతని కుటుంబము వాటిని లెక్కించుట నేర్చుకొన్నారు, రక్షింపబడ్డారు (II పేతురు 2:5; I పేతురు 3: 20-21).

కోరహు, దాతాను, అబీరాము అనువారు తమ దినములు లెక్కించుటలో విఫలమయ్యారు. మరియు దైవ వ్యతిరేకులుగా తయారైన 250 మంది రాకుమారులు కూడా వారితో ఏకమై నాశనమయ్యారు (సంఖ్యా 16:1-35). వారు పాపము చేసి తమప్రాణములకు ముప్పు తెచ్చుకొన్నారు (38వ).

యెహోవా తమకాజ్ఞాపింపని వేరొక అగ్నిని నాదాబు, అబీహులు ఆయన సన్నిధికి తేగా యెహోవా సన్నిధి నుండి అగ్నిబయలు దేరివారిని కాల్చివేసెను (లేవీ 10:1-2; లేవీ 16:12).

అననీయ సప్పీరాలు తాముదేవుని కిచ్చు కానుక విషయములో తమ బాధ్యతను మరచి అబద్ధమాడినందున వారును నశించిరి (అపో.కా. 5:1-11). గొప్ప భవిష్యత్తు కలిగియుండ వలసిన ఇస్కరియోతు యూదా తన దినముల సంఖ్యను సరిగ లెక్కించలేనందున ఆత్మహత్య చేసికొని దౌర్భాగ్య రీతిగ మరణము నొందెను (మత్త 27:3-10; అపో. కా. 1:17-20).

**తమ దినములను సరిగ లెక్కించిన కొందరు :**

విశ్వాసము వలన హేబెలు దేవుని వాక్యమును బట్టి శ్రేష్టమైన బలిని అర్పించెను (ఆదికా 4:1-13; హెబ్రీ 11:4; రోమా 10:17) .ఈ రీతిగా సర్వశక్తుడైన దేవునికి తన జీవితము సమర్పించెను.

దావీదు కొన్ని ఘోరపాపములు చేసినను (2 సమూ 11:2-27) తానుపాపము చేసినట్లు ఒప్పుకొన్నాడు. వాటి విషయమై మారు మనస్సు పొందాడు (కీర్త 51:10-13). సొలొమోను తన పాపముల విషయమై బహుశ మారుమనస్సు పొందియుండ లేదు. అందువలన విశ్వాస వీరుల పట్టికలో అతని పేరు కనబడదు. మారు మనస్సు పొందని పాపములు క్షమించ బడవు (లూకా 13:3).

తన జీవిత యదార్థ భావమేమిటో పౌలు ఎరిగి యుండెను. అతడు

క్రైస్తవుడగుటకు హెబ్రీ స్నేహితులను, సహచరులను వాటి సంబంధమైన లాభము లన్నిటిని వదులుకొనెను (ఫిలిప్పీ 3:4; గలతీ 1: 11-17; అపొ.కా. 26:19). అతడెన్నడు వెను దిరగలేదు. అతని విశ్వాసము, విధేయత జీవితాంతము వరకు కొనసాగెను (2 తిమో 4: 6-8).

**నీ దినముల సంఖ్య లెక్కించుట యెట్లు?**

రోమా 8:28 ని కంఠస్థము చేయుము. తరుచు దానిని వినియోగించుము: "దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము".

సత్యము కొరకు, నీతి కొరకు పోరాడుచు యుండుము. నిరుత్సాహము బట్టి వెనుదీయకు. అందరు నిరుత్సాహపడగా "దావీదు తన దేవుడైన యెహోవాను బట్టి ధైర్యము తెచ్చుకొనెను" ( I సమూ 30:6). పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. "ఎటుబోయినను శ్రమపడుచున్నను, ఇరికింపబడువారము కాము; తరుమబడుచున్నను దిక్కులేని వారము కాము, అపాయములో ఉన్నను కేవలము ఉపాయములేని వారము కాము; పడద్రోయ బడినను నశించువారము కాము" (2 కొరింథీ 4:8-9). మనం ఒక్కొసారి పడిపోవచ్చును గాని మరల మరల లేచుదుము!!

నీవిజయమును ఎన్నడు ఈ లోక పరిమాణములతో కొలువవద్దు. ఈ లోకంలో సమస్తము ధనసంపత్తిని బట్టియే కొలుచుట జరుగును. అయితే ఒకని ధన సమృద్ధి అతని జీవముకు మూలము కాదని యేసు బోధించారు (లూకా 12:13-21). ధనాశ సమస్తకీడులకు మూలము ( I తిమో 6 : 6-11, 17-19). ఈలోకం అంతటి కంటె నీ ఆత్మ ప్రశస్తమైనది (మత్త 16:26). పరలోకంలో దాచిన ధనమే నిజమైన ధనము (మత్త 6: 19-21).

ఈ నాటికే జీవించుట నేర్చుకో. నిన్న శాశ్వతముగా గతించి పోయినది. "కాబట్టి మీరు మొదట ఆయన రాజ్యమును నీతిని వెదకుడి అప్పుడవన్నియు మీకు అనుగ్రహించబడును, రేపటిని గూర్చి చింతింపకుడి; రేపటి దినము దాని సంగతులను గూర్చి చింతించును. ఏనాటికీడు ఆనాటికే చాలును" (మత్తయి 6: 33-34).

అన్నిటి కంటె ముఖ్యముగా, దేవునిపై ఆధారపడుము. క్రైస్తవుడవై ఆయన సేవచేయుము. బైబిలును ప్రతిరోజు చదువుము. తరుచు ప్రార్థించు. దేవుడు నీకు సహాయం చేయునుగాక!

– W.A. హోలీ

# అధికారులకు లోబడియుండుట

## (Submission to Governing Authority)

- Wayne Barrier



ఇహపరములయందు యేసుక్రీస్తు సంపూర్ణాధికారము కలిగి యున్నారని క్రైస్తవులు బాగుగా ఎరుగుదురు. యేసు తన శిష్యుల యొద్దకు వచ్చి "పరలోక మందును భూమి మీదను నాకు సర్వాధికార మియ్యబడి యున్నది" యని చెప్పెను (మత్తయి 28:18). యేసు మన ప్రభువు, రాజునై యున్నారు ( I తిమో 6 :15), మన రక్షకుడు (తీతు 2:13), మన ఉత్తరవాది (I యోహాను 2 :1), మన విమోచకుడు (ఎఫెసీ 1:7), మన సహోదరుడు (రోమా 8:17), మరియు మన నిరీక్షణ ( I తిమోతి 1:1). మనము యేసుకు సంపూర్తిగ నిత్యము రుణస్థులమై యున్నాము. మరియు ఆయన నుండి దీవెనలు పొందవలెనంటే మనము ఆయనకు సంపూర్తిగ లోబడియుండాలి. క్రీస్తురాజ్యము ఈ లోకసంబంధ మైనదికాదు. అది ఆత్మీయ రాజ్యము.

అయితే ఈ లోక సంబంధమైన అధికారము, ప్రభుత్వము సంగతి యేమిటి? మానవుల నియమముల

యెడల మనం ఎట్టి స్వభాముకలిగి యుండాలి? రోమా 13:1–7లో అపొ. పౌలు ఇట్లు హెచ్చరించాడు "ప్రతి వాడును పై అధికారులకు లోబడి యుండవలెను. ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడి యున్నవి. కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించు చున్నాడు; ఎదిరించువారు తమ మీదికి తామే శిక్ష తెచ్చుకొందురు. ప్రభుత్వము చేయువారు చెడ్డకార్యములకే గాని మంచి కార్యములకు భయంకరులు కారు; నీకు మేలు కలుగుటకు అధికారులు దేవుని పరిచారకులు; వారికి భయపడక ఉండగోరితివా, మేలు చేయుము. అప్పుడు వారిచేత మెప్పుపొందుదువు. నీవు చెడ్డది చేసిన యెడల భయపడుము. వారు ఊరకయే ఖడ్గము ధరింపరు; కీడుచేయు వాని మీద ఆగ్రహము చూపుటకై వారు ప్రతికారము చేయు దేవుని పరిచారకులు. కాబట్టి ఆగ్రహమును బట్టి కాక మనస్సాక్షిని బట్టియు లోబడి యుండుట అవశ్యము. ఏలయనగా వారు దేవుని సేవకులై యుండి యెల్లప్పుడు ఈ సేవ యందే పని కలిగి యుందురు. ఇందుకేగదా మీరు పన్ను కూడా చెల్లించుచున్నారు? కాబట్టి యెవనికి పన్నో వానికి పన్నును, ఎవనికి సుంకమోవానికి సుంకమును చెల్లించుడి. ఎవని యెడల భయము ముండవలెనో వాని యెడల భయమును ఎవని యెడల సన్మానముండవలెనో వాని యెడల సన్మానమును కలిగియుండుడి. అందరికిని వారి వారి రుణములను తీర్చుడి".

ప్రపంచమందంతటా అనేక జనాంగములను పాలించు నిమిత్తము ప్రభుత్వము లున్నవి. ప్రభుత్వములు వేర్వేరు విధములుగ యుండ వచ్చును. కొందరు నిరంకుశ పాలకులు, కొందరు ప్రజా స్వామ్యపాలకులు. ప్రభుత్వములతో సంప్రదించు నప్పుడు క్రైస్తవులు జాగ్రత్త వహించవలెను. మనమేమి చేయవలెను? మేలు చేయవలెను, పన్ను చెల్లించవలెను, ఎవరికి సన్మానమో వారిని సన్మానించ వలెను. ఎవరికి భయపడవలెనో వారికి భయపడవలెను. నమ్మకమైన క్రైస్తవులుగా యుండవలెను. దేవుడే మనలను సంరక్షిం చును. ఆయన చిత్తము జరిగించుట కొరకు ఆయన మానవుల ప్రభుత్వము లను వినియోగించును.

చెడ్డ ప్రభుత్వముల సంగతి యేమిటి? దేవుడే వాటిని చూచుకొం టారు. మనం మాత్రం మేలు చేయుట యందును, నమ్మకముగా యుండుట కును కొనసాగాలి. చెడును చేయువారు భయపడుదురు వారు దేవుని వాక్యము ప్రకారము ఫలితమొందుదురు. ఈ విషయాలలో మనం యేమీచేయ




నక్కర్లేదు, ఆందోళనచెందనవసరం లేదు. అనైతిక చర్యలను, అక్రమ క్రియలను ప్రోత్సహించు ప్రభుత్వముల సంగతి యేమిటి? మరల, సమస్తము దేవుని చేతిలో యున్నది. దుష్టప్రభుత్వములను, వారికి సపోర్టు చేయువారిని ఆయన తప్పక తీర్పుతీర్చును. నీ దేశ చట్టములను గౌరవించుము, పన్ను చెల్లించుము, మేలు చేయుము. తన ప్రజలందరిని ఆయన దీవించును, సంరక్షించును. దుష్ట ప్రభుత్వాన్ని సపోర్టు చేసే క్రైస్తవుని సంగతి యేమిటి? దేవుడు నీతిమంతులను దీవించి, దుష్టులను శిక్షించును. మనం ఓరిమికలిగి యుండాలని హెచ్చరింప బడ్డాము.

దేవుడు సొలోమోనుకు తన ప్రభుత్వము విషయమై యిచ్చిన హెచ్చరిక లను మనందరము గమనించాలి. "నాపేరు పెట్టబడిన నా జనులు తమ్మును తాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచిన యెడల ఆకాశము నుండి నేను వారి ప్రార్థనను విని వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరచుదును'' (2 దిన వృ 7:14). దేవుని వ్యతిరేకించు వారు తప్పక భయముతో జీవించవలెను. దుష్టకార్యములను ప్రోత్సహించు వారిపైకి దేవుని ఆగ్రహము వచ్చును. మన దేశము యొక్క భవిష్యత్తు మన దేవుని ప్రజల చేతిలో యున్నది. మనం నమ్మకముగా యుంటే, దేవుడు మన దేశమును బాగుచేయును!

–వెయిన్ బేరియర్

# దేవుడు చూచుచున్నారు
## (God is Watching)

**- Chad Ezelle**





"పర పక్షమందుండువాడు మనలను గూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గుపడునట్లు అన్నిటియందు నిన్ను నీవే సత్కార్యముల విషయమై మాదిరిగా కనుపరచుకొనుము" (తీతు 2:7).

ఎవరు చూడకపోయినా ఒకని ప్రవర్తన కనబడునని ఒకాయన చెప్పారు. అదెంత నిజమో! మనం ఏదైనా రైటు చేస్తే కుటుంబముకు, మిత్రులకు, సంఘానికి తెలియకుండే లాగు ప్రయత్నిస్తాము. గాని దేవుడు మాత్రం చూచుచున్నారు. ఆయన సమస్తము ఎరుగును.

నీవు దేవునికి ఇష్టపూర్వకముగా యుండాలంటే ఆయనతో నడువాలంటే, నీ వాయన ఆజ్ఞలకు లోబడియుండుటకు ప్రయత్నించ వలెను. దేవుని నిబంధనను బట్టి జీవించాలని కోరుకొనుచున్నపుడు, నీ ప్రవర్తన దాని కదియే సరియగును. ఇక మీదట ఇతరులను సంతోష పెట్టుటకు నీవు జీవించవు. దేవుని సంతోషపెట్టుటకు జీవిస్తావు. నీవట్లు చేస్తే నీకంతా మేలు జరుగుతాది.

– ఛాడ్ ఎజెల్



# దేవుని హస్తము
## (The Hand of God)

**- Bobby Dockery**



దేవుని హస్తము, దేవునిచేయి అను పదములు తరుచు లేఖనములలో మనకు కనబడును. మనం పాడేపాటలలో కూడ యిది తరుచు మనకు కనబడును. అనేక ఆశ్చర్యవిధములుగ దేవుని హస్తము మనకు కనబడ్తాది.

సృష్టి యొక్క హస్తము : దేవుని హస్తము వలన మనం నివసించు ఈ లోకము సృజింపబడెను. నిర్దేవులు, నాస్తికుల యుగములో మనము నివసించుచున్నాము. బైబిలు చెప్పుసృష్టి క్రమము కాదనుచు అమెరికాలో వార్తాపత్రికలలోను, విద్యార్థుల పుస్తకములలోను వ్యాసములు ముద్రించ బడుచున్నాయి. ఈ లోకం ఎట్లు కలిగింది? దీనికి ఒకే ఒక్క జవాబున్నది: సర్వశక్తిగల దేవుడు మాట్లాడారు, ఆయన హస్తము ఈ విశ్వాన్ని నిర్మించింది.

"ఆదియందు నీవు భూమికి పునాది వేసితివి, ఆకాశములు కూడ నీ చేతిపనులే" (కీర్తన 102 : 25).

**సంరక్షించు హస్తము :** మనలను సృజించిన హస్తమే మనలను పోషించు హస్తము కూడాను. "జీవరాసుల ప్రాణమును మనుష్యులందరి ఆత్మను ఆయన వశమున నున్నవిగదా" (యోబు 12:10). అన్ని విషయములలో దేవుని హస్తమున్నదని మనము తెలిసికొన గలము. సంరక్షించుదేవుని హస్తము, దీవించేహస్తము, కాపాడే హస్తము. "దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్ముకొన దగిన సహాయకుడు" (కీర్తన 46:1). "శ్రేష్టమైన ప్రతియీవియు, సంపూర్ణమైన ప్రతివరమును పరసంబంధ మైనదై జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును. ఆయన యందు ఏ చంచలత్వమైనను గమనా గమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు" (యాకోబు 1:17). ఆకాశపు వాకిండ్లు విప్పి ఆయన హస్తము తరచు మానవ జాతిని ఆశీర్వదించుచునే యున్నది (మలాకీ 3:10).


**రక్షణహస్తము :** ప్రేమించు దేవుని హస్తమునకు మానవుడు తిరుగుబాటు చేసి పాపము చేసాడు. "ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను" (రోమా 5:12; ఆది. కా. 3:1-6) గాని దేవుడు తన కృప చొప్పున మానవుని రక్షింప గోరారు. ఆయన యొద్దకు తిరిగి రమ్మని దేవుడు తన చేతులు చాచియుంచారు. "అవిధేయులై యెదురాడు ప్రజలకు నేను దినమంతయు నా చేతులు చాచితిని" యని ఆయన చెప్పుచున్నారు" (రోమా 12:21). పాపములో బడియున్నవారిని రక్షించుటకు యేసు ఈ లోకమునకు వచ్చి చేసిన పరిచర్య చాచిన దేవుని చేతికి గొప్ప ఉదాహరణయై యున్నది. "ప్రయాసపడి భారము మోసి కొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను, దీనమనస్సు గలవాడను గనుక మీమీద నాకాడి ఎత్తుకొని నా యొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. ఏలయనగా నా కాడి సుళువుగాను, నా భారము తేలికగాను ఉన్నవి" యని ఆయన చెప్పెను (మత్తయి 11:28-30).

మనం దేవుని చేతిలో యుంటే సురక్షితం. లేకుంటే శిక్షార్హులం!

– బాబీ డోక్రీ

# అంతరంగికముగా నడుచుట
## (Walking on the Inside)

**- Andy Burns**



ఒక్కోసారి అవుసరంలోయున్న వారిని చూస్తాం గాని వారికి సహాయం అందజేయలేము. అది దురాభిమానమో, అసూయయో తెలియదుగాని, సహాయం మాత్రము చేయలేము. ప్రతి సందర్భము లోను మనం చలించాలని దీని ఉద్దేశ్యము కాదు.

యేసు ఒక ఉపమానము చెప్పారు. దాని వలన యూదుల నాయకులు ఆయనను ద్వేషించారు, ఆయనను గూర్చి కలతజెందారు (లూకా 10:25). ఆ ఉపమానమును బట్టి మనలో ప్రతివాడు ఆయనను ఎందుకు వెంబడించుచు న్నామో పరీక్షించుకోవాలి. "బోధకుడా నిత్యజీవమునకు వారసుడ నగుటకు నేనేమి చేయవలెనని" యేసును ధర్మ శాస్త్రోపదేశకుడు ఒకడు అడిగాడు. అది మంచి ప్రశ్నయే. గాని దాని జవాబు అతడెరిగి యుండవలసినదే. అతడాప్రశ్న ఎందుకడిగాడో ఆ వచనమే చెప్పుచు న్నది. యేసును శోధించుటకును, జవాబు ఆయనకు తెలియదన్నట్లు నిరూపించుట కును అతడడిగాడు.

ఆ ప్రశ్నకు యేసు ఇంకో ప్రశ్నతో జవాబిచ్చారు. "ధర్మశాస్త్ర మందేమి వ్రాయబడియున్నది?". నేర్చుకొని చెప్పుట సులభమే గాని అనుసరించుట కష్టము. యేసు యిచ్చిన జవాబుతో

అతడు సంతృప్తిజెందలేదు. యేసు అతని ప్రశ్నకు చాలా తేలికగా జవాబిచ్చేసారు. యేసును శోధించుటకు అతనికి అవకాశము దక్కలేదు. గనుక అతడు వ్యక్తిగతమయ్యాడు. ప్రజలయెదుట తన్ను తాను నీతిమంతునిగా కనుబరచుకొన జూచాడు. "నా పొరుగువాడెవడు?" అని అతడు ప్రశ్నించినప్పుడు వెక్కిరించినట్టు ముఖము పెట్టుకొని యుండవచ్చును (29వ).

అప్పుడు యేసు దేవుని యొక్క ముఖ్యమైన ఆజ్ఞను గూర్చి తన దృష్టిని కేంద్రీకరించారు. "నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించుము". యెరూషలేము నుండి యెరికోకు దిగివెళ్ళుచున్న యొక మనుష్యుని ఉదంతమును గూర్చి ఆయన చెప్పారు. దొంగలు అతని దోచుకొని కొర ప్రాణముతో విడిచిపెట్టారు. అతడు త్రోవప్రక్కను పడియుండగా ఇద్దరు మనుష్యులు అతని చూచుకుంటూ వెళ్ళిపోయారు. వీరు దేవుని సేవించాలనే కోరికగల ఆత్మీయ మనుష్యులు. నిజానికి వారు యాజకుల సంతతికి చెందినవారు.

గాని దురదృష్టవంతులైన ఆ మనుష్యుని దగ్గరకు వచ్చే సరికి (దేవుని రెండో ఆజ్ఞ వారి మనస్సులో యున్నను) అతనికి సహాయము చేయకుండా దాటిపోయారు. ఇంకోమాటలో వారతని చూచారు. గాని దాటిపోయారు. అతని యొక్క అవసరాలను చూడడానికి వారికి మనస్సులేదు, సహాయం చేయడానికి అంతకు ముందులేదు. తమ మార్గమున తాము వెళ్లిపోయారు.

గాని తక్కువ వాడైన సమరయు డొకడు అతనిచూచి, అతని అవుసరము లను చూచుటయే కాదుగాని, అతనిపై జాలిగొని, అతని గాయములను కట్టి, వాటిపై నూనె, ద్రాక్షరసముపోసి, తన గాడిద మీద ఎక్కించుకొని పూటకూళ్ళ వాని యింటికి వానిని కొనిపోయెను. అతని అవుసరములను పూర్తిగ మన్నించెను, తీర్చెను. ఈ సమరయుడు జీవించిన రీతిగా ధర్మశాస్త్రోపదేశకుడు జీవించాలని యేసు సలహానిచ్చెను (37వ). ఈ సందర్భములో మనము కొన్ని ఆసక్తికరమైన సంగతులు గమనించవచ్చును.

"ధర్మశాస్త్రోపదేశకుడు, ధర్మ శాస్త్రాన్ని ఎరిగినవాడే అయినను దేవుని ప్రేమించలేదు. ధర్మశాస్త్రం యేమి చెప్పుచున్నదో దానిని చేయుటకు యేమీ కాంక్ష లేనివాడు. గాని పైకిమాత్రము పరిశుద్ధునిగా కనబడదలచుకొన్నాడు.

నీవు ఈ ధర్మశాస్త్రోపదేశకుని వలె యున్నావా? నీ మట్టుకు పరిశుద్ధుడవుగా కనబడగోరుచు దేవునికి అట్లుండ లేవా?

2) ఈ కథనములో యున్న మరి యిద్దరు కూడ ధర్మశాస్త్రము ఎరిగినవారే. గాని ఇంకో కోవకు చెందినవారు. వారు బోధించుచు అనుసరించుచుయున్న ధర్మశాస్త్రమును ఈ యిద్దరు పూర్తిగా



ఉపేక్షించారు.

మనలను విముక్తులుగా చేయు ధర్మశాస్త్రమునే ఉపేక్షిస్తామా? స్వకీయ ఉద్దేశ్యములను బట్టి, అసత్యభావములను బట్టి దేవుని వాక్యాన్నే ఉపేక్షిస్తామా?

3) యూదులచే నిశితముగా ద్వేషింపబడుచున్న ఈ సమరయుడు, ఆగి తానెరుగని మనుష్యుని యెడల జాలిగొని అతనికి సహాయపడ్డాడు.

తన పొరుగు వానిని ప్రేమించు వాడు ఇట్టి సమరయుని వంటి వాడేయని యేసు నేరుగా చెప్పి యూదుల నాయకుల గుండెల్లో గుచ్చారు. యూదులు గాయపరచబడిన వానిని చూచియు, చూడనట్లుగా ప్రవర్తించారు. వారు మంచి పొరుగు వారుకారు.

మనం సేవకులమని చెబుతామా? మనలను మనమే ప్రేమించుకొను చున్నట్లు ఇతరులను కూడా ప్రేమించి అంతరంగికముగా ప్రేమతో నడుచుకొను చున్నామా? (మత్తయి 23:29).

4) సమరయుడు తన స్వంత దుస్తులతోగాయములను కట్టుటయే గాక, తన నూనెను వాడాడు, తన గాడిదను ఉపయోగించాడు, తన డబ్బు అతని కొరకు ఖర్చుపెట్టాడు, అతని అత్యవసర స్థితిలో సహాయపడ్డాడు. అతని కొరకు రెండవమైలు వరకు వెళ్లుటకు యిష్టపడ్డాడు.


దేవునికి ఇష్టపూర్వకముగా యుండుటకు, ఆయనకు సేవచేయుటకు మనం ఎంతమట్టుకు సిద్ధపడియున్నాము? సవాలుల నెదుర్కొనుటకు దేవుడు మన లను అనుదినము పిలుచుచున్నారని లేఖనములలో మనం తెలిసికొనగలము. (మత్తయి 7:13; లూకా 9:23).

నీవు ధర్మ శాస్త్రమును నేర్చుకొనుట కును నీ పొరుగు వానిని ప్రేమించుట కును యిష్టపడు చున్నావా? అయితే దేవుడు నీ యందు ఆనందించును. పరలోకము ప్రసాదించును!

**- ఏండీ బర్న్స్**

# సంఘ సంగీతము
## (Music in the Church)

- J.C. Choate



సంఘ ఆరాధనను గూర్చి మనము ఇంతకుముందే చదివియుంటిమి. దానిలో ప్రార్థన చేయుట, పాటలు పాడుట, వాక్యపఠనము చేయుట, ప్రభు రాత్రి భోజనములో పాలు పుచ్చుకొనుట మరియు కానుకలిచ్చుట యనునవి దానియందు మిళితమై యున్నవని గమనించితిమి. అయితే ఇప్పుడు దేవుడు సంఘములో కోరునట్టి సంగీతమగు పాటలు పాడుటను కొంత విపులముగ పఠించుదము. ఈ అంశమును మనము విపులముగ ఎందుకు చదువవలెనంటే రెండు రకములైన సంగీతములున్నవి: అవి గాత్రము (Vocal) జంత్రము (Instrumental) అనునవి. అందువలన ఆరాధనలో ఈ రెండు రకములైన సంగీతములను వినియోగించ వచ్చునని గాని లేక పాటలు పాడుటనే (గాత్రమునే) జరిగించవచ్చునని గాని బైబిలు దీని విషయమై ఏమి బోధించుచున్నదో మనము నిర్ణయించవలెను.

మొదటిగా, క్రీస్తు సంఘములో మొదటి శతాబ్దములో వాయిద్య సంగీతము ఉపయోగింపబడినట్లు అగుపడు ఆజ్ఞలుగాని మాదిరి గాని క్రొత్త నిబంధన లేఖనములలో ఎక్కడను కన్పడుట లేదు. సరిగదా మొదటి శతాబ్దములో గాని దాని తరువాత గాని

క్రైస్తవులు ఆరాధనలో వాయిద్యములను వినియోగించినట్లు చారిత్రాత్మక ఋజువులు ఏమియును లేవు. అయితే క్రైస్తవులు పాటలు పాడవలెనని ఆజ్ఞాపింపబడినట్లు లేఖనములు తెలియ జేయుచున్నవి. అట్టికొన్ని వచనములను ఇప్పుడు గమనించుదము :

1. అపో. కా. 16:25: "అయితే మధ్య రాత్రివేళ పౌలును సీలయు దేవుని ప్రార్థించుచు కీర్తనలు పాడుచునుండిరి"

2. రోమా 15:9: "ఈ హేతువు చేతను అన్యజనులలో నేను నిన్ను స్తుతింతును; నీ నామ సంకీర్తనము చేయుదును" అని వ్రాయుబడి యున్నది.

3. 1 కొరింధీ 14:15 "కాబట్టి ఆత్మతో ప్రార్థనచేతును, మనస్సుతోను ప్రార్థన చేతును, ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును"

4. ఎఫెసీ 5:19 "ఒకని నొకడు కీర్తనలతోను, సంగీత ములతోను, ఆత్మ సంబంధమైన పాటలతోను హెచ్చరిం చుచు మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుడి".

5. కొలస్స 3:16: "సంగీతముల తోను, కీర్తనలతోను; ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు బుద్ధి చెప్పుచు, కృపాసహిత ముగా మీ హృదయములలో దేవుని గూర్చిగానముచేయుచు, సమస్త విధము లైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి".

6. హెబ్రీ 2:12: "నీ నామమును నా సహోదరులకు ప్రచుర పరతును, సమాజము మధ్య నీ కీర్తిని గానము చేతును".

7. యాకోబు 5:13: "మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్థన చేయవలెను; ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను".

పైన చెప్పబడిన వచనములలో వాయిద్యములను గూర్చి ఏమియు చెప్పబడలేదని దయచేసి గమనించుము. ఎందువలన? ఇదొక మంచి ప్రశ్న. ఈ వచనములో ఏమి చెప్పబడెనో దానినే ప్రభువు ఆయన తన సంఘము చేయవలెనని కోరుచున్నట్లు ఋజువగు చున్నది. అదేమనగా మన మాయనను ఆరాధించునపుడు పాటలు పాడవలెను. దేవుడు యాంత్రిక సంగీతమును ఆజ్ఞా పింపలేదు. దాని విషయమై లేఖనములు మౌనముగా యున్నందున వాటిని వినియోగించు స్వాతంత్ర్యము మనకు లేదని నిరూపణ యగుచున్నది. మానవ సృష్టియైన వాయిద్యములతో దేవుని మనము ఆరాధించవలెనని మనకు చెప్పబడలేదు. సరిగదా దైవసృష్టి దేవుని స్తుతించవలెనని దేవుడు కోరుచున్నారు. మనము హృదయపూర్వకముగా భావనా ప్రేరితమైన పాటలతో ఆత్మతో ఆయనను

ఆరాధించవలెనని ఆయన వాయిద్య ములు లేకుండా ఆరాధించవచ్చు నని నప్పుడు వాయిద్యములను ఎందుకు విడనాడకూడదు? అట్లుచేసి ఈ అంశముపై విభజన లేకుండ ఎందుకు ప్రయత్నించరాదు?

దేవుని ఆరాధనలో వాయిద్యము లకు ఏ మాత్రమును తావులేదని అనేక మతశాఖల నాయకులగు మార్టిన్ లూధరు, జాన్‌వెస్లీ మొదలగువారు బహిరంగముగా ప్రకటించిరి. ఈ అంశములపై బైబిలు ఏమి చెప్పుచున్నదో ఈనాటి మత ప్రపంచము విననేరక పోయిన యెడల కనీసము వారి మత నాయకులు వాయిద్య సంగీతమును గూర్చి ఏమి చెప్పిరో వినవచ్చును గదా?

అందువలన సంఘ సంగీతము గాత్రమే (Vocal Music). దేవుడు మాట్లాడెను. ఆయన కోరునది యేదో దానిని ఆయన బయలుపరచెను. ఇది తప్ప వేరొక నిర్ణయమునకు మనము రాలేము. ఈ అంశముపై మనము ఆయన వాక్యమునకు కలుపుటగాని, తీసివేయుటగాని లేదా దానిని మార్చివేయుట గాని చేయరాదని ప్రభువు మనలను హెచ్చరించెను (ప్రకటన 22:18,19; గలతీ 1:6-9). సరిగదా మనము లేఖనములను అతిక్రమించ రాదు (2యోహాను : 9). అందువలన దేవుడు ఆరాధనలో దేనిని ఇమిడ్చెనో దానితోనే మన ఆరాధన జరిగించుటలో తృప్తినొందవలెను.

– జె.సి. ఛోట్

"నిలువరమైన పట్టణము మనకిక్కడ లేదు గాని ఉండబోవుచున్న దానికోసము ఎదురుచూచుచున్నాము. కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదము. ఉపకారధర్మమును చేయ మరచిపోకుడి. అట్టి యాగములు దేవునికి ఇష్టమైనవి."

(హెబ్రీ 13:14-16).

# యెషయా యొక్క పిలుపు, ఆరాధన

## (The Call of Isaiah and Worship)

**- Cecil May Jr.**




రాజైన ఉజియా మృతి బొందిన సంవత్సరమున యెషయా ప్రవక్తగా యుండవలెనని దేవుని నుండి పిలుపును పొందెను (క్రీస్తు పూర్వము 724). అతడు ఇశ్రాయేలు ప్రజలకు దేవుని వార్తా వాహునిగా యుండవలెనని పిలువ బడెను. ప్రభువైన దేవుడు సింహాసనము మీద ఆసీనుడై, శెరాపులతో ఆయన పరిశుద్ధత ప్రకటింప బడుటచూచెను. దేవుని ఘనతను అతడు చూచెను. అంత గొప్ప మహాత్మ్యమును శక్తిని కనుగొనిన తరువాత యెషయా, "అయ్యో నేను అపవిత్రమైన పెదవులు గలవాడను; అపవిత్రమైన పెదవులు గల జనుల మధ్య నివసించువాడను, నేను నశించితిని, రాజును, సైన్యములకు అధిపతియు నగు యెహోవాను నేను కన్నులార చూచితిని'' అని అరచెను (యెషయా 6:1-4).

దేవుడు తన జీవితమును మార్చెననియు, దేవుని పరిశుద్ధతను వీక్షించిన వాడై అతడు తన పాపమును, అయోగ్యతను గమనించ గలిగెను. "నేను నశించితిని, అపవిత్రమైన పెదవులు గలవాడను". మరల అతడు తన జనాంగము యొక్క స్థితిని కూడ గమనించెను: "అపవిత్రమైన పెదవులు గల జనుల మధ్య నివసించువాడను". యెషయా వలె దేవుని ప్రజలకు అదే సమస్య యున్నది. దానిని అతడు

గమనించాడుగాని నేటి ప్రజలు కాదు. వారి పాపములను గూర్చి హెచ్చరించుటకు అతడు అర్హత గలవాడు ఏలయనగా అతడు తన స్వంతపాపములనే ఎదుర్కొనిన వాడు. ఏలయనగా "నేను రాజును సైన్యములకు అధిపతియునగు యెహోవాను కన్నులార చూచితిని"

ప్రవక్తయైన నాతాను ద్వారా తన పాపము యొక్క గంభీరతను తెలిసికొనినవాడై దావీదు దేవునికి ఇట్లు మొర్రపెట్టెను: "నాదోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము. నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము", "నేను పవిత్రుడగునట్లు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము. హిమము కంటెను నేను తెల్లగా నుండునట్లు నీవు నన్ను కడుగుము". అతడు తన పాపమును ఒప్పుకొనిన తరువాత "అప్పుడు అతిక్రమము చేయువారికి నీత్రోవలను బోధించెదను, పాపులునీ తట్టు తిరుగుదురు" అని చెప్పగలిగెను (కీర్తన 51:2,7,13).

తదుపరి యెషయాఇట్లు చెప్పాడు: "అప్పుడు సెరాపులలో నొకడు తాను బలిపీఠము మీద నుండి కారుతో తీసిన నిప్పును చేత పట్టుకొని నా యొద్దకు ఎగిరివచ్చి నానోటికి దాని తగిలించి - ఇది నీ పెదవులకు తగిలెను గనుక నీ పాపమునకు ప్రాయశ్చిత్తమాయెను, నీ దోషము తొలగిపోయెననెను" (యెషయా 6:6-7). బలిపీఠము నుండి తీయబడిన అగ్ని వలన క్షమాపణ, విమోచన, ప్రాయశ్చిత్తము లభించెను.

అప్పుడు యెషయా ప్రభువు యొక్క స్వరమువినెను: "నేను ఎవనిపంపెదను? మా నిమిత్తము ఎవుడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను చిత్తగించుము. నేనున్నాను నన్ను పంపుము" అనెను (యెషయా 6:8). ఇప్పుడు యెషయా దేవుని వర్తమానమును తన ప్రజల యొద్దకు తీసికొని వెళ్లుటకు సిద్ధమయ్యాడు. అతడిప్పుడు దేవుని ఎరిగినవాడు. అతని పాపములు తీసివేయబడెను.

ఈ సందర్భమును బట్టి ఆరాధన యొక్క సంగ్రహము ఇట్లు గ్రహించగలము :

1. విశ్వాసము ద్వారా దేవుని చూడగలము.

2. ఆయన పరిశుద్ధతను గ్రహించుకొని మన అయోగ్యతను ఒప్పుకొందుము.

3. దేవుడు మనలను పవిత్రపరచును.

4. దేవుడు మనకు పని అప్పగించును.

5. ఆయన యిచ్చిన పనిని అంగీకరించి, పనిచేయుటకు వెళ్లుదుము.

దేవుడు ఆరాధింపతగినవాడు. మనం ఆయనకు విధేయత చూపాలి.

– సిసెల్ మే

# మరణమనగా....

## (Death is .... )

- Kevin L. Moore

**మరణము తథ్యము :**

ఈ భౌతిక లోకములో మన ఉనికి శాశ్వతముకాదు. గనుక ఈ జీవితమును విడనాడుట ప్రతివానికి సంభవించును (2 కొరింథీ 5:1-10). "బ్రతికియుండు వారు తాము చత్తురని ఎరుగుదురు" (ప్రసంగి 9:5).

**మరణము ఖచ్చితము :**

అది ఎప్పుడు సంభవించునో మన మెరుగము. అనేకులకు అకస్మాత్తుగా మరణము వచ్చును. ధనవంతుడైన వ్యవసాయకుడు తన జల్సా జీవితమును గూర్చి సంకల్పించు కొనుచుండగా అతడు మరణము నెదుర్కొన వలసి వచ్చెను (లూకా 12:16-21). "రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరి వంటివారే" యని యాకోబు మనలను హెచ్చరించాడు (యాకోబు 4:14).

**మరణముకు వివక్షత లేదు :**

వృద్ధులైనా, యౌవనులైనా, ధనికులైనా, పేదలైనా, జ్ఞానులైనా, మూఢులైనా, నీతిమంతులైనా అనీతిమంతులైనా అందరు మరణ పిలుపునకు తలొగ్గవలసినదే (కీర్తన 49:10). "మరణ దినము ఎవరికిని వశము కాదు" (ప్రసంగి8:8).

**సిద్ధపడలేనివారికి మరణము భయంకరము :** (యోబు 24:17).

తెలియని సంగతులను గూర్చి భయము కలిగి యుండుట మానవులకు స్వాభావికమే అయినను రాబోవు దానిని గూర్చి సిద్ధపడి యుండకపోవుట ఆందోళనకరమే. నీతిమంతుడు దావీదువలె, "నాకేమియు తోచకున్నది, గొప్ప చిక్కులలో ఉన్నాను. యెహోవా బహువాత్సల్యము గలవాడు గనుక మనుష్యుని చేతిలో పడుటకంటె యెహోవా చేతిలోనే పడుదును గాక" యని ప్రార్థించవలెను (2 సమూ 24:14). అయితే నిత్యత్వమును గూర్చి సిద్ధపడలేని వారు "జీవము గల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీ 10:31).

**ఈ జీవితానంతరం నిరీక్షణలేని వారికి మరణము భయంకరము :**

మన ప్రియులు ఎవరైనా

మరణించినప్పుడు ఏడ్చేవారికి ఏడ్వని వారికి యుండే తేడా కాదు గాని, నిజానికి నిరీక్షణ గల వారికి నిరీక్షణ లేని వారికి తేడా యుంటాది (I థెస్స 4:13). అందుకే "ఈ జీవిత కాలము మట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించు వారమైన యెడల మనుష్యులందరి కంటే దౌర్భాగ్యులమై యుందుము " అని పౌలు చెప్పాడు ( I కొరింథీ 15:19).

**దేవునితో అన్ని సరిచేసుకొనే తరుణాలకు మరణము అంతము :**

ధనవంతుడు లాజరు యొక్క కథనములో వారు భూమిమీద బ్రతికి యున్నపుడే తమ జీవిత గమ్యమును మార్చుకొనుటకు అనేక తరుణములు కలిగియుండిరి. మరణించిన తరువాత మన స్థితిగతులను యేమీ మార్చుకొన లేము (లూకా 16:19-31).

**మరణము ఒక ద్వారము :**

"మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్న తగినవి కావని యెంచుచున్నాము" (రోమా 8:18). ఈ జీవితము నుండి మరొక జీవితానికి వెళ్లాలంటే మనం మరణ ద్వారము గుండానే వెళ్లవలెను (I కొరింథీ 15:50). అనేకులు ఈ తాత్కాలిక జీవితాన్ని విడిచి పెట్టగోరరు, అది దురదృష్టము. గాని ఆయనకు విధేయులైన వారికి ఆయన దాచి యుంచిన మేలు ఎంతో గొప్పది.

**మరణము ఒక ప్రమాణము :**

"మనము వెలిచూపు వలనకాక విశ్వాసము వలననే నడుచు కొనుచు న్నాము. గనుక ఈ దేహములో నివసించుచున్నంత కాలము ప్రభువునకు దూరముగా ఉన్నామని ఎరిగియుండియు ఎల్లప్పుడును ధైర్యము గలవారమై యున్నాము" (2 కొరింథీ 5:6-8). " నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే, చావైతే లాభము. అయినను శరీర ముతో జీవించుటయే నాకున్న పనికి సాధనమైన యెడల నేనేమి కోరుకొందునో నాకు తోచలేదు" (ఫిలిప్పీ 1:21-23).

**మరణము ఒక విశ్రాంతి :**

"అంతట - ఇప్పటి నుండి ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులని వ్రాయుమని పరలోకము నుండి యొక స్వరము చెప్పగా వింటిని. నిజమే; వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు; వారి క్రియలు వారి వెంటపోవునని ఆత్మ చెప్పుచు న్నాడు" (ప్రక 14:13). సృష్టి అంతయు జరిగించిన తరువాత దేవుడు 7వ దినమున తన పనులు ముగించుకొని విశ్రాంతిబొందెను (ఆదికా 2:2). పూర్వకాల ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపింప బడిన విశ్రాంతి దినము, వారు ఐగుప్తులో కష్టపడి చేసిన బానిసత్వము నుండి అనుగ్రహింపబడిన విశ్రాంతి (ద్వితీ

5:15). కానానుదేశములో ఇశ్రాయేలీయులు పొందిన స్వాస్థ్యము అరణ్యములో వారు ఎదుర్కొనిన శ్రమలకు, అనిశ్చితికి విశ్రాంతి (యెహోషువ 21:43-45). అదేరీతిగా మన భవిష్యత్ పరలోక విశ్రాంతి, ఈ భువిలో మనముపడిన శ్రమల నుండి దుఃఖము నుండి బాధల నుండి కలుగు మన విశ్రాంతి యగును (హెబ్రీ 4:1-11).

**మరణము కొరకు మనము సిద్ధపడాలి :**

"ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించు కొనితన ప్రాణమును పోగొట్టుకొంటే అతని కేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్యగలడు?" (మత్తయి 16:26). జీవితబీమా, వీలునామా మొదలగు వాటి కంటే ఒక మనుష్యుడు మరణము కొరకు ఎట్లు సిద్ధపడగలడు? "కావున దేహమందున్నను దేహమును విడిచినను ఆయన కిష్టులమై యుండ వలెనని మిగుల అపేక్షించు చున్నాము" (2 కొరింథీ 5:9).

— కెవిన్ మూర్

*"అప్పుడు ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది. ఆయన వారితో కాపురముండును. వారాయన ప్రజలై యుందురు. దేవుడు తానే వారి దేవుడైయుండి, వారికి తోడై యుండును. ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు. దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు.*

*జయించువాడు వీటిని స్వతంత్రించుకొనును. పిరికివారును అవిశ్వాసులును అసహ్యులును నరహంతకులును వ్యభిచారులును మాంత్రికులును విగ్రహారాధకులును అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు. ఇది రెండవ మరణము".*

(ప్రకటన 21:3-8).

# మరణపు ముద్దు
## (The Kiss of Death)

- Lewis G. Hale



మొదటి శతాబ్దపు సంఘమునకు నేటి సంఘమునకు యున్న వ్యత్యాసము సువార్త ప్రకటించుటలో కనబడును. చెదరిపోయిన శిష్యులు వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి (అపొ.కా. 8:4). దానిని నేడు మనము చూడము. ఆరకమైన ఆత్మను ఆర్పేశక్తులు నేడు అనేకములున్నాయి.

మనం సహజంగా సువార్త చేయుటకు ఆసక్తి కలిగిన వారము కాము. సువార్త చెప్పాలనే ఆసక్తిని, ఆత్మను మనం పెంపారు చేసుకోవాలి. మనకు అనేక పనులున్నాయని సాకులు చెబుతు యుంటాము. నిత్యత్వమును కోల్పోవు చుండగా మనం కొన్ని ఘడియలను గూర్చి ఆందోళన కలిగియున్నాము. తదుపరి సువార్త చేయుటకు నాకు సరిపడినంత జ్ఞానము లేదంటాము.


రక్షింప బడుటకు యేమి చేయాలోమనకు తెలిసియుంటే, యితరులు కూడ రక్షింప బడుటకు యేమి చేయాలో చెప్పగలము. "చాల సంగతులు నాకు తెలియవు" అనే సాకు కూడా తరుచు వినబడ్తాది. ఒక పని ఎట్లు చేయాలో తెలిసికొంటే సహాయకరముగా యుంటాది. ఆ పని చేయుటకు ఆసక్తి కలిగియుండుట మరింత ముఖ్యము. ఆత్మల కొరకు మండుచున్న ఆత్మగలవాడు తప్పక దేవుని పనిచేయును. ఉదాసీనత కూడ ఒక పెద్ద అడ్డు బండయై యున్నది. యేమి చేయాలో ప్రజలకు తెలుసులేయని మనకు మనమే మోసపుచ్చుకొనకూడదు.

క్రైస్తవులని చెప్పుకొనే వారు అసత్యముతో రాజీపడి పోతూ యుంటారు. కొందరు బోధకులు భక్తిపూరితముగా కనబడతారు గనుక దేవుడు వారి బలహీనతలను ఉపేక్షిస్తారని తలంచెదరు. వారు సంపూర్ణ సహవాసము నందియ్యక పోయినా అవిధేయతను మాత్రం కనుబరచెదరు. అసత్యములో యున్న వారు నశించకపోతే వారికి సువార్త ఎందుకు చెప్పాలి?

సువార్తను ఆటకంపరచుటకు అది సరిపోకపోతే, నిజమైన మరణపు ముద్దు దాని తర్వాత వచ్చును. యూదామతము ద్వారా ఇప్పుడు దేవుని యొద్దకు చేరుకోగలమని చెప్పే కొందరు సహోదరులున్నారు. అవును ముస్లిములు కూడ అందులో ఒక భాగమే. మన ఇరుగు పొరుగు వారు బౌద్ధులు కావచ్చును, మరి కొంతమంది నాస్తికులు కావచ్చును. వారు నైతికంగా మంచివారే కావచ్చును. అట్టివారిని మనం ఎందుకు బహిష్కరించాలి?

అసత్యమును నీవొకసారి అంగీకరించిన తరువాత దానికి గీత ఎక్కడ గీస్తావు? నీవు గీయలేవు! అయితే నిజానికి మనం ఎవరినీ కాదనము. "నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రానేరడు" అని యేసే చెప్పెను (యోహాను 14:6). నీవు దీనిని నమ్ముచున్నట్లయితే, మనం సువార్త ఎందుకు చాటాలో తెలిసికోగలవు.

– లూయిస్ హేల్



# అమర్త్యత
## (Immortality)

- Perry N. Hall



"నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే, చావైతే లాభము. అయినను శరీరములో నేను జీవించుటయే నా కున్న పనికి ఫలసాధనమైన యెడల నేనేమి కోరుకొందునో నాకు తోచలేదు. ఈ రెంటి మధ్యను ఇరుకున బడియున్నాను, నేను వెడలిపోయి క్రీస్తుతో కూడ నుండవలెనని నాకు ఆశ యున్నది. అది నాకు మరి మేలు" అని అపో. పౌలు వ్రాసాడు (ఫిలిప్పీ 1:21-23). పౌలు నిజంగా తన దృష్టి అంతయు పైనున్న వాటిమీదనే యుంచాడు (కొలస్స 3:1-3). నిజానికి నిత్యము జీవించాలనే కోరిక మానవులందరికి సహజమే.

అన్ని కాలములలోను, అన్నిచోట్లను, అన్ని జనాంగములలోను యున్న ప్రజలందరికీ మరణం తరువాత జీవం వున్నదనే నమ్మికయున్నది. పూర్వకాలమందున్న ఐగుప్తీయులు మరణానంతరం వుండే జీవము కొరకు తీర్పుకొరకు చనిపోయిన వారి శరీరములను కుళ్ళిపోకుండా సుగంధ ద్రవ్యములతో పూతపూసి యుంచే వారు. గ్రీకులైతే చనిపోయిన వాని నోటిలో ఒక నాణెముంచేవారు. తద్వారా వారి ఆత్మను తమ దేవత జీవనది ద్వారా తీసుకెళ్లునని వారు తలంచేవారు. రెడ్ ఇండియన్స్ అయితే తమ తెగ నాయకుడు చనిపోతే వాని గుర్రమును చంపి, వాని ఆయుధములను విరుగగొట్టే వారు. రాబోవు జీవితంలో అవి వానికి పనికివస్తాయని వారి యభిప్రాయము.

నేడు గొప్ప వేదాంత వేత్తలు, సాహితీవేత్తలు, సాహితీకర్తలు, శాస్త్రజ్ఞులు కూడ నిత్యజీవము నందున్న తమ విశ్వాసాన్ని గూర్చి వ్రాయుచున్నారు. ఇంగితజ్ఞానము, భవిష్యత్ జ్ఞానము యిది మనకు తెలియదు, గాని ప్రతిపక్షి తన గూటికి చేరుకొనునట్లు, అమర్త్యత అనునది మానవుల ఆత్మలను ఆకర్షించుచున్నది.

మన క్రియలను బట్టి కాక తన స్వకీయ సంకల్పమును బట్టియు అనాదికాలముననే క్రీస్తు యేసు నందు మనకు అనుగ్రహింపబడి నదియు, క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షత వలన బయలు పరచ బడినదియునైన తన కృపను బట్టియు మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయనమనలను పిలిచెను. ఆ క్రీస్తు యేసు మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్త వలన వెలుగులోనికి తెచ్చెను" (2 తిమో 1:9-10). I కొరింథీ 15:1-58 కూడ చదువుము.

లాజరు యొక్క సమాధి దగ్గర నిలబడి యేసు, "పునరుత్థానమును జీవమును నేనే; నాయందు విశ్వాస ముంచువాడు చనిపోయినను బ్రదుకును; బ్రదికి నా యందు విశ్వాసముంచు ప్రతివాడు ఎన్నటికిని చనిపోడు. ఈమాట నమ్ముచున్నావా?'' యని అడిగెను (యోహాను 11:25,26).

– పెర్రీహాల్



# పవిత్ర అపవిత్ర జంతువులు
## (Clean and Unclean animals)

**- Wayne Jackson**

"దేవుడు - ఇదిగో భూమిమీద నున్న విత్తనము లిచ్చు ప్రతిచెట్టును విత్తనము లిచ్చు వృక్షఫలముగల ప్రతి వృక్షమును మీకిచ్చి యున్నాను; అవి మీకాహారమగును. భూమిమీద నుండు జంతువులన్నిటికిని, ఆకాశ పక్షులన్నిటికి భూమిమీదప్రాకు సమస్త జీవులకును పచ్చని చెట్లన్నియు అహారమగునని పలికెను. అప్రకారమాయెను" (ఆది కా1:29-30).

"ప్రాణముగల సమస్త చరములు మీకాహారమగును. పచ్చని కూర మొక్కల నిచ్చినట్లు వాటిని మీకిచ్చి యున్నానని" ఆదికా 9:3లో ఆయన చెప్పెను. ఆది కా 1:29ని బట్టియు 9:3ను బట్టియు సృష్టిజరిగిన నాటినుండి జలప్రళయము వరకు మానవులు భూఫలములనే భుజించినట్లును, జలప్రళయము తరువాత మాంసాహారము భుజించుటకు వారికి అనుమతి ఇయ్యబడినదనియు అనేకులు తలంతురు.

నోవహుకాలము నుండి పవిత్ర జంతువులు, అపవిత్ర జంతువుల మధ్య యున్న ప్రత్యేకత తెలియజేయ బడినది (ఆది కా 7:2). బహుశ బలియర్పణ నిమిత్తము ఆ తేడా తెలియజేయ బడియున్నది. అయితే పవిత్ర అపవిత్ర జంతువుల మధ్యనున్న వ్యత్యాసము మోషే ధర్మశాస్త్రములో మరింత స్పష్టముగ విశదీకరించబడెను. క్లుప్తముగా చెప్పా లంటే యూదులు డెక్కలు గలదై నెమరు వేయు జంతువులను తినవచ్చును. ఉదా: దూడలు, గొర్రెలు, లేడి మొదలగునవి తినవచ్చును గాని ఒంటె, పంది, పొట్టి కుందేలు మొ॥నవి (లేవీకా 11 అధ్యా : ద్వితీయ 14) తినకూడదు. జలచరము లలో వేటికి రెక్కలు పొలుసులు ఉండునో వాటిని తినవచ్చును, వేటికి రెక్కలు పొలుసులు ఉండవో అవి తినకూడదు. మాంసము భక్షించని పక్షులను తినవచ్చును. మిడతలు వగయిరా తినవచ్చును.

యూదులకు ఆహార విషయములో మరికొన్ని నిషేధములున్నాయి. నిర్గమ 22:31; 23:19; 29:13-22; 34:15, లేవీ 17:10లను దయచేసి చదువండి. ఇట్టి నిషేధములన్నియు ఇశ్రాయేలీయు లను దేవునికి ప్రతిష్ఠిత జనముగా చేయుటకు ఉద్దేశించబడినవి. "ఏల యనగా నీ దేవుడైన యెహోవాకు నీవు

ప్రతిష్ఠిత జనము' అని దేవుడు ఇశ్రాయేలీయులకు తెలియ జేసారు (ద్వితి 14:21). మరియు ఈ నిషేధాజ్ఞలలో వారి యొక్క ఆరోగ్యము భద్రము చేయబడి యుండెను.

తదుపరి క్రొత్తనిబంధన కాలములో మోషే కాలమునాటి పవిత్ర అపవిత్ర జంతువుల సంబంధమైన నిషేధాజ్ఞలు రద్దు చేయబడెను. యేసుక్రీస్తు ఆయన రాజ్యావిష్కరణమును మనస్సులో నుంచుకొని "వెలుపలి నుండి లోపలికి పోయి మనుష్యుని అపవిత్రునిగా చేయగలుగునది ఏదియు లేదుగాని లోపలినుండి బయలు వెళ్లునవే మనుష్యుని అపవిత్రునిగా చేయుననెను" (మార్కు 7: 15-16). "లోపలి నుండి అనగా మనుష్యుల హృదయములో నుండి దురాలోచనలును, జారత్వములును దొంగతనములును నరహత్యలును వ్యభిచారములును లోభములును చెడుతనములును కృత్రిమమును కామవికారమును మత్సరమును దేవదూషణయు అహంభావమును అవివేకమును వచ్చును. ఈ చెడ్డ వన్నియు లోపలినుండియే బయలు వెళ్లి మనుష్యుని అపవిత్ర పరచునని ఆయన చెప్పెను" (మార్కు 7:21-23).

నిషేధింపబడిన జంతువులు పవిత్ర పరచబడినట్లు తెలియ జేయుటకును, అన్యజనులిక మీదట అపవిత్ర జనాంగము కారనునది తెలియజేయుటకును ప్రభువు పేతురుకు ఒక దర్శనము ననుగ్రహించెను (అపొ.కా. 10:9-16). మోషే ధర్మశాస్త్రము ఎత్తివేయబడినందున అన్న పానముల విషయములో ఎవడును ఇప్పుడు తీర్పు తీర్చనక్కర్లేదని పౌలు తెలియజేసాడు (కొలస్స 2:14-16). సరిగదా దేవుడు సృజించిన ఆహార వస్తువులను తినుటను నిషేధించుట విశ్వాస భ్రష్టత్వమని అతడు తెలియ జేసాడు (I తిమో 4:1-4).

-వేయిన్ జేక్సన్



# యేసు అతనిని 'పేతురు' అని రెండు మారులే పిలిచెను

## (Jesus called him Peter only Twice)

**- Kevin L. Moore**

యేసు అంద్రెయ యొక్క సహోదరుని కలసికొన్న దినమున "నీవు యోహాను కుమారుడవైన సీమోనువు; నీవు కేఫా అనబడుదువని" అతనితో చెప్పెను (యోహాను 1:42). పేతురు అను పదమును అరామిక్ భాషలో కేఫా అనియందురు. పేతురు, లేక కేఫా అనగా రాయి అని అర్థము. రాయి అనగా స్థిరత్వము, దృఢత్వమును సూచించు పదము. గాని అటు తరువాత ప్రభువు ఈ శిష్యుని ఎప్పుడు పిలిచినా అది ఎల్లప్పుడు సీమోనే యనెను గాని అతని క్రొత్త పేరును బట్టికాదు.

సీమోను అనునది గ్రీకుపేరు. సుమెయోనుదాని హెబ్రీ మూలము. 'అనగా ఆయన వినెను' అని యర్థము (ఆదికా. 29:33). వినుట యనే భావము ఈ పేరులో ఇమిడియున్నది. సువార్త రికార్డులలో అంద్రెయ యొక్క సహోదరుడు దూకుడు గలవాడును, తొందరపాటు గలవాడును, అపార్థము చేసి కొనుటలో ముందుండు వాడు నన్నట్లు చిత్రీకరించబడుట ఆశ్చర్యము కాదు. అందువలన ప్రభువు ఎప్పుడైనా పేతురును అతని కియ్యబడిన పేరుతో పిలిచి యుంటే, ఆయన చెప్పేది జాగ్రత్తగ వినవలెనని దానిలోనే యున్నట్లు గమనించ గలము. పేరు మార్చబడినను యేసు మాత్రము రెండు సందర్భములలో తప్ప అతనిని సీమోననే పిలిచేవారు.

ప్రభువు పరిచర్య ఆరంభించిన రెండు సంవత్సరములకు ఆయనను గూర్చిన ప్రజాభిప్రాయము వేర్వేరుగా యున్నది. గాని సీమోను పేతురు "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని" ఆయనను గూర్చిన సత్యము ఉద్ఘాటించెను (మత్తయి 16:16). అందుకు యేసు - సీమోను బర్‌యోనా నీవు ధన్యుడవు. పరలోక మందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలు పరచేనేకాని నరులు నీకు బయలుపరచ లేదు. మరియు నీవు పేతురువు; ఈ బండమీదనా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచు న్నాను" (మత్తయి 16:17-18). గ్రీకులో పెట్రాస్‌కు, అరామిక్‌లో కేఫాకు చిన్నరాయి అని యర్థము. మరియు సంఘము బండమీద అనగా పెట్రా మీద నిర్మింతునని ఆయన చెప్పెను. అది ఒక గంభీరమైన పునాది రాయి. పేతురు ఒక చిన్నరాయి గాని యేసు అయితే తన సంఘమునకు పునాది మరియు బండ రాయి. దీనిలో యున్న నిశ్చలమైన

సత్యము యేసుక్రీస్తు దేవుని కుమారుడై యున్నాడను గొప్పవాస్తవమే. అందుకే "వేయబడినది తప్ప వేరొక పునాది ఎవడును వేయనేరడు, ఈ పునాది యేసుక్రీస్తే" అని వేరొకచోట చెప్పబడెను (I కొరింథీ 3:11).

యేసు పేతురు అను పదమును వినియోగించిన మరింకొక ఒకే ఒక్క సందర్భము ఆయన సిలువవేయబడక ముందు మేడగదిలో కనబడును. ఆయన శిష్యులు వారిలో ఎవడు గొప్ప వాడోయని తమలో తాము వాదించుకొనుచుండిరి (లూకా 22:24). ప్రభువు వారిలో ఒకని చూచి, "సీమోనూ, సీమోనూ" అని సంబోధించెను (లూకా 22:31). ఇక్కడ ఆయన ఆ పేరును రెండు మారులు రెట్టించుట గమనించుము, "నేను చెప్పేది జాగ్రత్తగ వినుము" అని యేసు యొక్క ఉద్దేశ్యమా? పేతురు యొక్క విశ్వాసము బలంగా పరీక్షింపబడబోవు సమయము వచ్చుచున్నదని యేసు ఎరుగును. గనుక ఆయన అతనిని బలపరచుటకు "నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీ కొరకు వేడుకొంటిని. నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమని చెప్పెను" (లూకా 22:32).

యేసు చెప్పిన మాటలను పేతురు కడు జాగ్రత్తతో వినుట కంటె, ఉద్రేక పూరితుడై పేతురు, "ప్రభువా, నీతోకూడ చెరలోనికిని మరణమునకును వెళ్లుటకు సిద్ధముగా యున్నానని ఆయనతో అనెను" (22.33). అతడెంత యదార్థ హృదయంతో ఆ మాటలు పలికినా, వాటి భావము అతడు గ్రహించుకోలేదు. ఈ సమయంలో అతడు చెరసాలకుపోతే, మరణిస్తే విమోచన సంకల్పము ఎట్లు సాధ్యమగును? మచ్చలేని దేవుని గొర్రె పిల్ల శ్రమలనొంది మరణించవలసి యుండెను గాని పేతురుకాదు (22:19-22). గాని సీమోను విషయంలో దేవుని ప్రయోజనము వేరుగా యుండెను.

ఉద్రేకపూరితమైన పేతురు మాటలకు యేసు, "పేతురు నీవు నన్నెరుగనని ముమ్మారు చెప్పువరకు నేడు కోడికూయదని నీతో చెప్పుచున్నాననెను" (22:34). అసందర్భముగా ప్రభువు ఇక్కడ పేతురు అని ఎందుకు సంబోధించారు? సీమోనూ, సీమోనూ అంటే ఇంకా బాగుండునేమో కదా? అయితే అప్పటికే ప్రభువు అట్లు ప్రయత్నించినా, ఫలితము లేకపోయింది. యేసు తన మాటలను జాగ్రత్తగా ఎంచుకొను వాడును, అసందర్భంగా ఎన్నడు ఏ పదమును వాడని వాడును, ప్రతిపదమును ఒక కారణము చొప్పున వినియోగించు వాడునై యున్నందున, పేతురు అనుపదమును వాడకుండుటలో ఒక గొప్ప భావమున్నది. ఆ సందర్భములో యేసు యొక్క ముఖకళవళికలు ఎట్లుండెనో మనకు తెలియదు. ఆయన మాటలలో ఏమైనా అపహాస్యముండెనో లేదో మనకు తెలియదు గాని, పేతురు తన సామకార్థనామభావము చొప్పున జీవించ వలసియున్నదని అనగా తన

సహోదరులను స్థిరపరచ వలసినదని ఆయన యొక్క భావమై యుండెను. అయినను అప్పటికి ఆ స్థితికి అతడింకా చేరుకోలేదు.

యోహాను 1:42లో యేసు నీవు సీమోనువు; కేఫా అనబడుదువని చెప్పిన మాటలు ప్రవచనాత్మకములు. అది పేరు మార్పుకాదు గాని ప్రవచనము. సీమోనులో యున్న లోపములు, బలహీనతలనేగాక, సీమోను సయితము ఎరుగని గొప్పశక్తిని యేసు అతనిలో చూచారు. బలహీనులైన మానవ మాత్రులతో యేసు అత్యంత ఓరిమితోను, ధైర్యముతోను పనిచేయుచు, తన నోరు మూసుకొని చెవులతో వినుచు దృఢమైన వ్యక్తిగా అతడెదగాలని యేసు కాంక్షించారు. దానిని పేతురులో సాధించారు.

భూమిమీద యేసు యొక్క పరిచర్య ముగింపబడి, ఆ పని తన శిష్యులకు అప్పగింపబడిన తరువాత, పేతురు అనుపదము వాడకుండ అపొస్తలుడైన సుమెయోనును గూర్చి అపొ.కా. 15:14లో మాత్రము చెప్పబడెను. ఇక్కడ యాకోబు అతనిని సుమెయోను అని అతని గూర్చి చెప్పాడు. (ఇది హెబ్రీ పదము). యాకోబు అతనితో గాక అక్కడ అతని గూర్చి చెప్పాడు. అతని పేరులో యున్న వినుటయను భావము ఇప్పుడు అతనికిగాక, అతనిని వినుచున్నవారివైపు ఇప్పుడు మళ్లించబడుచున్నది. అతడిప్పుడు స్థిరమైన, బలమైన దేవుని సేవకుడు. యితరులు అతని మాటలను లక్ష్యపెట్టవలెను (అపొ.కా. 2:14, 22).

మనము నేర్చుకొనదగిన పాఠం యేమైనా ఇక్కడయున్నదా? ప్రభువు కొరకు నేను నా సంపూర్ణ శక్తి సామర్థ్యములను వినియోగించు చున్నానా? ఆయన చిత్తమును జరిగించుట కొరకు నేను ఎంతవరకు సిద్ధపడియున్నానో దానిపైయిది ఆధారపడి యుంటాది. ఇంకొక మాటలో దేవుని వాక్యమును వినుటకు, నేర్చుకొనుటకు, ఎరుగుటకు నేను నిజముగా ప్రయత్నించుచున్నానా? నేనింకా అక్కడ లేకపోయినను, ప్రభువు నాలో చూచుశక్తిని ఆయన కొరకు వినియోగించ ప్రయత్నించు చున్నావా? అంతేకాదు ఒకరిలో యున్న శక్తిని మరొకరం చూడగలుగుచున్నామా? ఒకరి యెడల ఇంకొకరం ఓరిమి కలిగియున్నామా? విశ్వాసముతో పనిచేయుచున్నామా? పేతురే ఇట్లు చెప్పుచున్నాడు: "మనుష్యుల చేత విసర్జింపబడినను, దేవుని దృష్టికి ఏర్పరచబడినదియు అమూల్యమును సజీవమునైన రాయియగు ప్రభువు నొద్దకు వచ్చిన వారై యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మసంబంధమైన బలులు అర్పించుటకై పరిశుద్ధ యాజకులుగా యుండునట్లు మీరును సజీవమైన రాళ్ళవలెనుండి ఆత్మసంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు" (I పేతురు 2:4-5).

నీవు వినుచున్నావా?

– కెవిన్ మూర్

# GOSPEL PREACHING ON TELEVISION & RADIO

Telugu : Subhavartha Channel Sunday 6.00 p.m
Rakshana Channel Wednesday 6.30 p.m
Rakshana Channel Thursday 2.30 p.m
Speakers : Ricky, Ronnie & Joshua Gootam

Hindi : Shubhasandesh Channel Sunday & Tuesday 7.00 - 7.30 p.m.
Speakers : Francis, Vinay, & Sunny David
P.O. Box. 3815, New Delhi - 110049

Malayalam : Jai Hind Channel Saturday 6.00-6.30 a.m
Speaker : P.K. Varghese

Tamil : Tamilan T.V. Tuesday 9.30 - 9.45 p.m
Sunday 6.45 - 7.00 p.m.
Holy Cross T.V. Sunday 6.30-6.45 a.m (Only in Puducheery)
King of Glory T.V. Sunday 6.15 - 6.30 a.m (in Tirunelveli Dist.)
Speakers : Philemon & Kingsley

Tamilan T.V. Monday 7.00 - 7.15 a.m
Thursday 9.30 - 10 p.m.
Saturday 7.15 - 7.30 a.m.
Speaker : Rajanayagam

Tamilan T.V. Monday 6.00 - 6.15 a.m.
Saturday 6.15 - 6.30 p.m.
Speaker : Arjunan


**TAMIL RADIO PRAGRAMS FROM SRI LANKA RADIO**
Sunday to Wednesday 5.30 - 5.45 p.m.
Speakers : Douglas & P.R. Swamy
Saturday 5.30 - 5.45 p.m., speakers : Arjunan

**Please write to these addresses for Bible correspondence courses, Magzines, and other Christian Literature in your language.**

All of these Programmes are sponsored
by
**CHURCH OF CHRIST**

# పునరుత్థానుడైన తరువాత యేసు ఎవరికి కనబడెను?

## (Jesus Appearences after the Resurrection)



1. మగ్దలేనే మరియకు, మరియు ఇతర స్త్రీలకు సమాధి దగ్గర. మత్తయి 28:8-10
2. పేతురుకు. I కొరింథీ 15:5: లూకా 24:34.
3. క్లెయోపాకు మరియు అతని సహచరునికి. లూకా 24 : 13-35
4. పదిమంది అపొస్తలులకు. లూకా 24:36-43; యోహాను 20:19-25; తదుపరి అపొస్తులందరికి. యోహాను 20:26-29
5. గలిలయ సముద్ర తీరమున ఏడుగురు అపొస్తలులకు, యోహాను 21:1-23
6. ఆయన శిష్యులకు మరియు అనేకమందికి. మత్తయి 28:16-16: I కొరింథీ 15:6
7. యాకోబుకు. I కొరింథీ 15:7
8. ఆయన ఆరోహణమవు చుండగా అనేమందికి. లూకా 24 :49-53; అపొ. కా. 1:3-11.
9. తనపై రాళ్లు రువ్వబడు చుండగా స్తెఫనుకు. అపొ. కా. 7:55-56
10. దమస్కు మార్గములో తార్సువాడైన పౌలుకు, అపొ.కా. 9:3-6; 22:6-11
11. పద్మాసు ద్వీపములో ప్రకటన గ్రంధమంతటిలోయోహానుకు.